


ఆంధ్రసచిత్రవారపత్రిక



కింగ్-సైజు
NEW KING-SIZE
No.1
BEAUTY SOAP BY
Godrej
పొదుపైనది
No.1 by Godrej
గులాబీల
సువాసన

ఉత్తరాలు

సవరణ

15-3-68 సంచిక స్త్రీలావణ్యము పుస్తక సమీక్షలో (శ్రీదేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రిగారి పేరుకుముందు శ్రీ. శ్రీ. అని అచ్చుపడింది పొరపాటుకు చింతిస్తున్నాము. — సం.

ముఖచిత్రం

16-2-68వ తేదీకల ఆంధ్రసచిత్ర వార పత్రికకు హిందీతార షర్మిలాటాగూరు ముఖచిత్రము ఎంతో ఆకర్షించినది. ఇకమీదట తెలుగు నట నటులకంటే హిందీ నటీనటుల ముఖచిత్రము లతో పత్రిక వెలువడుతుందని ఆశించుతాము. అందులోను పత్రికకు కొంతవిలువ ఇచ్చే సీరియల్స్, ముహూడుముళ్ళు, జీవనరాగం. ఈరెండు సీరియల్స్ చదువుతూ మిగతాదికోసం ఎదురుచూస్తాము. మిగిలిన కథలుకొన్ని మాత్రము చదవడానికి తగి వున్నాయి. అట్టవెనుకభాగమునకూడ ఏతార చిత్రమైనా వేయకూడదా, ముందుభాగమువలె.

మల్లిసెట్టి నాగేశ్వరరావు, (పిఠాపురం).

కథలు

"1-3-68 సంచికలో "మనిషిలోమనిషి" కథ కొక నెలుగుని చెప్పారి. జీవితమంతా బాధ్యతలు నెరవేర్చినప్పుడు పెదవికం అందులోను మనిషిని మరింత చేసిపెడుతుంటుంది. సంతానం ఒక్కొక్కప్పుడు నెక్కిరిస్తూంటుంది కూడా—పిల్లభావాలే లేని వారు. ఉన్నవారు అర్థం చేసుకోనివారు స్వల్పం. అలాంటప్పుడు మనిషిలోని "ఆత్మ విశ్వాసమే" మనిషికి తోడు నిల్చి చేయూతనిస్తుందని వ్యక్తం చేసిన శ్రీ రామచంద్రంగారికి అభినందనీయులు—

— జడబాల భాస్కరరావు. (బిలాస్‌పూర్)

* * *

8-3-68 తేదీన శ్రీ. రమగారు వ్రాసిన 'ఏరు దాటారు' అన్నకథ చాలా చక్కగా వుంది. సరిచ్చులగా మరి ఉన్నారు నవలలు. ముఖ్యంగా ఆకథలో సావిత్రి పాత్ర ఎన్నంతో ఆకర్షించింది. సావిత్రి పాత్రకు వ్యతిరేకంగా శాస్త్రి పాత్రని అనిపించింది. మొత్తం మీద కథ చిన్న దయినప్పటికీ చదివ ముచ్చటగా వుంది. మరియు ధారా ప్రవాహంగా ప్రవహిస్తున్న శ్రీ. రామలక్ష్మిగారి ప్రశ్న—జవాబులు ఈవారం మరీ చాలా చక్కగా వున్నాయి.

—కుమారి దాసి అరివేలు, (శ్రీకాకుళం)

* * *

16-2-1968 పత్రికలోని ఒకాశిగంగకథ వ్రాసిన శ్రీ. సభాగర్కి ధన్యవాదాలు. కథ చదువుతున్నంతసేపూ చాలా మానసిక ఆందోళన కలిగినది యూ ఏడుకొండలవాని, సత్యమేనని పక్షించగలము. నిజముగా ఈ మహానుభావుని మహిమలు వర్ణించనలవికానిది. నిజముగా ఈ ఒకాశిగంగ మహిమ మనవము ఎంతని చెప్పలేము. ఆ తిరుమలేశుని 'శిల్పాలనముల' చూచి తీరవలెను.

ఎం. వి. శేషగిరిరావు, పీలేరు.

* * *

మీరు తే.2-2-68 నాటి ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించిన స్త్రీజాతి (రచన: యం. నరసింహారావు) మేనమామకు (రచన యామిని) కథలు చాలాబాగ ఉన్నాయి. స్త్రీజాతి కథలు వాస్తవికంగా మా స్త్రీలేటి ప్రపంచంలో, అందులో గ్రామాల్లో, అలాంటి యువతీ, యువకులు ఉంటారా అనిపిస్తుంది. ఇలాంటి కథలు మీరు ప్రచురించి ఆంధ్రప్రజానీకానికి అందిస్తున్నారు. అందుకు, రచయిత్రి రచయితలకు నా ధన్యవాదాలు. ఆ సంచికలోనే ప్రచురించిన ఒంటలు అనే శీర్షిక చదివి ఇప్పటి ఉన్న ఆంధ్రసోదరులందరమూ చాలా ఆనందించాము.

శ్రీ కె. యస్. నరసింహన్‌గారికి నా కృతజ్ఞతలు.

అశ్విని, (99 ఎ. పి. వో.)

* * *

ఈవారం శ్రీమతి కె. రామలక్ష్మిగారు వ్రాసిన "వన్నారి నడుగు" వ్యాసం చాలా బాగుంది. అందులో వాస్తవికత ఉట్టిపడుతూ మాకుండా మరలా మరల చదవవాసక్తి కలిగించేదిగ వుంది.

"కనువిప్పు" బాగున్నది కాని, చెడువార్గాల్ని కడుపులోని పుస్తంతమాత్రాన కష్టలన్నలు, అంత యిదిగా రమ సంతానానికి ప్రోత్సహిస్తారనేది నమ్మ శక్యము కానిది. అయితే సౌకర్యం మీద బాగ ప్రచురింపబడినది. రచయితకు అభినందనలు. "కాశిగంగ" సుఖాంతమైతే ఎంతో రాణించేదిగా కనిపిస్తున్నది. జి. రఘురత్నయ్య. (హైదరాబాద్).

* * *

9-2-68 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రికలో తమరు ప్రచురించిన "గృహాణం" కథ చాలా బాగున్నది. నిజంగా ఆ కథ చదువుతున్నప్పుడు అందరి సన్నివేశాలకీ నా నేత్రములనుండి బొట బొట కన్నీరు స్రవించినవి. నిజంగా రచయిత ఈ కథ యందు లోకపుటీరిని స్పష్టంగా ఇనుడ్చినారు, పి. భాస్కరరావు, (సిల్చార్).

సీరియల్

శ్రీమతి కె. వి. యస్. అచ్యుతవల్లిగారు వ్రాసిన "ముహూడుముళ్ళు" సీరియల్ బాగున్నది. రెండువారల నుంచి చాలా ఆసక్తికరంగా యున్నది. ముందు ముందుకూడ ఇటువంటి సీరియల్సు ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

కుమారి యస్. టి.వి. లలిత, (పెంటపాడు).

* * *

సి. ఆనందారామం రచించిన "చీకటి కమ్ముని కాంతి" కొత్త సీరియల్ ప్రచురించినందుకు నా అభినందనలు. ఏరుదాటారు, శర్మనందు మొదలగు కథలు చాలా బాగున్నవి.

—ఎం. మురళి, (కరీంనగర్)

* * *

కొన్ని జీవితాలు శిథిలం కానిదే మానవాభ్యుదయం సాధ్యం కాదు! అందుకు తార్కాణంగా ఆదర్శప్రాయమైన జీవితగాథను

[illegible] హైదరాబాద్‌లో నిర్మించబడిన [illegible] చిత్రం!! నేడే చూడండి!!!

సదరన్ మూవీటోన్ సమర్పించు కె.ఎ.పిక్చర్స్ వారి

సతీ అరుంధతి

నిర్మాత: జి.కృష్ణారెడ్డి

దర్శకుడు: కె.వి.నందనరావు

కథ, మాటలు: టి.పి.మహారథి



ముఖ్యముగా జీవనరాగం, బాలరాజు, మనుష్యు లుప్పుడు ఎంతో సినిమా తారలుగానే నటించి మెప్పించింది. ఈ శుభమైన కథలు ప్రచురించి నందుకు మీకు, రచయితలకు నా అభినందన ములు.

జి. రాంబసక్క (సుల్తానబాద్)

వ్యాసాలు

'అమెరా కొంతా....'' చదివాను. ఎవరి సంస్కృతి వారిది వారి అలవాట్లు ఆచారాలు, పద్ధతులు ఉంటాయి. పాశ్చాత్య దేశాలతో పోల్చి మనల్ని మనమే కించపరచుకోవడం అంత బాగుగా లేదు.

పొరుగువారి ఆచార వ్యవహారాలను గూర్చితెలుసుకోవడము ఎప్పటికీ మంచిదే.

—'వడ్లమాని' (గుంటకల్)

* * *

8—3—68 సంచికలో 'అమెరికా మరదేశంలో........' వ్యాసం— పాశ్చాత్య దేశాలతో పోల్చుతూ మనవారి సభ్యతా సంస్కారాలని నాగరిక దృక్పథంతో విమర్శించడం జరిగింది. [illegible] యథాతథంగా వ్రాసిన పాఠకులు రచనలో [illegible] అప్పుడా అర్థం చేసుకోవడానికి ఎంతయినా అవకాశం వుంది. వ్యంగ్య ప్రధానమైన ఈ రచన భావావేశానికి లోను కానివ్వరు. మొదట్లో నేను అపార్థం చేసుకున్నా, పునరాలోకనం చేసుకుంటు

ఉత్తరాలు

న్నప్పుడు అలా ఎందుకు రాశాడో అర్థమయింది. అయినప్పటికీ మాత్రమే చదువుకున్న 'ఏషే' రచయిత్రి శ్రీమతి సుభద్రగారికి నా అభినందనలు.

తిరకానుల వరప్రసాదరావు, (అరక్కోణం).

* * *

సుభద్ర ఎం. ఎ. గారి హాస్యరసభరితమైన వ్యాసం చదివేము. 5 వ తరగతి వరకే చదివేసిన వారు వ్యాసమంతా ఇంగ్లీషులోనే వ్రాస్తే బాగుండును. వారు హాస్యానికి వ్రాసినా, అది కొంతవరకు నిజమని, మన దేశ పరిస్థితులంతా అర్థాన్నంగా ఉన్నాయని భీతిజెందక మానరు. కాని మన సాంప్రదాయం, మన సంస్కృతి మనకున్నాయి. రోజుకొక ధర్మాన్ని మార్చే సంస్కారం, సభ్యత మనం జీర్ణించుకోలేము. ఇక తినిన్నా నదుపాయా లంటారా 'ఓవర్ నైట్' (అంటే రాత్రికి రాత్రికి) వారికి వచ్చినవి కావు. కాలక్రమేణా, మనమూ అలాంటి సదుపాయాలు పొందవచ్చు.

రమగారి 'ఏరు దాటారు' కథ చాలా బాగుంది. ఇది కథ కాదు. నిజంగా జరిగినదే అయివుంటుందని మేము అనుకొంటున్నాము. వాస్తవాన్ని చక్కగా చిత్రించిన రమగారు అభినందనీయులు. క్రొత్త సీరియల్ బాగుంది.

పొటిపల్లి మహేశ్వర ప్రసాద్, (విజయనగరం)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 22—3—'68
శ్రీప్లవంగనామ సం॥ ఫాల్గుణమా॥ బ॥ నవమి
సంపుటము : 60 సంచిక : 28

స్థాపితము :
1908


ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
4, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
'పాలమనసులు'లో జమున.



బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి
నువువి నా జేబు కొట్టేవేవు
వామపక్ష కమ్యూనిస్టులు
అతను వింటాడా?
కేంద్ర ఆదాయాలలో అధికభాగం కావాలని కోరిక
శాంతిభద్రతలని కాపాడేటంలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా వామపక్ష కమ్యూనిస్టులు ప్రభుత్వానికి సహకరించాల్సని బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.
ఆఫ్రికా స్వాతంత్ర్య కోసం పోరాడిన వారి ఉరితీత
పాతకథ
క్రోధావేశ పూరిత ప్రప చం మనోప్రవృత్తి
వివాదం
OOMMEN.

అభినవ తుగ్లక్ ప్రతిపాదనలు

దక్షిణాది వారిమీద హిందీ రుద్దడానికి మరొక ఉపాయం ప్రయోగించారు ఈ వారం. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి డా. రామ్‌సుభాగ్‌సింగ్ లోక్‌సభలో అన్నారు. బెంగుళూరులో పార్లమెంటు సమావేశం ఏర్పరచే అవకాశాలని పరిశీలించటం జరుగుతోంది, అని. ఈ విషయమయి మయిసూరు ముఖ్యమంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరుపుతున్నారుట. 750 మంది సభ్యులకి మకాము ఏర్పరచటం గురించి చర్చించుకుంటున్నారుట. ఒక మాజీ మయిసూరు ముఖ్యమంత్రి ఇది చాలా మంచి ప్రతిపాదన అన్నారు. బెంగుళూరు దక్షిణ రాష్ట్రాలన్నిటికి రెండువందల మయిళ్ల దూరంలో ఉందన్నారు.

హిందీ తీవ్రవాదులలో ప్రముఖులయిన శ్రీ ప్రకాశ వీరశాస్త్రి పోయినవారం సెంట్రలు బిల్లులు ఇంగ్లీషులో ఉండరాదన్నారు. డా. లోహియాకి మునుపే ఈయన హిందీలో మాట్లాడేవారు ఈయనా, సేఠ్ గోవిందదాసూ ఇద్దరూ గోరక్షకులే ఈయన ప్రశ్నలకి సమాధానంగానే డా. రామ్‌సుభాగ్‌సింగ్ పయి ప్రకటన చేశారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ రణధీర్ సింగ్ ఒక చరిత్రకారుని పాత్ర వెయ్యబోయారు. మహమ్మద్ తుగ్లక్ ఢిల్లీనుంచి దేవగిరికి రాజధాని మార్చలేదా అన్నారు. (అసలు మార్చింది దవులతాబాదుకి.) చరిత్రకారుడు సింగ్ ఒక సంగతి మరిచిపోయారు. ముసల్మానులు ప్రయాగపేరు అలహాబాదుగా మార్చారు. ఈ కార్యక్రమం పెద్ద కర్చుతో కూడిన పని అనేమాటని శ్రీ శాస్త్రి దర్జాగా కొట్టిపారేశారు. దక్షిణాదివారు ఢిల్లీలో చేసిన చట్టాలని తమమీద ఎవరో రుద్దుతున్నారని అపోహ పడుతున్నారనీ, దక్షిణ దేశంలో పార్లమెంటు సమావేశపరిస్తే ఈ అపోహ తొలగుతుందనీ అన్నారు.

ఈ అభిప్రాయాలలో ఎంత నిజం ఉంది? హిందీవర్గం వారయిన శాస్త్రి గారికి రాజ్యాంగం దక్షిణాది వారయిన సర్. బి. ఎన్. రావు, శ్రీ టి. టి. కృష్ణమాచారి, మహారాష్ట్రానికి చెందిన హరిజన నాయకుడు డా. అంబేద్కర్లు తయారు చేశారని తెలుసా? ఇక హిందీ వర్గం వారు ఇచ్చిన చెయ్యూత ఏమిటీ అంటే హిందీ అధికారభాష అవాలనే ప్రతిపాదనని అవసరవసరంగా అమలు పరిచారు. హిందీ వర్గంవారు చేసిన మరొక పుణ్యకార్యం ద్వంద్వ సిద్ధాంతాన్ని బలపరచటం 'ఇండియా లేక భారత్' 'జనగణ మన లేక వందేమాతరం'; శ్రీ నెహ్రూ ఒకసారి మధ్యప్రదేశం రాజధాని గురించి వివాదం రాగా గ్వాలియర్, ఇండోర్లు రెండూ చెరొక ఆరునెలలూ రాజధానిగా ఉండవచ్చునని తీర్పు చెప్పారు.

ఈ నాటికీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం హిందీ ప్రాంతాలలో కన్నా దక్షిణ ప్రాంతంలోనే చక్కగా జరుగుతోంది. వెస్ట్‌మినిస్టర్ రకం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దక్షిణాదిలో పాతుకుపోయింది, చక్కగా పనిచేస్తోంది.

'పేట్రియాట్' పత్రిక (న్యూఢిల్లీ) ఇలా రాసింది—

'బడ్జెటు రోజున లోక్‌సభలో చరిత్ర స్వరూపం ప్రత్యక్షంగా చూసే అవకాశం కలిగింది — చరిత్ర స్వరూపం నల్లకుంచెతో రాస్తే కనిపించే స్వరూపం. వామ ప్రతిపక్షాలు ఆర్థిక మంత్రి ఉపన్యాసం వినిపించకుండా గగ్గోలు పెట్టి తమ మిత్రులనీ శత్రువులనీ కూడా చకితులని చేశారు. తన పుట్టినరోజునాడు ఇతరులని ఆశ్చర్య పరచటం శ్రీ మొరార్జీ దేశాయికి అలవాటు. ఈసారి ఆయనకే ఆశ్చర్యం చాలా కలిగి ఉండాలి.

హిందీ వర్గంవారి పార్లమెంటరీ పద్ధతులు దక్షిణదేశంలో ప్రవేశపెడితే జరిగేది ఇదే.

శ్రీ దేశాయి జంకకుండా ఉపన్యాసం చదివారు. ఆయున పక్కన 'కూర్చున్న వారికి కూడా అది వినిపించి ఉండదు వాద వివాదాలలోకి దిగే అవకాశం వదులుకోని కొందరు కాంగ్రెసు సభ్యులు, ఈ యుద్ధంలోకి దూకటానికి ప్రయత్నించారు. ఈ ఒక్కసారి మాత్రం వారి నాయకులు వారిని అదుపులో పెట్టగలిగారు.

ప్రతిపక్షాల వారి పట్ల న్యాయం లేకపోలేదనీ, వారికి న్యాయం జరగటం నిశ్చయమనీ, అయితే మంత్రిగారు తమ బడ్జెటు ఉపన్యాసం చదవాలనీ స్పీకర్ అన్నారు. నిరసన ప్రకటనకీ, అడ్డుపెట్టటానికీ భేదం ఉంది. ప్రతిపక్షం వారు తమ వాదాలని తామే చేజేతులా పాడుచేసుకున్నారు. వారి ఉపాయం కూడా సరయినదికాదు. బీహారుని చర్చించే సమయంలో శాసనసభ వదిలి వెళ్లిపోయే అవకాశం కాంగ్రెసు వారికి కలిగింది.

బడ్జెటునాడు జరిగిన అల్లర్లకి కాంగ్రెసు బాధ్యత లేకపోలేదు. స్పీకరు అన్ని పార్టీలవారికి చర్చలలో అవకాశం ఇస్తున్నారు. ఈ సంగతి డా. రామ్‌సుభాగ్ సింగ్‌కి కూడా తెలిసే ఉండాలి. కాని, కేటాయించిన రెండు గంటలూ అయిపోయాయని వారికి ఇబ్బందిగా ఉన్న చర్చని ఆపించేశారు. ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ తమకి బయుట వేరేపని ఉందంటూ మధ్యలో కలిగించుకున్నారు (ఇది సాంప్రదాయానికి కొంత విరుద్ధంగా ఉన్నప్పటికీ) అయితే వారు బయటపని చూసుకొనటానికి వెళ్లినట్లు కనిపించదు. శ్రీయుతులు దేశాయి, చవాన్లు చర్చనిఆపే యుద్ధానికి నాయకత్వం వహించరు. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తగినదేనా? డిప్యూటీ స్పీకర్ (ఆరోజు ఆయనే పీఠంలో ఉన్నారు) చర్చ పొడిగించాలన్నారు కాని కాంగ్రెసువారు ఈఆజ్ఞనిసాగనివ్వలేదు.

కమ్యూనిస్టు (కుడి) సభ్యుడు శ్రీ వాసుదేవనాయర్ కాంగ్రెసు పద్ధతులు 'డర్టీట్రిక్' అన్నారు. కాంగ్రెసువారు పళలతో కూడా ఏ పద్ధతులయినా అనుస

రించి ప్రతిపక్షాలవారితో యుద్ధం చెయ్యటానికి సిద్ధంగా ఉన్నారని వామపక్షంవారు అనుకుంటున్నారు.

ఇక కాంగ్రెసువారేమో, ప్రతిపక్షం వారు మా మెత్తదనాన్ని అపార్థంచేసుకుని సభ దైనిక కార్యక్రమాన్ని చెడగొట్టటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధ్యక్షుడి ప్రసంగం జరుగుతూ ఉండగా శ్రీయుతులు హీరేన్ ముఖర్జీ మవులానా ఇషాక్ సంభలీ వాకవుట్‌ని ఖండిస్తూ కాంగ్రెసువారు చేసిన ప్రతిపాదన మొదటి మెట్టు మాత్రమే; బీహారు చర్చలో జరిగిన వాగ్యుద్ధం మరొక మెట్టు—ఇది చెడిసి కొట్టినప్పటికీ ఒడ్జెట్ సెషన్ ముగిసే ముందు ఇంకా ఎన్నిమెట్లు కావాలో!

ఈ రకం అల్లరి కొత్తది కాదు. సభలో కొంతకాలంగా జరుగుతున్న సంఘటనలు ఇప్పుడే తారాస్థాయిని అందుకుంటున్నాయి. స్పీకర్ సభ్యులని వేడుకొనటం పరిపాటి అయిపోతోంది. ప్రతి చిన్నవిషయానికీ డజనుమంది సభ్యులులేచి ప్రశ్న పరంపరలు వేస్తూ ఉంటారు. అధ్యక్షుడి మందలింపులు ఏమాత్రం పని చేసేట్లు కనిపించవు.

నిబంధనల ప్రకారం సభ్యులు స్పీకర్‌ని మాత్రమే ఉద్దేశించి మాట్లాడాలి. కాని, ఆవేశాలు చెలరేగినప్పుడు దూషణాలు అన్ని మూలలలో ఎగురుతూ ఉంటాయి. ఈ సంఘటనలవల్లవచ్చే కాలనష్టం ఎంతో ఎవరయినా అంచనావేస్తే బాగుంటుంది. కోపం రావచ్చు కాని స్పీకర్‌ని అశ్రద్ధచేసి ఒకరితో ఒకరు నేరుగా, పోట్లాడుకొనటం ఉచితంకాదు.

మరికొన్ని సమయాలలో క్రమ పద్ధతులని గురించి వాదించి కాలం వృథాచేస్తూ ఉంటారు. గడుసుతనం కల సభ్యులు ముందు పెద్ద ఉపన్యాసం ఇచ్చి చివరికి తమ అభ్యంతరం తెలుపుతారు. అవతలివయిపు వారికి కోపం వస్తుంది. మళ్ళీ పెద్ద రభస జరుగుతూ ఉంటుంది.

స్పీకర్‌గారు సరసులు, ఉదారులు, అందరితోనూ మంచిగా ఉంటూ ఉంటారు. కాని, ఒక్కొక్కసారి ఆయన కూడా చేసేది లేక కొందరు సభ్యులని మందలిస్తూ ఉంటారు. అన్ని పార్టీల వారూ తమ తమ సభ్యులని కొంత అదుపులో పెడితే శాసనసభలలోని కార్యక్రమాలు మరింత సులువుగా జరుగుతాయి.

శ్రీ ప్రకాశవీర్‌శాస్త్రిగారు ఢిల్లీ చట్టాలవల్ల దక్షిణదేశంలో ఆగ్రహం కలుగుతోందన్నారు. ఈ ఆగ్రహం చట్టాల వల్లకాదు, హిందీ బలవంతంగా రుద్దటంవల్ల. ఉపప్రధానమంత్రి ఆర్థికశాఖ సయిళలో వోటింగులు హిందీలోనే ఉండాలనే ఆర్డరు ఇటీవలే మంజూరుచేశారు.

బెంగుళూరులో దక్షిణాది వారికోసం కేంద్రసభలు నడిపితే తూర్పు వారికోసం గవుహతీలో నడపాలికదా! పార్లమెంటు కాస్తా కాంగ్రెసు మహాసభలాగే మారిపోవలసి రావచ్చు! కాంట్రాక్టర్లు, భాగస్వాములు, ఇళ్ళుగలవారు తప్ప ఎవరూ ఈ సూచనని చూసి హర్షించరు. అయితే డబ్బుతనదికానప్పుడు శ్రీ శాస్త్రి ఎన్ని సూచనలయినా చేస్తారు.

1942 లో కేంద్ర ప్రభుత్వం సిమ్లాకి వెళ్ళిపోయింది — ఏప్రిల్‌నుంచి అక్టోబర్‌దాకా ఈ వలసవెళ్ళిన కాలంలో ఏపనీ సరిగ్గా జరిగేదికాదు. ఆ అనుభవం మనకి తిరిగి అవసరమా, అని ఆలోచించాలి.

శ్రీ శాస్త్రిగారికి ప్రభుత్వం ఎలా నడుస్తుందో తెలియకపోవచ్చు అంతా టెలిఫోన్లద్వారా చెయ్యవచ్చునని ఆయన అభిప్రాయం కాబోలు. శాసనసభలలో ఒక్కొక్క ప్రశ్నకి సమాధానం ఇవ్వటానికి ఎంతపని అవసరమో ఎందరికో తెలియదు. మంత్రులతోబాటు వారి కార్యదర్శుల కార్యాలయాలు, అందరితోబాటు రాష్ట్రపతి బదిలీ అయితే ఈ దేశానికి రెండు రాజధానులు తయారవుతాయి. మాటల అర్థాలే మారిపోతున్నాయేమోననే అనుమానం సాధారణ మానవులకి కలుగక మానదు!

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మరణం - ఒక ఆరోపణ

జనసంఘ నాయకుడు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ మరణం సందర్భంలో జరిగిన కొన్ని విచిత్ర సంఘటనలనిబట్టి చాలామంది ఆయన మరణం ప్రమాదవశాత్తు జరిగినది కాదు, హత్య అంటున్నారు.

కీ. శే. ఉపాధ్యాయ హోల్డాలు రయిలు పట్టాలమీద దొరికినా టికెట్టు, దిన చర్యలకి పనికివచ్చే కొన్ని వస్తువులూ ఉన్న తోలుసంచి రయిలుపెట్టిలోనే ఉండిపోయాయి.

జనసంఘ నాయకుడు ప్రయాణం చేస్తున్న 'కూపే'లో మేజర్ శర్మ అనే వ్యక్తి కూడా ప్రయాణం చేశాడుట. ఈయన వారణాసిదాకా టిక్కెట్టు కొనుక్కున్నాడు. కాని స్టేషనువద్ద అతనిని లేపటానికని రయిల్వే అధికారి ఒకతను రాగా మేజర్ శర్మ లేడట, అతను అందరికి ముందే, షహాగంజ్ స్టేషనులో దిగిపోయినట్లు శ్రీ ఉపాధ్యాయ ఆ అధికారితో చెప్పారట

ఈ మేజర్ శర్మ ఎవరు?

ఇంతదాకా జరిగిన విచారణలవల్ల ఈ విషయం తెలియ లేదు.

ఒక రయిలుకూలి తనకి ఎవరో 400 రూపాయలు ఇచ్చి దీనదయాళ్ ఉపాధ్యాయబోగి తగిలించటానికిఆలస్యం అయ్యేలాగ చేసినట్లు చెప్పుకున్నాడు.

జనసంఘ నాయకుడి మరణం హత్యే అయితే, దాని కారకులు ఎవరు? ఎందరో పత్రికా రచయితలు ఊహాగానం చేస్తున్నారు కాని ధైర్యంచేసి ఇదమిద్ధమని చెప్పటంలేదు 'మరాఠా' పత్రిక మాత్రం నిర్మొహమాటంగా కొన్ని ఆరోపణలు చేసింది.

—ఉత్తరప్రదేశం, బీహారు రాష్ట్రాలలో రాజకీయాల పరిస్థితి చాలా హీనంగా ఉంది కాబట్టి అక్కడ వివిధ నాయకులు వివిధ రీతులలో ఎన్నో పన్నాగాలు పన్నుతూ ఉంటే ఒక్క జనసంఘ నాయకుడు ఉపాధ్యాయ మాత్రం కొన్ని నియమాలని పాటించాలంటూ చెబుతూ వచ్చారు. ఇది కొందరు కాంగ్రెసు నాయకులకి నచ్చలేదు వారి ఆగ్రహం ఎంతదాకా వెళ్ళిందో ఆలోచించటం అవసరం. ఇదీ మరాఠా పత్రిక ఆరోపణ సారాంశం.—వి సు.

ఆవేశాలూ - అపరాధాలూ

* వి.యస్. సుక్తాంకర్ *



బొంబాయి బాబూనాథ్ దేవాలయం వద్గ్గర ఆ సుందర భవనాన్ని నేటికీ చూడవచ్చు. ఇది ఒకే అంతస్తు కట్టడం. కాని, బాబూనాథ్ రోడ్డు మీదుగా వెళ్లే వారందరి దృష్టినీ ఆకర్షించేట్లుగా ఉంటుంది. ఒకప్పుడు దీనిలో, జరిగిన చరిత్ర ప్రజలందరినీ చకితుల్ని చేసిందనే సంగతి ఈ తరం వాళ్లకి తెలుసా?

సుందర భవనం...

ఆ భవనం ఆరు పలకలు కలది. శ్వేత జేగురురంగురాతితో కట్టినది. ఒక రాజపుట్ ప్రభువు కట్టించిన చిన్న కోట లాగ ఉంటుంది చుట్టూ చిన్నతోట...

అది 1926.

ఆ యింటిలోకి ఇద్దరు స్త్రీలు వచ్చి ఉన్నారు. ఒకామె మధ్య వయస్కురాలు. వలభయి పడిలో ఉండవచ్చు. పేరు సౌకాబాయి. రెండవ వనిత ఆమెకన్న సుమారు ఇరవయిఏళ్లు చిన్నది. ముంతాజ్ అందగత్తె. ఈమె సౌకాబాయి కూతురు.

దావా...

వీరు ఈ ఇంటిలో దిగినంత మాత్రాన చుట్టుపక్కల వారంతా ఎందుకంతగా పట్టించుకోవాలి?

'బొంబాయినుంచి సౌకాబాయి అనే స్త్రీ ఇండోర్ రాజ్యం మాజీ అధిపతిమీద వేసిన ఆరోపణ ఫలితమే ఈ దావా. ఫిర్యాదులో ప్రతివాది మీద ఘోరమయిన ఆరోపణలు చాలా ఉన్నాయి. సౌకాబాయినీ, ఆమె కొమార్తెనీ ప్రతివాది బంధువు ఒకతను బొంబాయిలో తన ఉంపుడుకత్తెలుగా ఉంచుకునేవాడుట. తర్వాత వంచనద్వారా 1915 లో వారిద్దరినీ బొంబాయినుంచి ఇండోర్‌కి తీసుకు వెళ్లటం జరిగిందిట. అక్కడ ప్రతివాది ఒక అసభ్యకరమయిన సూచన చేశాడుట. వాది కుమార్తె తన ఉంపుడుకత్తె కావాలి అన్నాడుట. వాది నిరాకరించగా ఇద్దరినీ హింసించాడుట. ఇండోర్‌వద్ద ఒక కోటలో 11 సంవత్సరాలుగా నిర్బంధించాడట.

'1926 లో పయిప్రాయికి అర్జీ పెట్టుకుని ఇద్దరూ విడుదల అయ్యారుట. అసలు వారు తమ బొంబాయి గృహంలో నివసిస్తూ ఉండగా ముద్దాయి బలవంతంగా ఆ గృహాన్ని వశపర్చుకున్నాడని ఆమె ఆరోపిస్తున్నది. ఆ ఇల్లు తన స్వంతమేనని ఆమె అంటున్నది. మునిసిపల్ రికార్డులలో ఈ గృహం ఇండోర్ రాజ్యం పేర మార్చినట్లు చెప్పబడుతున్నది విడుదల అయిన తర్వాత ఇల్లు ఇచ్చినప్పటికీ మోటారుకారూ, ఇతర విలువగల వస్తువులూ ఇవ్వలేదుట ఆమెకి.

'నిర్బంధంలో ఉన్న కాలంలో కలిగిన కష్టానికీ, ఇల్లు పరవశం అయినందువల్లా విలువగల వస్తువులు పోయినందువల్లా, కలిగిననష్టాలకీ పరిహారం కావాలని ఆమె అడుగుతున్నది. ఇవన్నీ ఆమె దావాలోని అంశాలు'

ఫాసెట్ జడ్జి

ఈ మాటలు 1929 లో ఒక దావా సందర్భంలో ఫాసెట్ చెప్పిన తీర్పులోనివి.

బొంబాయికి తిరిగివచ్చిన తర్వాత సౌకాబాయి, ముంతాజ్‌లు శ్రీ బావ్లా అనే ఒక ధనవంతుడి అనుగ్రహం పొందగలిగారు.

పదకొండు సంవత్సరాలు నిర్బంధంలో నరకం అనుభవించిన ముంతాజ్‌కి ఇది స్వర్గతుల్యం అయిపోయింది. బావ్లా ఉదారుడు, సరసుడు, నాగరకుడు. ముంతాజ్‌కి ఇంతకన్నా కోరగలిగిన అదృష్టం ఏముంటుంది?

షికారు...

ఒక సాయంకాలం: ముంతాజ్ ఎంతో సంతోషంగా ఉంది. బావ్లాతో కారులో షికారుకి వెడుతోంది. ఇది వారి దైనిక కార్యక్రమాలలో ఒకటి. ఈరోజు మలబార్ హిల్ గార్డెన్‌కి వెడదామని తన ప్రియుడు బావ్లాతో అన్నది. అతనూ సరే నన్నాడు.

ఇద్దరూ చేయీ చేయీ కలిపి బంగళా మెట్లు దిగివెళ్లారు. వారి నవ్వుదేవరయినా

కొత్త శీర్షిక ప్రారంభం

చూస్తే, తిలకా గోరింకల్లాగ ఉన్నారనే వాడు. ఇద్దరూ 'రూపసులు'. ముంతాజ్ మొహంమీద అమాయకత ఉట్టిపడుతూ ఉండేది. బాబ్లా గంభీరంగా కనిపించే వాడు...

బంగాళా లోపలినుంచి వీరి వంకే చూస్తున్న సికాబాయి తన కూతురి అదృష్టం తలుచుకుని మురిసిపోయింది. ముంతాజ్ వెనక్కి తిరిగి సెలవు తీసుకుంటున్నట్లు చెయ్యి వూపటంతో ఆమె హృదయం ఆనందంతో నిండి పోయింది.

జంట కారు ఎక్కారు. కారు బయలుదేరింది రెండు మూడు నిముషాలలో ఒక ప్రదేశం చేరుకుంది—అది ప్రమాదకరమయిన ప్రదేశం. నాలుగురోడ్లు కలిసే చోటు. అక్కడికి చేరుకున్న ప్రతి వాహనమూ కొంచెం ఆగి మరీ ముందుకి వెళ్లవలసి వస్తుంది. బాబ్లా ముంతాజ్‌ల కారు కూడా ఆగింది.

విధి బలీయమయినది. జీవితాలతో చెలగాటం ఆడుతుంది. రెండు పెద్ద కార్లు వచ్చి బాబ్లా కారు వెనకాల ఆగాయి. ఆరుగురు స్థూలకాయులు, మిలిటరీ దుస్తులు ధరించినవారు, సాయుధులు దిగారు. బాబ్లా కారుని చుట్టు ముట్టారు. డ్రయివర్‌ని ఇక ముందుకి వెళ్లటానికి వీలులేదని తుపాకులు ఝళిపిస్తూ బెదిరించారు.

సుపరిచితుడు...

వారిలో ఒకడు ముంతాజ్‌కి సుపరిచితుడు. ఇండోర్‌లో ఆమెని హింసించిన వారిలో ఒకడు. 'శంకర్ గౌడా! రాక్షసుడు!' అని కేక వేసింది ఆమె భయంతో 'డ్రయివర్ వెళ్లిపో, ఆగకు!'

డ్రయివరు పిరికివాడు కాదు. వెంటనే కారుని ముందుకి పోనిచ్చాడు. గిబ్స్‌రోడ్డు మీదుగా వేగంగా వెళ్లిపోయాడు.

దుండగీళ్లు తమ వాహనంలో వెంబడించారు.

కాని, బాబ్లా కారు శక్తివంతమయినదని వారికి తెలుసు. తమ కారులో వారిని దాటలేమని వారికి తెలుసు. బాబ్లా డ్రయివరు సాహసం కలవాడని వారికి తెలుసు.

దారుణమయిన పొరపాటు

వారిలో ఒకడు తన తుపాకీని గురిపెట్టాడు. మీట నొక్కాడు. తుపాకి పేలింది. కాని, గుండు లక్ష్యానికి తగలలేదు. డ్రయివరుకి తగులుతుందని కాల్చ

ఎంత ఆలోచించి చేసినప్పటికీ అపరాధాలకి మూలకారణాలు మానవుల ఆవేశాలే అయి ఉంటాయనవచ్చు, 'ఆవేశాలా—అపరాధాలా' శీర్షిక కింద శ్రీ వి. ఎస్. సుక్తాంకర్ భారత దేశంలో బహుళ ప్రచారాన్ని పొందిన కొన్ని నేరాలు లేక అపరాధాల యదార్థ గాథలని తయారుచేశారు. వీటిని ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకులకి అంద చేస్తున్నాము—

బాబ్లాకే తగిలింది. రొమ్ములోనుంచి దూసుకుపోయింది.

ముంతాజ్ భయాందోళనలతో ఏడుస్తూ తన ప్రియుడిని దగ్గిరికి తీసుకుంది. తన పట్టుశాలువ తీసి అతని గాయంలోనుంచి కారుతున్న రక్తప్రవాహాన్ని ఆపుదామని చూసింది.

ఇంతలో మరికొన్ని తుపాకీలు పేలాయి. కారు డ్రయివరు కూడా దారుణంగా గాయపడిపోయాడు. కారు గమనం ఆగిపోయింది.

గూండాలు తమ కారులోనుంచి బయటికి దూకారు బాబ్లా కారుని చుట్టుముట్టారు. గుండెలు అవిసిపోయేట్లు ఏడుస్తున్న ముంతాజ్‌ని దారుణంగా బయటికి ఈడిచారు. తమ కారులో తీసుకువెళ్లి పడేశారు.

ఉదాసీన ధోరణి...

ఇదంతా నిర్మానుష్యంగా ఉండే వీధిలో జరిగినదికాదు. ఎందరో దారేపోయేవారు. ఈ దారుణ దృశ్యాన్ని చూస్తూనే ఉన్నారు. ఒక్కరూ కలుగచేసుకొనటానికి సాహసించలేదు.

కాని—

దుండగీళ్ల కారు బయలుదేరపోతోందనగా ఇద్దరు ఇంగ్లీషువారు తమ కారులో అటు వెళ్లటం జరిగింది.

వాళ్లు ముంతాజ్ ఆక్రందనలు విన్నారు. తమ కారు ఆపారు.

సేగర్ సాహసం...

గూండాలమీద పడ్డారు వాళ్లు. ఎదురు తిరిగారు. కొంతసేపు తీవ్రంగా పోరాడుకున్నారు. గూండాలు రివాల్వర్లు కాల్చారు. ఇంగ్లీషువారిలో 'సేగర్' అనే అతనికి గాయం తగిలింది.

ఇంతలో ఈ విశేషాలని చూస్తున్న కొందరు ప్రేక్షకులకి ధయిర్యం వచ్చింది. వారూ యుద్ధంలోకి దిగారు.

ఇండోర్ ముఠావారికి తమ ఓటమి ఖాయం అని తెలిసింది. పలాయనం చిత్తగించారు. తమ కార్లలో ఎక్కి మాయ



చేయ్యారు...ఒక్కడు తప్ప. ఇతన్ని గాయపడ్డ సేగర్ వదలకుండా పట్టుకున్నాడు.

పోలీసులు వచ్చారు. పట్టుబడ్డ గూండాని తీసుకువెళ్ళిపోయారు. బావ్లా శవంతోబాటు

ఆవేశాలూ...

ముంతాజ్, డ్రయివరు, సేగర్ ఆసుపత్రికి వెళ్ళారు. సేగర్ సాహసంవల్ల దుండగీళ్ళ ఆచూకీ తెలిసింది.

బొంబాయి హైకోర్టులో విచారణ ప్రారంభం అయింది. ముఖ్యసాక్షి సేగర్ అని వేరే చెప్పనక్కరలేదు.

ఈ దారుణ నేరం ఇండోర్ రాజ్యాధిపతి తుకోజీరావ్ హోల్కార్ ఆజ్ఞ మీదనే జరిగిందని విచారణలో తెలిసింది.

నీరాబాయి, ముంతాజ్‌లు బొంబాయికి తిరిగి వచ్చేసిన తర్వాత ఇండోర్‌కి రావలసినదని హోల్కార్ ఎన్నోసార్లు కబురు చేశాడుట. వారు నిరాకరించటంతో ఈ దారుణ నేరానికి పాల్పడ్డాడు. అతను పంపిన ఆరుగురూ ఇండోరు సైన్యంలో అధికారులే.

వారిలో ఒకరికి మరణదండన లభించింది. తక్కినవారికి వివిధశిక్షలు పడ్డాయి.

పదవికి స్వస్తి...

ఇక ఇండోర్ మహారాజా సంగతి?

బ్రిటిషువారు అతన్ని పదవిచ్యుతుడిని చెయ్యాలని నిశ్చయించుకున్నారు. అయితే కొంచెం దయతలచి స్వయంగా పదవి వదులుకునే అవకాశం ఇచ్చారు.

నేరవిచారణ పూర్తి కాకముందే అతను ఆ పని చేశాడు.

శర్మిష్ఠాదేవి...

హోల్కారు కథ కొంత విచిత్రమయినదే. తన భార్య—ఆమె హైందవమతానికి చెందినది—బతికి ఉన్నప్పటికీ అతను ఒక అమెరికన్ వనితని వివాహం చేసుకున్నాడు. ఆమె పేరు మిస్ మిల్లర్. వివాహానికి ముందు ఆమెని హైందవమతంలో చేరిపించి 'శర్మిష్ఠాదేవి' అనే పేరు పెట్టాడు. వివాహానంతరం ఈ కొత్త అమెరికన్ దేవితో సకల సుఖభోగ్యాలతో జీవిస్తూనే ఉన్నాడు ఇండోర్‌లో...

ఇక సేగర్ సంగతి—బావ్లా తల్లి తన కృతజ్ఞత తెలుపుకునేందుకు అతనికి పెద్ద మొత్తం ధనం ఇవ్వబోయింది కాని అతను స్వీకరించలేదు.

బావ్లా వీలునామాలో ముంతాజ్‌బాయికి లక్ష రూపాయలు రాశాడు. అవి ఆమెకి దక్కాయి. కాని, ఆమె హోల్కార్ నుంచి పెద్ద పరిహారం చాలా పిండి పుచ్చుకుంది.

సైంటిస్టులు

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును

కనుగొన్నారు



మైక్రొఫైనడ్ ఆస్ప్రో

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశ పెట్టబడినది

బాధ మా సమస్య : "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రొఫైనడ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రొఫైనడ్ అంటే ఏమిటి : మైక్రొఫైనడ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.


అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది : క్రొత్త మైక్రొఫైనడ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము సునాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 5 నుండి 7 గంటల దాకా వుంటుంది. అందువల్లనే, మైక్రొఫైనడ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది

తీసుకోవడం చాలా సులభము : క్రొత్త మైక్రొఫైనడ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.


వీటికోసం క్రొత్త మైక్రొఫైనడ్ 'ఆస్ప్రో'ను వాడండి : నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరముతో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతునొప్పి.

మోతాదు : పెద్దవారికి : రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు : ఒక బిళ్ల, లేక డాక్టరు సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రొఫైనడ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది



బిళ్లలోని అణువు ఎంతో పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది. అందువల్ల కూడా, నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రొఫైనడ్ చెయ్యబడుట వలన, ప్రతి క్రొత్త మైక్రొఫైనడ్ ఆస్ప్రో బిళ్లలోను ఇంచుమించు 15 కోట్ల అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, అవి అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

క్రొత్త మైక్రొఫైనడ్ 'ఆస్ప్రో', నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.







మైక్రొఫైనడ్

ఆస్ప్రో

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును!

నికోలస్ ఉత్పత్తి

ఏ సినిమా విరుగుడు బొమ్మా మాత్రం విందుభోజనాన్ని కోల్పోయినాడు.

ముంతాజ్ జీవితవిశేషం భగ్నహృదయంతో గడిచింది.

స్మృతిచిహ్నం...

బాబూనాథ్ దేవాలయందగ్గిర ఆ బేగురు

ఆ వేశాలూ...

రంగు భవనమ్మాత్రం అలాగే ఉంది—అనుకుంటాను. ముంతాజ్, బొమ్మ విషాద గాథకి అదొక స్మృతి చిహ్నం. ●

అవీ - ఇవీ...

ఆంధ్రసంఘం (ప్రయాగ)


అలహాబాదు ఆంధ్రసంఘం (ప్రయాగ) విశ్వవిద్యాలయం ఆవరణలో వార్షికోత్సవం జరుపుకున్నారు. సంఘాధ్యక్షులు శ్రీ డి. పి. సీతారామారావుగారు స్వాగతం పలికారు. చిత్రకారులు శ్రీ కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కుమారి సిన రత్నవేలు భరతనాట్య ప్రదర్శనం జరిగింది. హరికథా కాలక్షేపం, వినోద ప్రదర్శనలు జరిగాయి. ఉపాధ్యక్షులు శ్రీ వి. ఎల్. కె. నాయుడు వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర సాంస్కృతిక సమితి (మైసూరు)

మైసూరులోని ఆంధ్రసాంస్కృతిక సమితివారు ప్రఖ్యాత కవి శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారిని సన్మానించారు. రోటరీ క్లబ్బులో ఏర్పాటు చేసిన ఈ సన్మానంలో అధ్యక్షుడు డా. యస్. వి. సత్యనారాయణరావు కవిగారి పాండిత్యాన్ని ప్రశంసించారు. శ్రీ వేదుల సత్యనారాయణగారు కవిత్వంలోని విలువను గురించి ఉపన్యసించారు. ●



కావెన్స్ ఇంటర్‌నేషనల్ ఫర్నిచర్ మాన్యుఫాక్చరర్స్ ఇంగ్లండువారు రూపొందించిన బ్రిటిష్ లగ్జరీ–చైర్. ఎక్కువ వెల కలిగించే, దృఢమైన ఈ కుర్చీమీద ఉన్న కవర్ డిజైను సెంటర్ అవార్డుని పొందింది.



పీడకల

కె. రామలక్ష్మి

ప్రతిరోజూ రాత్రి పది పదకొండు గంటలు కూడా దాటకుండానే పక్కింటి పిల్లాడు అరుపులూ పెడబొబ్బలూ మొదలు పెడతాడు. లేచి కూర్చుని కూడా అరుస్తాడు. వాళ్ళమ్మ రెండు మొత్తి తిరిగి పడుకోపెట్టాలని చూస్తుంది. ఓ వారం రోజు లిది గమనించి ఓ ఉదయం పూట అడిగాను 'మీ పిల్లోడు పక్కగా ఉన్న కిటికీ అడుగు రెక్కలు వేసేయకూడదా— చీకట్లోకి రాత్రి చూసి భయపడుతున్నాడేమో' అని. దాని కావిడ లెక్క చేయ్యలేదు సరికదా—నీకేంతెలుసు పిల్లల పెంపకం అన్నట్టు చూసింది!

చాలా మంది తల్లులకి పిల్లల్ని నిద్దరో కొట్టడంలో రకరకాల పద్ధతులుంటాయి. ఒకొక్కళ్ళు తల అదిరిపోయేలా జోకొట్టి నిద్దరో కొడతారు. ఒక్కొక్కరు ఉయ్యాలలో పడేసి కుదిపి వదిలిపెడతారు. ఇదంతా ఏడాదీ రెండేళ్ళవాళ్ళకి. కాని ఐదారేళ్ళ పిల్లలు నిద్రలోంచి ఏడుస్తూ లేస్తే ఏం చేయాలి? వాళ్ళెందు కలా ఏడుస్తున్నారో కనీసం తెలుసుకోవద్దా? అంటే 'అంత చంటాణ్ణేపోయి అడగడం ఏమిటి? నాలుగంటించక' అంటుందొక యిల్లాలు.

కాని పద్ధతి అదికాదు. చిన్న పిల్లలకి కూడా కలలు వస్తాయి. అవి భయంకరమైన అయినవి కూడా కావచ్చు. పగలల్లా రక రకాల మాటలు వింటారు. తల్లీ తండ్రీ చెప్పుకోవాల్సినవి చూపిస్తారు. కొద్ది మీద ప్రమాదం చూపిస్తారు. పుస్తకాల్లో భయంకర రాక్షసుల్ని గురించి చదువుతారు. అమ్మ, అమ్మమ్మ చెప్పే పోలీసు భయాలు, బూచాళ్ళు అన్నీ వాళ్ళ చిన్న మెదడులో గూడుకట్టుకొని రాత్రిపూట భయపెట్టవచ్చు. ఆ భయం పీడకలల లాగా పీడించి, తెలివి వచ్చిన కొద్ది క్షణాలదాకా పరిసరాలు కూడా గుర్తించలేని మనఃస్థితిలో ఉండొచ్చు. ఇవేం ఆలోచించకుండా కసిరికొట్టి తిరిగి పడుకోపెట్టే ప్రయత్నం చేయడంవల్ల లాభం ఏమిటి? — ఇంకాసారి పీడకలతో అమ్మ రావచ్చు! అంతే.

పిల్లలకి పడుకోబోయేముందు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించడం ఎంతైనా అవసరం. భయంకరమైన కథలు చెప్పి, పడకపక్క కిటికీలోంచి లేని బూచిని చూపెట్టి చేయడంవల్ల ప్రయోజనం ఉండదు సరికదా మన నిద్దరే పాడవుతుంది. పసి మనస్సులని ఏం పీడిస్తాయి? అని కొట్టిపారవేయకూడదు.

డాక్టర్ కబుర్లు

కాటరాక్టు అంటే ఏమిటి?

ఒకసారి తీసివేసిన కాటరాక్టు (శుక్లం) మళ్ళీ రావచ్చునా?


ఈ ప్రశ్న ఎందరో అడుగుతారు. సమాధానం మరొక ప్రశ్నద్వారా చెప్పవచ్చు. కేవలం భాగాన్ని తీసేస్తే మళ్ళీ 'వస్తుందా'? రాలేదు కదా!

కన్ను భాగాన్ని మసకబారితే కాటరాక్టు వచ్చిందంటారు. ఈ మసక భాగం ముందు, వెనుక, లోపల ఎక్కడైనా రావచ్చు. చివరకు పక్వమయ్యాక దశలో తెలియదు.

కంటి భాగానికి ఉన్న లెన్సు స్వచ్ఛంగా ఉంటుంది. 'ఐరిస్' అనే వర్ణపటలం వెనుక ఉంటుంది. ఒకరి కళ్ళలోకి చూస్తున్నప్పుడు మనం వారి కళ్ళలోపల నల్లటి చీకటిని చూస్తున్నామని అనుకుంటాము. కాటరాక్టు వస్తే కంటిపాప తెల్లగా కనిపిస్తుంది.

కంటి భాగాన్ని తీసేస్తే కృత్రిమ మందంగల భాగాన్ని పెట్టుకోవాలి. మామూలుకన్నా ఎక్కువ చూపు కూడా ఉండవచ్చు.

కాటరాక్టు తీసిన మనిషికి గుడ్డి



ఈ మధ్య మళ్ళీ వస్తున్నాయి.

డాక్టర్ ఎస్. పార్థసారథి

(కాపీ రైటు)

వాపోయే కొత్త తమ్ముడులాంటి సున్నితమైన విషయాలు కూడా వాళ్ళని వేధించవచ్చు!

పిల్లలు దడుసుకుని లేచినప్పుడు తల్లి ఆదరణ చూపించాలేగాని విసుక్కుని మండి పడకూడదు. మంచినీళ్ళు తాగించి, తిరిగి పక్కకు పడుకునేదాకా పక్కని కూర్చుని ముద్దుగా పలకరిస్తూ ఉంటే మరుక్షణంలో నిద్రపోయే కుర్రాళ్ళు, తిడితే పడుకోరన్న సంగతి గుర్తుంచుకుంటే ఎంత బద్ధకంగాఉన్నా ఏ తల్లీ విసుక్కోదు.

అర్ధరాత్రి నిద్రలో ఏడ్చేపాపలని వీపు పగలవేసే తల్లులు ఉండరనుకోకండి—వాళ్ళే ఎక్కువ! 'రాత్రి మా అమ్మ కలలోకి వచ్చింది పిన్నిగారూ ఏడ్చాను' అని మీ పుత్రుడు పక్కింటి పిన్నిగారి సానుభూతి కోసం పాకులాడేలా చేయడం దారుణం కదా? ●

అభియోగాలలో వింతలు :

కోడలుతో వ్యవహారం జరిపిన మామ

ఒక తల్లికీ, ఆమె కుమారునికీ ఒకే ఒక న్యాయమూర్తి విడాకులను మంజూరు చేశాడు. ఇది అపూర్వ సంఘటన.

తల్లి వయస్సు 46 సంవత్సరాలు; పేరు శ్రీమతి ఎవెలిన్ ఓషానెసీ. ఆమె భర్త థామస్ తన కోడలుతో ప్రేమాయణం జరిగించాడు. తల్లి పెట్టుకున్న విడాకుల దరఖాస్తును న్యాయమూర్తి ఆమోదించారు.

కుమారుని వయస్సు 24 సంవత్సరాలు. పేరు పాట్రిక్ ఓషానెసీ. అతని భార్య అతని తండ్రితో ప్రేమాయణం జరిగించింది కనుక పాట్రిక్ విడాకుల దరఖాస్తు కూడా మంజూరయినది. కోడలి వయసు 22 సంవత్సరాలు; మామగారి వయసు 47 సంవత్సరాలు!

మొదటి దరఖాస్తుమీద తీర్పుచెబుతూ న్యాయమూర్తి ఇట్లా అన్నారు: 'పాపం ఈ యువకుడి వివాహం శోచనీయంగా పరిసమాప్తమయినది.'

మారిన్ జానెట్ ఓషానెసీ వయస్సు 17 సంవత్సరాలప్పుడామెను ఈ యువకుడు చేసుకున్నాడు. ఈ పెండ్లి 1963 లో జరిగినది.

తల్లి అభియోగంలో కూడా నిందితులు నేరాన్ని అంగీకరించారు. ఆమెకు ముగ్గురు బిడ్డలు. కుమారుని ఇంట్లో ఉంటున్నది.

ఇంతకూ ఈ మామగారి ఉద్యోగమేమిటి? వారు డ్రైవరుగానూ, వంటమనిషిగానూ, అయిస్‌క్రీమ్ అమ్మే ఆసామీగానూ పనిచేశాడు. ఈ రెండు అభియోగాలలోనూ వాదులకయిన ఖర్చులను ఇచ్చుకోవలసినదిగా మామగారిని న్యాయమూర్తి శ్రీ కెయిలెన్స్ ఆదేశించారు.

—వి. ఎస్. అవధాని ●

పి. ఎ. ఎస్. పి, హైదరాబాద్

'అడగనిదే అమ్మ అయినా పెట్టదు' అన్న సూక్తి చేసిన వారిది ఎంతటి కరకు హృదయం [illegible]!'

అడక్కుండా పెట్టేవాళ్లని వాజమ్మలుగా చూసే వారి సంగతేమిటి?

బి. ఎస్. ఆర్, అనకాపల్లి

'అప్రయోజకునికి ఆర్భాటాలు గొప్ప' అన్న రామలక్ష్మిగారి సమాధానంలో హేళన ప్రస్ఫుటం అవుతోంది.

అది హేళన కాదు. సామెత. 'అప్రయోజకున [illegible] ప్రగల్భాలు [illegible]' అంటారు [illegible].

కె. ఎ. ఎల్, కూరాడ

ఎదుటివారిని చూసి ఈర్ష్యపడేవారి నేమనాలి మేడమ్?

వాళ్ళని వేరే మనం ఏమీ అనక్కరలేదు సార్. "[illegible]" అన్నారు. ([illegible] లేకుండా మళ్లీ వచ్చేవాళ్ళే వేరే అనడంకూడా ఎందుకు!)

ఎస్. వై. బి, తిరుపతి

నేను బి.ఇ. చదువుతున్నాను. సంవత్సరం నుండి నాకేదో బోర్‌గా ఉంది...

చదువు బోర్ అనుకుంటే ఎలా? బాధ్యతగా? బోర్ [illegible] కనుక సరదా తెచ్చుకొని [illegible] -- [illegible].

ఎస్. సి. ఎస్, కాకినాడ

మీ జవాబులు చూస్తుంటే మిమ్మల్ని చూడాలని ఉంది, అడ్రసు ఇవ్వడానికి అభ్యంతరమా?

వారం వారం చూస్తున్నారే. ఇలా అడగడం [illegible]. [illegible] దేనికి [illegible]!

ఎమ్. వి. ఎల్, పాయకరావుపేట

పిచ్చెక్కినవాళ్లకి ముసలితనం చప్పున రాదంటారు నిజమేనా?

నిజమేనేమో! ఎందుకంటే వాళ్ళు ఆలోచనలు లేనివాళ్ళు. వాళ్ళ జీవితం వారిదికదా?...పిచ్చెక్కితే బాగుండును కదూ?

పి. వి. ఆర్. బి, విశాఖపట్నం

వెనకటికెవ్వరు ప్రముఖ రచయిత్రులు 'నాకు కలం ఎలా పట్టుకోవాలో తెలియదండీ' నాకు కలానికి పాళి ఎటుంటుందో తెలియదని వాదించుకున్నారట. ఆ రెండూ తెలిసిన నేను వ్రాయడం మొదలెట్టడం ఇప్పటికే ఆలస్యమయింది అనుకుంటాను, ఏమంటారండీ ఓకె రామలక్ష్మిగారూ.



పాళీ ఎటుపట్టుకున్నారో చూసి రంగంలోకి దిగండి ([illegible]?)

పి. ఎస్. ఆర్. పి, ఆముదాలవలస

ఏమండీ ఈ రోజుల్లో స్త్రీకి ఉన్నత విద్య అవసరమా? కాదా?

అవును కానీ, మీరేలోకంలో [illegible] ఉన్నారండీ!?

డి. కె. ఆర్, చిత్తూరు

మానవుడు ఒక వ్యసనానికి లోనయితే మనోనిగ్రహం ఉంటే మరలా విడులుకోవచ్చని నేను, కాదని మామిత్రుడు వాదించాడు.

మనోనిగ్రహం ఉండటం? ఉన్నవాడు వ్యసనం [illegible] తెలిసీ ఎలా లోనవుతాడు?

యమ్. ఎస్, పెద్దాపురం

పట్టుదలకు, పంతానికిపోయి స్త్రీ తన జీవితంలో సాధించదలచుకొన్న దేమిటి?

[illegible]వాళ్ళంటి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని కాబోలు!

ఎ. వి. ఆర్, హైదరాబాదు

మీరు జీవితంలో ఇంతవరకూ ఎప్పుడైనా ఓడిపోయారా?

[illegible] రోజుకో లక్షసార్లు [illegible] ఉంటుంది [illegible], అయితే ఆ సందర్భాలని [illegible] అంటూ [illegible] కూర్చోటం-- [illegible] రంగం కాదు కదా!

ఎ. ఎమ్, కలకత్తా

ఆడదానిమాట నమ్మరాదు...ఎంతవరకు నిజం?

మరి ఎవరినమ్మాలి?

బి. కె. ఆర్, కాకినాడ

నాకు ఆకలి ఎక్కువ. ఆత్రుత ఎక్కువే. ఏం చేయడం?

పండుగలలాగ కాయకూరలుంటే? తిండి తగ్గిస్తే నేను తిందురే?!

ఎస్, జగిత్యాల

తమంత గొప్పవాళ్లు లేరని ఎదుటివారిని చిన్నచూపు చూచే ఈ మానవులను ఏం చేయాలి అక్కా?

ఆత్మవిశ్వాసం ఉన్నవాళ్లు కొంచెం అహంకారులుగా ఉంటారు. వాళ్ళు కావాలని అందరినీ [illegible] చూస్తున్నారనుకో నక్కర్లేదు చెల్లెలా!

ఆర్. కె. ఆర్, హల్వారా (పంజాబ్)

ఎండమావుల్లాంటి మమత, ఆప్యాయతలు, ప్రేమాదరణలు—ప్రభావం ఈ మనుగడపై ఎంతవరకు?

మానవుడు [illegible] వరకే.

వి. ఆర్. ఆర్, కంభంమెట్టు

మా నాన్నగారుపోయాక ఎప్పటికప్పుడే పనిచేస్తాను, అదిచేస్తానని మా చిన్నాన్న అంటున్నారేగాని ఒక్క సహాయం కూడా చెయ్యలేదు? ఇలాంటి వారి నేం చెయ్యాలి?

[illegible]

కె. వి. ఆర్, [illegible] (మధ్యప్రదేశ్)

నన్ను అర్థంచేసుకొని నాకు అనుగుణంగా తిరిగే సహచరిణే కావాలని కోరిక—తీరుతుందా?

[illegible] భార్య దొరికినవాడు [illegible] నెరవేరుతుంది.

ఎమ్. కె, తిరుపతి

నిజాన్ని ఉన్నదున్నట్టు చెప్తే ఆమోదించలేదు ఎందుకని?

[illegible] నిజానికి [illegible] అవసరం— [illegible].

సి. డి, కుంభకోణం

మాది అనుకూల దాంపత్యం అక్కయ్యా.


[illegible]

డి. ఆర్. డి, సామర్లకోట

మాకు వివాహం అయి పదిసంవత్సరాలైంది. ఓ పాపవాలని ఉంది...

[illegible]

పెద్దకథ



(గత సంచిక తరువాయి)

ఆ రోజు—నా జీవితాన్నే మార్చివేసిన ఆ రోజు, నా బ్రతుకులో విషభాండం బ్రద్దలైన ఆ రోజు యిప్పటికి తల్చుకుంటే, బాధతో; సిగ్గుతో, అసహ్యంతో చచ్చిపోతాను. ఆ రోజు సాయంత్రం ఫస్టు షోకి వెళ్ళాం 'ప్లాజా'లో ఏదో ఇంగ్లీషు పిక్చర్ వస్తే, నాకు లోపల భయంగానే ఉంది. ఇన్నాళ్ళూ మ్యాట్నీషోలకు వెళ్ళేను కాని, రాత్రిపూట యెప్పుడూ యిల్లువదిలి బయటలేను, ఇంట్లో అమ్మావాళ్ళు ఎదురు చూస్తుంటారని ఓవక్క బెంగ, ఎవరైనా బంధువులుగాని, మా నాన్నగారి స్నేహితులు గాని యెవరైనా కనిపిస్తే ఒకమ్మాయి వెంట అంతదూరం రాత్రిపూట సికింద్రాబాద్ వెళ్ళి సినిమా చూసి వస్తున్నానని మావాళ్ళతో చెప్తారని మరోవంక భయం. పోనీ అంత భయపడుతున్న దానిని ఆ సంగతి ఇందిరతో చెప్దామంటే ధైర్యం చాలేది కాదు, పైగా ఎగతాళి చేస్తుందని భయం. ఎలాగో సగం చచ్చి హాలువరకు వెళ్ళేను.

అక్కడకు వెళ్ళేక తెలిసింది సినిమాకు వచ్చింది మేమిద్దరమే కాదని మాతోపాటు మరిద్దరు యువకులున్నారని — అందులో 'సురేశ్' ఒకతను, రెండవ అతను 'ప్రకాశ్'. సురేశ్‌ను నేను అంతవరకు చూడలేదు గాని అతనిపేరు రెండు మూడుసార్లు ఇందిర అంటుంటే విన్నాను. అతనిపేరు అంతబాగా గుర్తుంటానికి కారణం యేమిటంటే అతను యెంతో అందంగా ఉంటాడని చెప్తుండేది ఇందిర యెప్పుడూ. కాని నేనంతగా ఆమెను పట్టించుకోలేదు.

ఇప్పుడు స్వయంగా చూసేక ఇందిర మాటల్లో అతిశయోక్తి యేంలేదని తెలిసింది. అసలు మనుష్యుల్లో అందునా మగవాళ్లలో అంత అందమైనవాళ్ళుంటారని నేను ఊహించనుకూడా లేదు ఎప్పుడూ. రెప్ప వాల్చకుండా అతనివే చూస్తూ నిలబడ్డాను నేను. ఇందిర నా చెయ్యి నొక్కేసరికి యీ లోకంలో పడ్డాను. ఆమె చిలిపిగా నవ్వింది.

ఆ నవ్వు యెందుకో వెగటుగా అనిపించింది నాకు. తల వంచుకున్నాను నేను.

హాల్లోకి వెళ్ళి కూర్చున్నాం. ముందు ప్రకాశ్, తరువాత ఇందిర, ఆ తరువాత నేను, నా పక్కన సురేశ్— ఈ రకంగా కూర్చుంటామని మొదట ఊహించని నేను కంగారుపడ్డాను. పరపురుషుడి పక్కన కూర్చుని ఉన్నానన్న భావం నా నరాలు బిగుసుకుపోయేట్లు చేసింది. కాని యేదో తెలియని అనుభూతితో నా శరీరం పరవశించి పోయింది. రాజకుమారుడిలా అందంగా హుందాగా ఉన్న సురేశ్ వెంట కూర్చుంటే ఆ క్షణంలో నా హృదయం నాకు తెలియకుండానే ఆనందంతో గంతులు వెయ్య సాగింది. ఓవక్క యిష్టం, మరోవక్క భయం,—ఒక చిత్రమైన మానసికస్థితిలో పడిపోయేను నేను.

ఇక్కడ నా గురించి చెప్తాను. అప్పుడు నా వయస్సు పద్దెనిమిది సంవత్సరాలు. నేను పుట్టి పెరిగిన కుటుంబం, నా మనస్తత్వం, దానికి తోడు నేను ఆడపిల్లల కాలేజీలో చదవటం యివన్నీ నన్ను యిన్నాళ్ళూ పురుషులకు దూరంగా ఉంచినయ్. అంతమాత్రాన నాలో కోరికలు లేవనుకోటం పొరపాటు. కన్నెపిల్లలందరిలాగే నాకూ ఎన్నో కలలున్నయ్. ఆ కలల్లో ఒక సుందర గంభీరవిగ్రహం

నిన్నుడగా కనిపిస్తూండేది. ఆ దివ్య మంగళ సుందరమూర్తికి పాదదాసిని నేను. అతను నా భర్త, నా ప్రపంచం, నా దైవం నా సమస్తమూ అతనే. అతను ఒక వీణ అయితే అది వినిపించే మధుర నాదాన్ని నేను. అతనో సుందర గులాబీ పువ్వైతే అది విరజిమ్మే కమ్మని పరిమళాన్ని నేను. అతనో చందమామ అయితే అతను ప్రసరింపజేసే శీతలకాంతిని నేను. అతను లేనిదే నేను లేను. నేనతని శరీరంలో ఆత్మలో ఒక భాగాన్ని మాత్రమే.

ఇలా నేను చూడని, నా రాజకుమారుడిని గురించి ఎన్నో కలలు కంటూ ఉండే దానిని. ఆ కలలు ఒక రూపం ధరించే రోజూ, నా రాజకుమారుడిలో నేను లీనమయ్యే రోజు ఎప్పుడు వస్తుందా అని నిరీక్షిస్తుండేదానిని అనవరతమూ. మరో ముఖ్యమైన విషయమేమిటంటే నా భర్తలోనే ఆ గుణాలన్నీ ఉండాలనీ, ఎప్పుడూ కోరుకునేదానిని. ఏదో ఒక ఆకర్షణ ఉందని ఎవరినో మైత్రిగా ప్రేమించటం తరువాత ఆశాభంగం పొందటం మరల యింకొకరిని ప్రేమించటం, చివరికి యెవరినో పెళ్ళిచేసుకుని జీవచ్ఛవంలా బ్రతకటం యివన్నీ నాకు నచ్చేవికావు. అందుకే ఇందిర తన బాయ్ ఫ్రెండ్సుని అంతగా ప్రేమించటం చూసి అసహ్యించుకునేదానిని. వీళ్ళందరిమీద చూపే ప్రేమంతటినీ తన భర్తమీద చూపితే ఎంత బాగుండును అనుకునే దానిని.

కాని యిప్పుడు యీ సురేశ్ పక్క కూర్చున్న యీ సమయంలో నా హృదయంలో యేదో మెత్తదనం బయలుదేరింది.

ఇందిర సురేశ్ వైపు చూస్తూ 'ఈమె మిస్ భారతి. గివ్ హర్ కంపెనీ' అన్నది నవ్వుతూ.

నేను తెల్లబోయి చూసేను. ఇదేమిటి నా పేరు భారతి అంటుందని.

ఇందిర కళ్ళతో సైగచేసింది. నేను మెదలకుండా ఊరుకున్నాను.

ఇందిర ప్రకాశ్‌తో గట్టిగా నవ్వుతూ ఏవో కబుర్లు చెప్తోంది. సురేశ్ నా పక్కగా జరిగి వస్తేదో అడుగుతున్నాడు. నాకంతా అయోమయంగా ఉంది. ఇందిర సురేశ్ అంటే తనకెంతో యిష్టమనీ, అతనికి కూడా తనంటే యిష్టమనీ చెప్పింది. మరి ఈ ప్రకాశ్ ఎవరు? అతనితో యింత చనువుగా మాట్లాడుతోందే సురేశ్‌ని వదిలేసి! సురేశ్‌కి కోపం రాదా? సురేశ్ మాత్రం? తనకు దగ్గరగా జరిగి యెంతో చనువుగా మాట్లాడుతున్నాడే, ఏమిటిదంతా? ఇదేదో పద్మవ్యూహంలా ఉందే' అలా ఆలోచించుకుంటూ కూర్చున్నాను

ఓ పక్క ఆ రకంగా ఆలోచిస్తున్నా మరోవంక సురేశ్ సాన్నిహిత్యం నాకెంతో ఆనందాన్నిచ్చింది. అతని అందాన్ని చూసి నేను వివశనైన మాట నిజం.

'ఇంటర్వెల్'కి సూచనగా 'లైట్లు వెలిగినయ్, అంతవరకు అస్పష్టంగా కనపడిన సురేశ్ వంక చూసేను. అతని కళ్ళు మెరుస్తున్నయ్. ఎంత ఆకర్షణ యీ యువకునిలో! ఇంత అందమైన యువకుడు ఇందిరంటే యెలా యిష్టపడ్డాడు? ఐనా స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణకి అందంతో పనేమిటి? ఇందిర అతి సామాన్యంగా ఉంటుంది రూపం విషయంలో. ఐనా యెంతో మహామహా అందగత్తెలను పలకరించటానికే సాహసించలేని మగవాళ్ళంతా ఇందిర వెంటే యెందుకు పడతారో అర్థం అయింది. ఒక స్త్రీలో కాని, పురుషుడిలో కాని ఎదుటి సెక్సుని ఆకర్షించాలన్న ఉద్దేశ్యం ప్రబలంగా ఉండి, దాని కనుకూలంగా ప్రయత్నాలు కూడా చేస్తే తప్పకుండా వాళ్ళ నాకర్షించగలుగుతారు. ఇందిరకు మగవాళ్ళంటే మోజు. ఆ మోజు కొద్దీ వాళ్ళని తన చూపులతో, మాటలతో ఏ రకంగానైనా ఆకర్షించాలని ఎప్పుడూ తాపత్రయ పడుతుంటుంది. అందుకే మగవాళ్ళు ఆమె వేపు ఆకర్షింపబడతారు.

సురేశ్ కూడా అలాటి మగవాళ్ళలో ఒకడనుకోగానే నా కెందుకో అసూయ లాటి భావం కలిగింది. వెంటనే నన్ను నేను విమర్శించుకున్నాను. ఇందిరంటే అతను యిష్టపడితే నా కెందుకు మధ్య అసూయ? అతను నా కేమవుతాడు?' వెంటనే నాలో కదలిక బయలుదేరింది.

సురేశ్ ప్రథమ వీక్షణంలోనే నా హృదయాన్ని దోచుకున్నాడు! ఆ విషయం అనుకోగానే నా కెందుకో భయం సంతోషం రెండూ కలిగినయ్.

సురేశ్ కూల్‌డ్రింక్సుకి ఆర్డరిచ్చేడు తాగేం. లైట్లారిపోయినయ్.

మళ్ళీ మసకచీకటి, వెన్నని చీకటి కొద్దిసేపయినాక నా చేతిమీద యేదో వేడి స్పర్శ తగలటం చూసి ఉలికిపడ్డాను అది సురేశ్ చెయ్యి!

నా శరీరంలో రక్తప్రవాహం ఆగిపోయింది కొద్ది క్షణాలపాటు మొద్దురాయిలా కూర్చుండిపోయేను. కాని వెంటనే నా చేతిని తీసేసుకున్నాను. ఆ తరువాత యేం చెయ్యలేదు. సినిమా అయేవరకు నేను లోకంలో లేను.

మళ్ళీ లైట్లు వెలిగినయ్. సినిమా అయిపోయింది. తూలుతూ బయటకు వచ్చేను. ఎవరివంకా చూడటంలేదు నేను. చూడటానికి భయం వేసింది.

ఇందిర రిక్షాలు పిలిచింది మా యిద్దరికీ చెరోటీ. నా రిక్షాలో కూర్చున్నాను. చివరకు రిక్షా వదిలేముందు మర్యాదకోసం వాళ్ళిద్దరికి గుడ్‌నైట్ చెప్పేను. ఆఖరికి అప్పుడు సురేశ్ వంక చూసేను. మత్తుగా అందంగా వాడిగా వచ్చి నా గుండెను తాకినయ్ అతని చూపులు. నా గుండె ఝల్లుమంది. తల తిప్పేసుకున్నాను. రిక్షా సాగిపోయింది.

ఆ రాత్రి నేను భోజనం చెయ్యలేదు. నిద్రపోలేదు సురేశ్ స్పృశించిన నా చేతిని పదేపదే చూసుకున్నాను. ఆ స్పర్శ నాలో కలిగించిన అనుభూతిని తల్చుకున్నాను. 'ఎంత తియ్యటి అనుభూతి!' ఎవరో అంటున్నారు నాలోనుండి. కాని నేను మాత్రం భయపడిపోతున్నాను. 'ఏం జరిగిందివాళ? ఏం జరిగింది?'

ఎప్పుడో నిద్రలోకి ఒరిగేను. మళ్ళీ మెలకువ. వెంటనే నిద్ర. ఆ నిద్రలో వెచ్చని పురుషస్పర్శ!

తెల్లవారింది. రాత్రిని తలుచుకుంటే భయం వేసింది. మామూలుగా కాలేజీకి వెళ్ళేను. ఇందిర నవ్వింది నన్ను చూడగానే 'రాత్రల్లా నిద్రలేనట్లుందే' అన్నది. నా కసహ్యం వెయ్యలేదు---ఎందుకో.

ఆ తరువాత ఆదివారం [illegible] గార్డెన్సుకు పోదామంది. ప్రకాశ్, సురేశ్ కూడా వస్తున్నారట

సురేశ్! నా గుండె [illegible]

తప్పెవరిది?

నేను రావటంలేదని చెప్పేదంది ఇందిర. రాను, రాలేను అని ఖచ్చితంగా చెప్పేను.

కాని, కాని – నా అంతరాంతరాల్లో ఓ బలహీన రేఖ మెదిలింది. సురేశ్ కోసం వెళ్ళమంటూ ప్రోత్సహించింది నా హృదయం. ఆ బలహీనతకు లొంగిపోయేను. ఆదివారం ఇందిరతోపాటు వెళ్ళేను. ఈసారి నా కంటికి మూర్తీభవించిన మన్మధుడిలా కనపడ్డాడు సురేశ్. నాలోని స్త్రీత్వం మేల్కొంది. నా హృదయం అతనిని చూస్తూనే పురి విప్పిన నెమలిలా నాట్యం చెయ్యసాగింది.

నాలోని గాంభీర్యం, నమ్రతా; అన్నీ ఎగిరిపోయినయ్. అతనితో యేవేవో మాట్లాడేను. నవ్వులాడి నవ్వేను. అతనేం చెప్పినా, ఏం మాట్లాడినా అద్భుతంగా కనిపించింది నాకు. ఆ రోజల్లా హాయిగా గడచిపోయింది.

అలా వాలుకొద్దుసార్లు అతనితో విహారాలకు, సినిమాలకు వెళ్ళటం జరిగింది. ఆ కొద్దిసమయంలోనే అతను నా హృదయాన్ని ఆక్రమించేసుకున్నాడు నాకప్పటికి పూర్తిగా తెలిసింది—నే నతనిని ప్రేమిస్తున్నానన్న సంగతి

అంతకుముందు నేను ఊహాలోకంలో నా భర్తను చిత్రించుకుని అతనిని ప్రేమిస్తుండే దానిని. నా పెళ్ళయిన వెంటనే ఆ ఊహాచిత్రానికి బదులు రక్తమాంసాలుగల నా భర్తనే ప్రేమించవచ్చుననుకునే దానిని. వివాహిత అయిన స్త్రీ తన భర్తను ప్రేమించి ఆరాధించటం ఎంతో గొప్పగా ఉండవచ్చు. కాని ఒక పురుషుడిని ముందుగానే ప్రేమించి తరువాత వివాహమాడితే—అదోరకం థ్రిల్! నవలలు, సినిమాలు తమ ప్రభావాన్ని నామీద చూపటం ప్రారంభించేయ్.

ఆ వయసే అలాటిది. ఆ సమయంలో ప్రతి బాలికకూ ప్రేమ కావాలి. ఒక పురుషుడిని ప్రేమించటంకన్న ఎక్కువగా ఆ పురుషుడు తనని ప్రేమిస్తున్నాడన్న భావం ఎంతో తృప్తిని, గర్వాన్నియిస్తుంది. సురేశ్‌ని ప్రేమించటం మొదలెట్టేను నేను. ఊరికే ప్రేమించటమేకాదు, అతనిని తప్ప మరొకరిని వివాహమాడకూడదన్న నిశ్చయానికి కూడా వచ్చేను.

కాని ఈ సంగతి అతనికి చెప్పటానికి సాధ్యపడలేదు నాకు. మొదటి సంగతి, అతనికి నా గురించి యేం తెలియదు. ఆఖరికి అతని దృష్టిలో నా పేరు 'భారతి'. అలాటివాడిని నన్ను పెళ్ళి చేసికొమని ఎలా అడగను? ఐనా యిప్పుడు తొందరేం వచ్చింది, నెమ్మదిగా అడగవచ్చుననుకున్నాను.

సురేశ్ కూడా నా యెడల ఎంతో అభిమానం చూపటం, ఇందిరకన్న నాతోనే చనువుగా ఉండటం నాకు ధైర్యాన్నిచ్చింది. మొదటిసారిగా నా అందానికి నేను పొంగిపోయేను. అందం విషయంలో ఇందిర నా కాలిగోటికి కూడా పనికిరాదు పైగా నాలాటి స్వభావం ఏ పురుషుడికైనా నచ్చుతుంది. ఇందిరలోలా నాలో విశృంఖలత లేదు. అలా ఆలోచించుకుంటూ తృప్తి పడ్డాను నేను.

కాని హఠాత్తుగా నా నెత్తిన పిడుగు పడ్డట్టు ఒక వార్త తెలిసింది. ఆ మధ్య పదిరోజులుగా ఇందిర సురేశ్ వాళ్ళతో కలసి ఎక్కడికూ తీసుకువెళ్ళటం మానేసింది. కొన్నాళ్ళు తనే తీసుకువెళ్తుందని వేచిఉన్నాను. కాని ఆఖరికి నిగ్రహించుకోలేక అడిగేను. 'సురేశ్ ఏమయ్యాడు? కనపట్టంలేదే' అన్నాను.

'ఏమో నాకేం తెలుసు?' అన్నది ఇందిర. ఆమె అప్పుడు బాటనీ రికార్డులో డయ్యాగ్రమ్స్ వేసుకుంటోంది. మేము కాలేజీలో 'లవర్స్ రాక్' దగ్గర కూర్చున్నాం. ఆమె సమాధానం నాకు బాధ కలిగించినా, ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ఎందుకంటే ఆమె స్వభావమే అంత. ఎంతోమంది కలుస్తారు ఆమెను. ఎలా కలుస్తారో అలాగే వెళ్ళిపోతారు. ఈ మధ్యలో సినిమాలు, పిక్నిక్‌లూ—ఆ మాత్రం వినోదం చాలు ఇందిరకు. ఆమె అల్పసంతోషి.

నిట్టూర్చేను నేను.

కాని సురేశ్‌ని ఎలాగైనా చూడాలి అని నాకు కోరికగా ఉంది. అందుకని నేను 'పోనీ కనీసం అతని అడ్రెస్ ఐనా తెలుసా?' అనడిగేను.

'ఊహూ, అతనేం చేస్తున్నది కూడా తెలియదు. అన్నట్టు ఈ మధ్య అతని కెక్కడికో ట్రాన్స్ఫరయిందని యెవరో

అన్నట్లు గుర్తు. ఏం అతనితో నీకేం పని?' రికార్డులోనుండి తలెత్తకుండానే అడిగింది ఇందిర.

ఇక నాకు దుఃఖం ఆగలేదు. ఏమని చెప్పను ఆమెతో? నా గురించి యేమీ తెలియని ఒక పురుషుడిని పేరు తప్ప మరేం తెలియకపోయినా అతనిని ప్రేమించే నని, అతనిని తప్ప మరెవ్వరినీ పెళ్ళిచేసి కోనని ఎలా చెప్పనామెకు? అసలు ఇందిరకు ప్రేమంటే ఏమిటో తెలుసా?

మాట్లాడకుండా ఇంటికి వెళ్ళిపోయేను నేను. అప్పటినుండి పిచ్చి యెత్తినట్లు యుంది నాకు. నేను నిజంగానే మురళీని ప్రేమించేను. నాకు తెలిసిన ప్రథమ పురుషుడు మురళే. నాది కూడా తొలి ప్రేమే.



తప్పెవరిది?

మధురమైన నిర్మలమైన నా ప్రేమను నాకు మొదటగా పరిచయమైన పురుషుడికే అంకితం చెయ్యాలనుకున్నాను. కాని యిప్పుడు జరిగిందేమిటి? అప్పటినుండి ఇందిరతో స్నేహం తగ్గించుకున్నాను నేను. ఆమె కూడా యెందుకో నామీద శ్రద్ధ చూపటం మానింది. నా ఒంటరితనంలో సురేశ్‌తోటి పరిచయమైన దినాలే జ్ఞప్తికి వస్తుండేవి. నాటిని తల్చుకున్నకొద్దీ అతని చూపులు, అతని నవ్వు గుర్తుకు వచ్చి అతనిమీద ప్రేమ ద్విగుణీకృతమయ్యేది. గాలిలో దీపంలా నిరాధారము, నిరుపయోగము, హాస్యాస్పదమూ అయిన ఆనాటి నా అనురాగాన్ని తల్చుకుంటే యిప్పుడు నవ్వు కూడా వస్తుంది నాకు. నా ఆశలు యెంత అర్థహీనమైనవో నా ప్రేమ యెంత గుడ్డిదో నా కప్పుడు అర్థంకాలేదు.

ఫైనలియర్ పరీక్షలయినయ్. ఫలితాలు కూడా తెలిసినయ్. అందరూ ఆశించినట్లు ఫస్టుక్లాసు రాకపోగా బొటాబొటీ ప్యాసు మార్కులు వచ్చినయ్. అసలు పుస్తకాలు ముట్టుకుంటేనా సరిగ్గా? వేసవిలో నాకు పెళ్ళి సంబంధాలు రాసాగినయ్. మావాళ్ళ ప్రయత్నాలు చూస్తుంటే నాకు మతి పోయింది. నా మనసులో సురేశ్‌కి తప్ప మరో పురుషుడికి తావులేదు. అంతేకాదు. నాకు తెలిసిన, నేను ప్రేమించిన సురేశ్ యేనాటికయినా నా భర్త కాగలడని నాలో అదోరకం పిచ్చినమ్మకం పాతుకుపోయింది. ఎప్పుడో ఎలాగో వస్తాడు సురేశ్ నాకోసం, అని నా గాఢనమ్మకం.

అందుకే మావాళ్ళు నా పెళ్ళి ప్రయత్నాలు జరుపుతుంటే కోపం వచ్చింది నాకు. కాని నా మనసులోని కోరికను వెల్లడించే అవకాశం లేదు నాకు. మా నాన్న చండశాసనుడు. ఆయన యేమంటే అది జరిగితీరవలసిందే!

అందుచేత శవచ్ఛవంలా వాళ్ళు జరుపుతున్న మంతనాలన్నీ చూస్తూ గడిపేను. అంతవరకు ఊరికే పెద్దవాళ్ళు అవీ యివీ మాట్లాడుకోవటం తప్ప చూపులకని వరుడుగాని, అతని తరఫువాళ్ళుగాని యెవ్వరూ రాలేదు.

కాని అకస్మాత్తుగా మా నాన్న ఒక రోజు వచ్చి రేపే అబ్బాయి వస్తున్నాడు చూడటానికి అని చెప్పేడు. వాళ్ళ నాన్న గారు చిన్నతనంలో తనకి బాగా తెలుసట. అబ్బాయి బుద్ధిమంతుడు. విజయవాడలో ఉద్యోగం. ఏదో పనిమీద హైద్రాబాదు వచ్చేడట. అమ్మాయిని చూసి వెంటనే రేపు రాత్రికే మళ్ళ విజయవాడ వెళ్తాడట. అతనికి నచ్చితే తరువాత మిగతావాళ్ళు కూడా వచ్చిచూస్తారట. ఏదో లాంఛనప్రాయంగా చూడటానికి వస్తున్నాడే తప్ప అంతా తల్లిదండ్రులయిష్టమేనట. వాళ్ళు ఎలాచెప్తే అలా వింటాడు. వాళ్ళపిల్లకి అందం, చదువు ఉండి మంచి సాంప్రదాయంగల కుటుంబంలోనుండి వస్తే చాలు. కట్నం విషయంలో కూడా పట్టింపు లేదట అంతగా. ముఖ్యంగా వాళ్ళకు కావలసింది మంచి కుటుంబంనుండి వచ్చిన బుద్ధిమంతురాలైన పిల్ల! ఇలా వాళ్ళని గురించి ఓ అర్ధగంటసేపు ఏకరువు పెట్టేడు నాన్న.

రేపే పెళ్ళిచూపులకు వస్తున్నారనటంతో నాకు భయంవేసింది. మనసులో సురేశ్‌ని ఉంచుకుని ఎవరో ముక్కూ మొహం తెలియని యువకుడిముందు పెళ్ళిచూపులకోసమని కూర్చోవాలంటే అసహ్యం వేసింది నాకు. ఆ రాత్రల్లా గుండె పగిలేలా యేడ్చేను. ఒక్కసారిగా నేను చచ్చిపోతే బాగుండునని కోరుకున్నాను. బ్రతకటం ఎంతో దుర్భరమనిపించింది. నా భావోద్వేగానికి తగ్గట్టుగా తెల్లవారేసరికి పెళ్ళున జ్వరం వచ్చింది నాకు నూటరెండు డిగ్రీలతో.

ఇంట్లో అంతా కంగారుపడుతుంటే ఆనాటికి పెళ్ళిచూపులు తప్పినయ్ కదా అని సంతోషపడ్డాను నేను. ఆ సాయంత్రం అతను వచ్చేడు కాని నాకు జ్వరంగా ఉండటంవల్ల నన్ను చూడకుండానే వెళ్ళిపోయేడట. మా కుటుంబాన్ని గురించి, మంచి చెడ్డలను గురించి వాళ్ళ నాన్నగారికీ వాళ్ళకూ అందరికీ తెలుసు కనుక అమ్మాయి రూపం అంత లెక్కలోకి రాదట. ఆ మాటను తల్చుకుంటే అప్పుడే అసహ్యం వేసింది నాకు. 'మా అమ్మా, చెల్లి వస్తారు వారంరోజుల తరువాత. మా చెల్లెలు కనుక సెలెక్ట్ చేసిందంటే నాకు నచ్చినట్టే నమకోండి' అన్నాట్ట!

కాబట్టి అప్పుడు తప్పించుకున్నా తరువాత తప్పలేదు నాకు. అతనన్నట్లు అతని అమ్మ, చెల్లెలు వచ్చేరు చూట్టానికి. వాళ్ళకంటికి నేను బ్రహ్మాండంగా కనపట్టంవల్ల వెంటనే వారంరోజుల వ్యవధి కూడా లేకుండ పెళ్ళి ముహూర్తం కూడా పెట్టించేరు.

ఇక నా మనసు రాయి చేసికోక తప్పలేదు. నా తొలి ప్రేమభావాలూ సుందర స్వప్నాలు, మధురోహాలూ అన్నీ చంపుకుని వివాహానికి సిద్ధపడ్డాను. నా హృదయం, ఆత్మ అన్నీ సురేశ్‌కి అంకితం చేసేను. ఇక తుచ్ఛమైన యీ శరీరం ఏమైతేనేం ఎవరిదైతేనేం అనుకున్నాను.

పెళ్ళిరోజు రానేవచ్చింది. మా కులాచారం ప్రకారం మేలిముసుగులో ఉన్నందువల్ల పెళ్ళి జరుగుతున్నంతసేపూ నాముఖంలోని భావాలను పందిట్లోని జనానికి, వరుడికీ కనపడకుండా దాచుకోగలిగేను. కాని ఎంతకాలం ఆడగలను దాగుడు మూతలు?

ఆ రాత్రి — నవదంపతులంతా ఆనందోత్సాహాలతో ఎదురుచూసే ఆ శోభన రాత్రి నాపాలిట కాళరాత్రిలా ఆసన్నమయింది. నా శరీరంమీద స్పృహలేదు. మాటిమాటికీ సురేశ్ జ్ఞప్తికి రాసాగేడు. ఇంకా అతను నా హృదయాన్ని వీడిపోనేలేదు. కాని నా వక్షస్థలంమీద వ్రేలాడుతున్న పసుపు తాడు అది తగదని హెచ్చరిస్తోంది.

బలవంతాన నా ఆలోచనలను అణచిపెట్టుకుని ఉత్తమ హిందూ స్త్రీలా, ఒక పురుషుడి భార్యలా నా విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించటానికి గదిలో అడుగు పెట్టేను.

నేను లోపలకు ప్రవేశించగానే బయట అమ్మలక్కలు తలుపు గొళ్ళెం పెట్టేసేరు. అంటే యీ గదిలో నే నిప్పుడు ఖైదీనన్నమాట! మనసులేని వధువుకు వివాహ బంధం సంకెళ్ళుగా తప్ప మరెలా కనబడతయ్?

రెండు నిమిషాలు అక్కడే నిల్చున్నాను. అతను మంచంమీద అటూ యిటూ కదలినట్లు లీలగా తెలిసింది తల వంచుకున్న నాకు.

[illegible] వెళ్ళక తప్ప లేదు నాకు.

అతనిని నేను ప్రేమించలేదు, మోహించలేదు. కాబట్టి అతని హృదయం ఎలాటిదైనా, అతని రూపం ఎలాటిదైనా నా కవసరంలేదు. కాని నే నతని భార్యను. అతని కోరికలు తీర్చటం నా ధర్మం.

మెల్లగా నడచివెళ్ళేను మంచందగ్గరకు. మొట్టమొదట వంగి అతని పాదాలకు నమస్కరించేను—ఆ సమయంలో సురేశ్ జ్ఞప్తికి రాకుండా ఉండేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తూ.

వెంటనే రెండు బలిష్ఠమైన చేతులు నా శరీరాన్ని చుట్టివేసినయ్. ఆ స్పర్శతో నిలువెల్లా వణికిపోయేను నేను. నామేలిముసుగు జారిపోయింది. ఒకరకమైన మూర్ఛావస్థలో అతని చేతుల్లో వాలిపోయేను.

కొద్ది క్షణాలు గడచినయ్, నాకు స్పృహ తప్పిపోతోంది.

'భారతీ! భారతీ!' అని యెవరో పిలుస్తున్నారు నన్ను.

ఓ! ఎంతతియ్యటిదా కంఠం! సురేశ్! ఔను, నా సురేశ్‌దే ఆ కంఠం!

మళ్ళీ అదే కంఠం! 'అయ్యో! భారతీ!'

చటుక్కున అతని పట్టు విడిపోవటం, నేను కళ్ళు తెరవటం ఒకేసారి జరిగినయ్.

ఓ... ఏమని చెప్పను నా భావాలు? ఆ మంచంమీద నా భర్తస్థానంలో కూర్చుని ఉంది యెవరోకాదు—సురేశ్! ఆనందోద్రేకాలతో నేను వేసినకేక నా కంఠంలోనే ఉండి పోయింది. నా శరీరంలోని అణువణువూ అతనిని చూడగానే పులకించి పోయింది. నా తొలిప్రేమ విఫలం కాలేదు. నేను ప్రేమించి మనసారా కోరుకున్న పురుషుడే నా జీవిత భాగస్వామి అయ్యేడు. అంతకంటె ఏ స్త్రీకైనా యింక యేం కావాలి?

ఒక్కసారిగా లేచి సురేశ్ మెడ కౌగలించుకున్నాను.

'అబ్బ' సురేశ్, నువ్వా! ఎంత అదృష్టవంతులం మనం!' అన్నాను.

కాని ఆశ్చర్యం! అతను వెంటనే నన్ను విదిలించి కొట్టేడు.

'నువ్వు భారతివికదూ?' అన్నాడు తీక్షణంగా నా కళ్ళలోకి చూసి.

'ఊహుం, నాపేరు సుజాత, నీతో 'భారతి' అని చెప్పింది ఇందిర. అదంతా ఓ తమాషాలే, ఇందిర సంగతి నీకు తెలుసుగా?' అన్నా నవ్వుతూ.

కాని అతను నవ్వలేదు.

'ఛీ! ఇలాటి వంచకి నా భార్య అని నాకు తెలియదు.' అన్నాడు అసహ్యించుకుంటూ.

నా కాళ్ళక్రింది భూమి కదలిపోతున్నట్లయింది.

'క్షమించండి, నేను వంచకిని కాను...' అని మరి చెప్పబోయేముందే అతనందుకున్నాడు 'నువ్వు వంచకివికాదూ? మంచి కుటుంబంలోనుండి వచ్చినదానివి ఎంతో బుద్ధిమంతురాలి వనుకున్నాను. ముక్కూ మొహం తెలియని మగవాడితో అబద్ధమైన

హెడ్ ఇవ్వొద్దురా అంటే వినవు!

తిరుగుతూ తిరిగి ఆఖరికి పేరుకూడా మార్చుకున్న నువ్వు వంచకివి కాక యేమిటి? నాతో 'భారతి' అంటూ చెప్పుకున్నావు. మరొకడితో 'మాలతి'గా తిరిగి ఉండవచ్చు. నిన్ను నమ్మేదెలా? ఇందిర ఎలాటిదో నాకు తెలియదా? దానిస్నేహం చేసిన దానివి... పేర్లు మార్చుకో నేర్పినదానివి – నువ్వింక యెంతటిదానవో' అన్నాడు తను దెంపుగా.

నాకు దుఃఖం ఆగలేదు 'మీ పాదం సాక్షిగా చెప్తున్నాను. నేనే పాపమూ యెరగను. నాలో యెలాటి కల్మషంలేదు. ఇందిర రకరకాల తిరుగుళ్లు తిరుగుతుందని నాకు తెలుసు, కాని ఆమెకు యెంత దూరంగా ఉందామన్నా తనే నాతో స్నేహం చేసుకుని నన్నుకూడా తనవెంట తిప్పుకుంది. ఒక స్త్రీలో మీ భార్యలో ఎలాటి పవిత్రత ఉండాలని మీరు కోరుకుంటున్నారో అది నాలో ఉంది. అనుకోకుండా మిమ్మల్ని కలుసుకోవటం తటస్థించింది. ఆ రోజు ముందుగా మీరుకూడా సినిమాకి వస్తున్నట్టు నాకు ఇందిర చెప్పలేదు.

ముందే తెలిసి ఉన్నట్లయితే యెట్టి పరిస్థితుల్లోనూ నేనా సినిమాకి వచ్చేదాన్ని కాదు.

మొదటిసారిగా చూడగానే మీరు నన్నాకర్షించేరు. నాకు తెలిసిన ప్రథమ పురుషులు మీరే. నిజం నన్ను నమ్మండి. మీరుకూడా నాతో ఆ కొద్దిరోజులూ యెంతో సన్నిహితంగా ఉండటంవల్ల మీరు నన్ను ప్రేమించేరని భ్రమపడ్డాను. నాకా

తప్పెవరిది?

త్వరగా మీరు కనపడటం మానివేసేరు. ఇందిరనడిగితే తనకీ తెలియదంది. ఇంకా నేనేం చెయ్యను? తప్పే ధైర్యంలేక యీ పెళ్లికి ఒప్పుకున్నాను. మిమ్మల్ని చూడగానే నా కెంత ఆనందమయిందో మీరు కూడా నన్నుచూసి అలానే సంతోషపడటా గమనుకున్నాను. కాని...కాని మీరిలా...' ఆపైన దుఃఖావేశంతో నా కంఠం పెగలలేదు.

కాని నా దుఃఖం అతని నేమాత్రం కదిలించలేదు. పైగా మరింత కటువుగా అన్నాడు. 'హుఁ, ప్రేమట ప్రేమ! పేర్లు మార్చుకుని పరాయి మగవాడితో షికార్లు కొట్టే నీకు కూడా ప్రేమించటం చేతనవునా?'

అతని మాటలకు నా గుండెలో ముల్లు గుచ్చుకున్నట్లయింది. అయినా తప్పదు, అతను నా భర్త, 'నిజం. దైవసాక్షిగా చెప్తున్నాను. నాకు యింక యెవ్వరూ తెలియరు. మీరు తప్ప యీ లోకంలో అంతా పరపురుషులే నాకు. మిమ్మల్ని తప్ప మరో పురుషుడిని చేసికొన్నట్లయితే పర పురుషుడిని స్పర్శించినట్లే అయ్యేది. కాని నాకా దౌర్భాగ్యం తప్పింది దేవుడు కరుణించేడు. మీరా ఇందిరనే అడగండి నేనెలాటిదాన్నో చెప్తుంది' అన్నాను.


'హుఁ, తోడుదొంగలు మీరిద్దరూ, ఒకరినిగురించి మరొకరిని అడగాలా! ఇది మరీ బాగుంది' అన్నాడు సురేశ్ వెటకారంగా.

అంతే, ఆతరువాత నేనెంత ప్రతిమాలినా నచ్చచెప్పినా లాభంలేక పోయింది. ఆ రాత్రే తలుపులుబాది గొళ్ళెం తీయించేరు. నేను బజారుస్త్రీనని, మా నాన్నా వాళ్ళు మోసంచేసి నన్ను అంటగట్టారని చెప్పి వాళ్ళంతా వెళ్ళిపోయేరు.

అమ్మ మొత్తుకుంది. నాన్న నన్ను చావబాదేడు. మెడ పట్టుకుని గెంటు పినకబోయ్యేడు. బంధువులడ్డువచ్చి నాన్నని ఆపేరు. ఆతరువాత యెవరేంచేసినా లాభం లేక పోయింది.

ఆయన నన్ను వదిలేసేరు. నెలరోజులు తిరక్కుండానే మళ్ళీ పెళ్ళి చేసుకున్నట్లు కూడా తెలిసింది. ఇక నాస్థితి యెలా ఉందో వేరే చెప్పాలా? అమ్మ గుండె ఆగి రెండు నెలల్లోనే చనిపోయింది. నాన్న దిగులుతో మంచమెక్కారు. ఇద్దరు చెల్లెళ్ళు ఒక తమ్ముడు చదువుకుంటున్నారు. వాళ్ళ భారం నామీద పడింది. వాళ్ళకోసం విజయవాడలో ఓ చిన్న ఉద్యోగం చేస్తున్నాను.

మేడమ్! ఇదీ నాకథ. ఇదంతా చదివి మీరు కన్నీరు కారుస్తూ ఉంటారు. నాకు తెలుసు మీరెంత సున్నిత హృదయులో. కాని కన్నీరు కార్చి యేం ప్రయోజనం? చేతులారా నేనే సర్వనాశనం తెచ్చిపెట్టుకున్నాను. సురేశ్ ననవలసిన పనేం లేదిందులో. తను ముక్కూ మొహం తెలియని ఆడవాళ్లతో తిరగగా లేనిది తన భార్య పరపురుషుడి నీడకూడా సోకకుండా ఉండాలని కోరుకోవటం అన్యాయమని మీరు అనవచ్చు. కాని మేడమ్! ఇది భారతదేశం. ఇక్కడ మగవాడికోనీతి, ఆడదానికోనీతి. అందుకు బాధపడటంలేదు నేను. నేను మనసా, వాచా ప్రేమించింది సురేశ్ నొక్కడినే. చివరకు అతనికే భార్యను కూడా అయేను. కాని విధి నామీద యెంతకింత చిన్నచూపు చూడాలి? ఏ కల్మషం లేని నా మనసుని అతను చదవలేక పోయేడెందుచేత? మానసికంగా, శరీరకంగా యెంతో పవిత్రంగా ఉన్న నేను యెందుకిలా బాధపడవలసి వచ్చింది? జీవితాంతం పెళ్ళి కాకపోయినా, మరోరకంగానైనా బాధపడవచ్చు. కాని 'బజారుస్త్రీ'నన్న ముద్రను వేసి వెళ్ళిపోయేడు సురేశ్. ఏ పవిత్రతకోసం సురేశ్ని పెళ్ళాడాలని కోరుకున్నానో; యే పవిత్రతకోసం అతనే నా భర్త కూడా అని తెలియటంతోనే పరవశించిపోయేనో ఆ పవిత్రతే అవహాస్యం పాలవుతుంటే దుః



చేసేది ?

దేవ్వమవారిని? స్వయంకృతమా? విధి విలాసమా? ఏమిటి?

ఏది యేమైనా ఎంతో పవిత్రంగా ఉన్న వ్యక్తి ఒక చిన్న తప్పటడుగు వేసినా భగవంతుడు క్షమించలేడని, అలాటి వారినే పెద్దగా శిక్షిస్తాడని తోస్తోంది నాకు. ఇందిరనే చూడండి, ఏ విషయాన్ని సీరియస్‌గా తీసుకోదు, ఏ మనిషిని గాఢంగా ప్రేమించలేదు. అందుకే ఆమె జీవితంలో ఒడిదుడుకులనేవి ఉండవు. ఆమె నాలా 'పవిత్రత' విషయంలో విషమ పరీక్షల నెదుర్కోనక్కర్లేదు. ఆమె స్వభావం, నడవడి అన్నీ నచ్చిన వాడే కోరి చేసుకుంటాడామెను. ఎటువడీ మడికట్టుకు కూర్చున్న నాలాటివాళ్లే స్వభావానికి కొస్త విరుద్ధంగా ప్రవర్తిస్తే అపనిందల పాలవవలసి వస్తుంది. చిత్రంకదూ?

ఇంక యింతకంటె యేం వ్రాయను మేడమ్! మీరంతా యెంతో గొప్పగా ఊహించుకుని యెంతో ప్రేమించిన సుజాత జీవితం యిలా అయింది. దీనికి యెవరినీ నిందించనవసరంలేదు — ఆఖరికి ఇందిరను కూడా. ఎందుకంటె నన్ను నాశనం చెయ్యాలని, నేను దుఃఖపడాలని ఆమె యెన్నడూ కోరుకోలేదు. కోరుకోదు కూడా. కాని ఆమెకు తెలియకుండానే నా జీవితం ఆమెవలన నాశనం అయింది. దానికి బాధ్యతంతా నామీదే పెట్టుకుంటున్నాను'

ఇంక ఆపేస్తాను. వీలైతే అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తూండండి.

మీ

సుజాత

ఉత్తరం చదవటం అవగానే నా కళ్లు నీళ్లతో నిండిఉన్నయ్.!సుజాతా! నువ్వన్నట్లు జరిగింది. ఇందిర యిప్పుడు చక్కగా తనకి నచ్చినవాడిని, తనని మెచ్చినవాడిని చేసికొని హాయిగా కాపురం చేస్తోంది. ఇంకా వివరంగా చెప్పాలంటే ఆమెది ప్రేమ వివాహం! లవ్ మారేజ్!


ఎంత చిత్రమైనదీ భారతదేశం! ఇక్కడ పవిత్రంగా ఉండే ప్రతి స్త్రీకి పరీక్షలు తప్పవు. అనాదిగా భారత స్త్రీ జాతి యెదుర్కొంటున్న సమస్యే యిది పతివ్రతా మూర్తియైన అనసూయకు శీలపరీక్ష తప్పలేదు. తన శరీరంతో అగ్నిని పవిత్రం చెయ్యగలిగిన సీతాదేవికి అపవాదు తప్పలేదు. కాని అతి హీనాన్యంగా బ్రతుకున్న వేలాది స్త్రీలు సుఖంగా సంతోషంగా జీవితం గడుపుతూనే ఉన్నారు.


ఇందిరలాటి స్త్రీని యే పురుషుడూ శీల పరీక్షను కోరడు. తనకి నచ్చితే వివాహ మాడతాడు. లేదా అలాటి స్త్రీలకు దూరంగా ఉంటాడు. ఎటువచ్చీ సుజాతలాటి నిర్మల హృదయులకే యీ రంపపుకోత! ఏమిటీ విచిత్రం? ఎక్కడుందీ లోపం?


హఠాత్తుగా కరెంటుపోయింది. గదంతా చిమ్మచీకటి. బయట ఫెళఫెళ మనే ఉరుములతో మెరుపులతో వర్షం.

కొంతసేపటికి కరెంటు రావచ్చు రేపటితో యీ వర్షం ఆగిపోవచ్చు. కాని సుజాత హృదయంలో ఆరిపోయిన ఆశాజ్యోతి మరల వెలగదు. కన్నీటి వర్షాన్ని కురిపిస్తున్న ఆమె కళ్లకిక విశ్రాంతి ఉండదు, ఎందుచేత? దీనికి బాధ్యులెవరు?











జరిగిన కథ

కవిరాజ ధన్వంతరి సింహం వరదయ్యగారికి ఇద్దరు కుతుళ్లు ఇద్దరు కొడుకులు. పెద్దపిల్ల కామేశ్వరి. రెండవ పెళ్లివాడైన కేశవమూర్తితో కామేశ్వరి వివాహం అయింది. కామేశ్వరి అభిరుచిని తెలుసుకున్న కేశవమూర్తి ఆమెని నళినితోపాటు చదువుకోవటానికి కాలేజీకి పంపుతాడు. మాధవ నళిని సన్నిహితుడు. అతని అన్న రామనాథానికి కామేశ్వరిని పరిచయం చెయ్యమని నళినిని కోర్తాడు మాధవ. కామేశ్వరి కాలేజీకి రానేస్తుంది. కామేశ్వరి ఏమయిందీ వివరంగా నళిని చెప్పనందుకు మాధవ నొచ్చుకుంటాడు. కామేశ్వరిపై రామనాథం అభిప్రాయం తెలుసుకున్న నళిని పశ్చాత్తాప పడుతుంది. కిళ్లీకొట్టు గవర్రాజు [illegible]తో సంబంధం ఏర్పరచుకుంటాడు. కేశవ నళినిని రామనాథానికిచ్చి పెళ్ళిచెయ్యాలని చూస్తాడు.

10

రామనాథం మాట్లాడలేదు. కారు 'కేశవ' ఇంటిముందు ఆగింది! తెల్లని నైలాన్ బట్టలు ధరించి, నడినెత్తికి ముడిజుట్టి, ముడిపించి ఒక ప్రక్కగా భుజాలమీదకు జారేట్లు అప్పుడప్పుడే విరుస్తూ నవ్వుతూన్న జాజులమాల ధరించిన నళిని కారు ఆగిన చప్పుడు వినగానే వరాండామీదకువచ్చి,

'మను అత్తయ్య వచ్చింది!' అంటూ తండ్రికి చెప్పి,

'హల్లో కమాన్!' అంటూ అన్నదమ్ములిద్దర్నీ ఆహ్వానించింది! కేశవ లోపలికి వెళ్లాడు మాట్లాడుతూ. రామనాథం నళినితో కబుర్లాడుతూ హాలులోనే కూర్చున్నారు! కేశవ తల్లివద్దకు వెళ్లి

'అమ్మా! వసుంధర వచ్చిందా! ఏదీ?' అన్నాడు. సీతమ్మ—

'వచ్చింది! మన కాశీవాళ్ళకి ఏదో సంబంధం వుందట! చూసి రావటానికి అగ్రహారం వైపు వెళ్లింది! రాత్రికి వచ్చేస్తుంది. అతను పెళ్లికొడుకు మన అక్కయ్యకు దగ్గర చుట్టంట! ఇంజనీర్ పాసైనా డట! చదువుకున్న అమ్మాయైతే చేసుకుంటానన్నాడట! పోనీ మనతో చెప్పిపోదమని వచ్చింది! పిచ్చితల్లి! పిల్లలు లేక పోయినా, నీకన్నా పదిమంది పిల్లలు కలుగుతే చాలు అంటుంది!' అంది సీతమ్మ.

'చెల్లెమ్మ ఇంట్లో లేదు!' అన్నమాట వక్కటే విన్పించుకున్నాడు కేశవ!

కేశవ హాలులోనికి వచ్చాడు! నళిని ఏదో సినిమాకు రమ్మని మాధవని బ్రతిమాలుతోంది! మాధవ రానని బేరం వేసుకుంటున్నాడు.

'పోనీ వెళ్ళవోయ్! సరదాగా! మీ అన్నకు వచ్చిన భయమేమీలేదు! అతన్ని జాగ్రత్తగా మీ తండ్రివద్దకు చేర్చే పూచీ నాది!' అన్నాడు కేశవ!

'మాధవ' నళినీ, సినిమాకు వెళ్లిపోయారు! రామనాథం ఒక్కడూ హాలులో కూర్చున్నాడు!

'పైనవుంది కామేశ్వరి! వెళ్ళు! నీ అభిప్రాయం ఆమెకి తెలియచెప్పు!' అన్నాడు కేశవ! రామనాథం కదలలేదు! స్థాణువులా కూర్చున్నాడు! ఇంత 'స్నేహశీలి అయిన పెద్దమనిషికి తాను ఎలాంటి ఉపకారం చేయబూనుతున్నాడు?' రామనాథం కళ్ళు చెమర్చాయి!

'వెళ్ళవోయి! పెళ్లికూతురికుండాల్సిన సిగ్గు నీవు చూపిస్తున్నావేమిటి?' అన్నాడు కేశవ!

అప్పటికీ రామనాథం కదలక పోవటం చూసి,

'ఆలస్యం అమృతం విషం! పద! నేనూ వస్తాను!' అంటూ లేచాడు కేశవ! ఇద్దరూ పైకి వెళ్లారు! కామేశ్వరి మంచంమీద బోర్లగిలాపడి వుండి తలగడలో ముఖం దూర్చుకున్నది.

'కామేశ్వరీ! ఎటూకానివేళ నిద్ర పోతున్నావా?' అన్నాడు కేశవ!

కేశవ పలకరింపుకి మంచంమీదనుంచి లేచి నించుంది కామేశ్వరి. ఆమె కళ్ళు ఎర్రగా ఉబ్బివున్నాయి!

'కామేశ్వరీ! నీతో మాట్లాడాలని రామనాథం వొచ్చాడు! నేను నిన్న నీకు చెప్పిన విషయాలన్నీ జ్ఞాపకం పెట్టుకో! జాగ్రత్తగావిను!' అని చెప్పి వరాండా లోనికి వచ్చి మేడమెట్లవద్ద నించున్నాడు! కేశవకి అకస్మాత్తుగా తానేదో కానిపని చేస్తున్నట్లు యోచన కలిగింది! రామనాథానికి కామేశ్వరి ఏమి జవాబు చెప్తుందో వినాలనిపించింది! ఎటూ కామేశ్వరికి నచ్చినవాడితో వివాహం చేయాలని తను అనుకుంటున్నాడు! కామేశ్వరి చెప్పే జవాబు వినాలని తనకెందుకీ తాపత్రయం! కామేశ్వరి తన్నే కోరాలనుకోవటం ఇంత వయస్సులోకూడా తనకి బుద్ధి చాంచల్యం వదలలేదనటానికి తార్కాణం! ఇప్పటి వయస్సులో కామేశ్వరిలాంటి చిన్నపిల్లతో, యవ్వనవతితో సంసారం చేయబూనటం హాస్యాస్పదంగా వుంటుంది కూడా! ఇల్లా తనలో తాను మల్లగుల్లాలు పడుతూ మేడమెట్లమీదనే స్థాణువులా నిలబడ్డాడు!

రామనాథం కూడా కామేశ్వరివద్ద అల్లా స్థాణువులా నిలబడ్డాడు!

'ఎందుకు వచ్చారు రామనాథంగారూ?' అంది కామేశ్వరి. ఆమె కంఠం రూక్షంగా వుంది!

రామనాథం ఏమీ మాట్లాడలేకపోయాడు!

'ఎందుకు వచ్చారు ఇక్కడికి! నాతో ఒంటిగా మాట్లాడటానికి అవకాశం మీకెందుకు?' అంది. ఆమె స్వరంలో రోదన వినబడుతూంది.

'కామేశ్వరీ! ఏడాది క్రితం నిన్ను పెళ్ళిచూపులుగా చూశాను. అప్పుడు నీతో మాట్లాడటానికి నాకు కాని, నాతో మాట్లాడటానికి నీకు కాని అప్పుడు అవసరం అవకాశం లేవు! ఇప్పుడు 'శేఖర్' గారి ఔదార్యంవల్ల మనకీ అవకాశం కలిగింది! నిజానికి కామేశ్వరీ! ఆరోజు నిన్ను చూశాను. నీవు నాకు చాలా నచ్చావు! అదే మా వాళ్ళతో చెప్పాను! కాని భగవంతుని దయ వేరుగా వుంది. వాళ్ళకి కట్నం నచ్చలేదు! నేను నా మనో నిర్ణయం నిర్లజ్జగా మా వాళ్ళముందు ప్రకటించేలోగానే నీ వివాహ నిర్ణయం మా వాళ్ళకి అందింది! ఇంక నాలో నేనే కుమిలిపోయేను! తర్వాత కూడా మావాళ్ళ ఒత్తిడివల్ల అనేకమంది అమ్మాయిలను చూశాము! కాని ఏ అమ్మాయిని చూసినా, చూడబోయినా నా మనోనేత్రం ముందు నీ మూర్తే సాక్షాత్కరించేది! నీవు వివాహితవై సుఖసంసారం సాగిస్తున్నా కూడా నాకు నీమీద ధ్యాస పోయింది కాదు! కాలేజీలోనే చదువుతున్నావని నీకు పెళ్ళికాలేదని మాధవ చెప్పాడు! నాలో చితికిపోయిన ఆశలు చిగురించాయి! నాలో మొగ్గ తొడిగాయి కొత్త కోరికలు! కామేశ్వరీ! శేఖర్‌గారికి నా జీవితం అంతా ఋణపడి వుంటాను! నాకు అలభ్యమనుకుని ఆశ వదులుకున్న జీవితానందాన్ని తిరిగి ప్రసాదించారు! శేఖర్‌గారి హృదయ వైశాల్యాన్ని నేను గుర్తించాను! ఆయన మహామనీషి!' ఇంకా ఇలాగే శేఖర్ గురించిన స్తుతితో రామనాథం చెప్పుకపోతున్నాడు. మేడమెట్లమీద శేఖర్ శరీరం నిస్సత్తువతో వింటున్నట్టు వణికి పోతోంది! తన్ని అతిగా స్తుతిస్తున్నాడు రామనాథం! ఈ స్తుతి సాంతం వినలేనా తాను ప్రతిఘటించడానికి, అక్క



మూడుముళ్లూ

సాక్షిగా మూడుముళ్లూ వేసిన భార్యని వొదులుకోవటం? ఛీ ఛీ! తానెంత తప్పు పని చేసాడు? వయస్సు ముదురుతోన్న కొద్దీ తనకి సిగ్గుపట్టటం లేదు కదా? అనవసరంగా లేనిపోని చికాకులు తెచ్చి పెట్టుకున్నాడు! తన సంసారం హాయిగా సాగిపోయేదానికి ఈ తిప్పలు తెచ్చి పెట్టుకున్నాడు! సంసారం కోసరమే కదా! తనతల్లి తనచెల్లి తనసంసారం తిరిగి పునరుద్ధరించబడాలనే కదా— తనచేత విల్లు కట్టుకుని పోరిపోరి తన్ని మళ్లీ పెళ్లి చేసుకుందుకు పట్టించారు? తనకే చితికి పోయిన ప్రేమల్ని పునరుద్ధరించ చేయాలనే పాడుబుద్ధి ఎందుకు పుట్టింది? ఛ ఛ! ఎంత తప్పుపని చేసాడు?

'అయ్యో రామనాథంగారూ! మీకు నేనేం అపకారం చేసాను? నా సంసారంలో చిచ్చురేపెట్టటానికి మీకెందుకీ పాడుబుద్ధి పుట్టింది! పెళ్లిచూపులకు వచ్చినప్పుడు మీ ముఖం చూసిన గుర్తు కూడా నాకు లేదు! పెళ్లికానప్పుడు ఎందరో సంబంధాలవాళ్లు వస్తారు పోతారు! ఒకళ్లు కొకళ్లు వస్తూనే కదా! మూడుముళ్లూ పడేది! నాకు పెళ్లికాని రోజుల్లో మీలాంటి యువకులకి ఒకళ్లకీ నామీద జాలిలేదు! అప్పుడు మీకు నన్ను నా పేదరికాన్నించి ఉద్ధరించాలనే యోచనే కలగలేదు! మీకు నిర్లక్ష్యంగా కట్నం కోసరం తిరస్కరించిన ఒక పేద ఇంటి పిల్ల నేడు ఒక ఉత్తమ మానవుని భార్యగా గౌరవనీయమైన స్థానం పొందటం చూసి మీలో ఈసు ప్రారంభమైంది! నా స్థానం శిథిలం చేయటం కోసం ఈరోజు మీకు ప్రేమ పాశాలు జ్ఞాపకం వచ్చాయి! మీ మాటలువింటే వారు ఏమనుకుంటారు? మా అత్తగారికీ వదినమ్మకీ ఏం జవాబులు చెప్పుకుంటాను? నా పరిస్థితికి వాళ్లు, మీరు ఏమిచెప్పినా నమ్మతారు! నేనేం చేయను! ఎందుకు నామీద మీకింత కక్ష!' చప్పున కామేశ్వరి దోసిట్లో ముఖం దాచుకుని వలవలా ఏడ్చేసింది!

రామనాథం నిర్ఘాంతపోయేడు! కేశవకి ఆహ్లాదంతో శరీరం పులకరించి పోయింది! కామేశ్వరి మంచిపిల్ల! ఆ పిల్లని చెంపలనిండా ముద్దులతో నింపి గాఢంగా తనలోనికి అదుముకోవాలన్న గాఢకాంక్ష అతనిలో బలంగా పాదుకు పోయింది! కేశవ ఇప్పుడు రెండో పెళ్లి చేసుకున్నందుకు కుమిలిపోతూన్న మధ్య వయస్కుడు కాడు! నూతన తేజంతో చిప్పిల్లుతున్న కొత్త పెళ్లికొడుకైనాడు!

రామనాథంకి, కామేశ్వరి ఏడుస్తోంటే దగ్గరకు తీసుకుని అనునయించాలన్న కోర్కె కలిగింది! కాని కామేశ్వరి తన్ని తీవ్రభాషణాలతో గాయపరిచింది! ఆమెకి తనమీద ప్రేమకాని అభిమానం కాని లేవు! కేశవకూడా ఆమె మనస్సు ఏమిటో తెలుసుకోకుండా తన్ని ఈ సంభాషణకి ప్రేరేపించాడు! బహుశా అతనికి కామేశ్వరిని భార్యగా చూడటం ఇష్టం వుండి వుండదు! అందుకని తన్ని ఇందులోకి తోసాడు! తను అనవసరంగా ఆమె దృష్టిలో దోషిగా పరిగణింపబడ్డాడు! తను జీవితాంతం ఆరాధించుకుంటూన్న యువతి దృష్టిలో తనబుద్ధి వక్రబుద్ధిగా నిరూపించబడింది! ఇంత నాటకం జరిగాక ఇంక ఏమిచెప్పి ఆమె దుఃఖం శాంత పర్చకలడు? భగవంతుడా! మొదటి సారిగా రామనాథానికి ప్రేమ, నివేదన, తిరస్కృతి, అవమానం, ఆవేదనా తెలిసి వొచ్చాయి!

'కామేశ్వరిగారూ మన్నించండి! చిన్నప్పుడే తల్లి తండ్రులను కోల్పోయిన దౌర్భాగ్యుణ్ణి! సహజమైన మమతాను రాగాలకు, దూరమైనవాణ్ణి! తాతయ్యగారి చలవ వల్ల పెరిగి పెద్దవాణ్ణి అయ్యాను! నాకు మీమీద ఏమీ ఈసు లేదు! మీరు నావారు అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాను! దైవము అనుకూలించలేదు! అవకాశము ప్రేళ్లసందు నించి జారిపోయింది! కేశవగారిచ్చిన, ఈ అవకాశము వృథా పుచ్చుకోకూడదనే వొచ్చాను! మీ మనసు నాకు తెలిసింది! మీరు కలకాలం సౌభాగ్యవతిగా, సుఖ సంసారం చేయాలని, మిమ్మల్ని తొలి చూపుల్లోనే ప్రేమించిన మనిషిగా, ఇప్పుడు సోదరుడుగా భగవంతుని ప్రార్థిస్తున్నాను! మీరు కంటతడి పెట్టకండి! ఇకముందు కన్నుల నీరు నించేందుకవసరం రాకుండా

మీ జీవితం జరగాలని కోరుకుంటున్నాను'
రామనాథం దీనంగా, వేడికోలుగా అన్నాడు!

'మన్నించండి! అవి ఎంత తేలిగ్గా అన్నారు ఆమాట! రామనాథంగారూ మిమ్మల్ని నేను మన్నించినంత తేలిగ్గా నన్ను మన్నించేవాళ్ళుండద్దూ! సరే! వెళ్ళండి! నా తిప్పలు నేను పడతాను! ఇంకముందు మటుకు ఇల్లాంటి ప్రేమ కబుర్లు చెప్పక లక్షణమైన అమ్మాయిని పెళ్ళిచేసుకోండి!' రూక్షంగా కఠినంగా అంది కామేశ్వరి. రామనాథం తల వొంచుకుని ఇవతలకు వొచ్చాడు. వికసితమైన ముఖంతో కేశవ కనవడ్డాడు! ఇద్దరూ మౌనంగా మేడ దిగారు! ఒకళ్ల మనోగతాలు ఒకళ్ళు అర్థం చేసుకున్న స్నేహితులు వాళ్ళు ఇద్దరూ!

* * *

అనుకోకుండా వచ్చిన 'తల్లి'ని చూసి ఆశ్చర్యపోయింది కామేశ్వరి.

'వచ్చే నెలలో నేనే వద్దామనుకుంటున్నాను! అంతా కులాసాయేనా?' అంది. కూతురు మాటకి జగదాంబ—

'అంతా కులాసాయే తల్లీ! నిన్ను చూడాలనిపించింది, వచ్చేశాను!' అంది.

సీతమ్మ, వసుంధర వృద్ధిటంపించి కాబోలు, కూతురికి జగదాంబ పెట్టతేని పారె చీరలుగురించి మాట్లాడలేదు! అందరూ సంతోషంగా కబుర్లు చెప్పకుంటూ భోజనాలు చేసారు. నళినికూడా ఇవ్వాళ ఇంటిపట్టునే వుంది!

'ఇవ్వాళ మా ఇల్లు పెళ్ళివారిల్లులా వుంది!'అంది సీతమ్మ. ఆమెకి ఇంటినిండా జనం వుండాలని, అందరికీ మృష్టాన్నభోజనం తను వండిపెట్టాలనీ వుంటుంది!

'నళినికి పెళ్ళిసంబంధం కుదిరితే పెళ్ళివారిల్లే అవుతుంది!' వసుంధర అంది.

'ఏదన్నా సంబంధం చూస్తున్నారా?' అంది జగదాంబ!

'చూసేము అత్తగారూ! ఈవూళ్ళోనే ఒక సంబంధం చూసేం! మా ఆడపడుచు తోటికోడలి పుట్టింటివాళ్ళకి ఏదో సంబంధంట! పెళ్లికొడుకు ఇంజనీరింగ్ కోర్సు ప్యాసైనాడు, విదేశాలకు కూడా వెళ్ళుతాడు!' అంది వసుంధర.

[illegible]
మా రెండో అమ్మాయికూడా ఏదయినా సంబంధం చూసిపెడుదూ! నీకు పుణ్యముంటుంది!' అంది జగదాంబ.

వసుంధర నవ్వింది. 'నాకు తెలుసున్నంతలో ఏమీ లేవు అత్తా! అయినా మనస్సులో మీ భద్రమ్మని తల్చుకుంటూనే ప్రయత్నిస్తాము లెండి!' అంది. కామేశ్వరి వెంపు కుతూహలంగా చూసింది నళిని. ఈ మధ్య కామేశ్వరి చాలా సరదాగా, చలాకీగా వుంటోంది! రెండు మూడు సార్లు కేశవతో కలిసి, సినిమాలకుకూడా వెళ్ళింది! కేశవ, కామేశ్వరితో సినిమాకు వెళ్ళటం, నళినికి వినగింపు కలిగించింది! సీతమ్మ సంతోషించింది. 'ఏదో వున్న ఒక్క కొడుకూ, నాలుగు కాలాలపాటు భార్యతో సుఖంగా వుండటం, పిల్లా పాపలతో కల కళ్ళాడుతోంటమే కదా నాక్కావల్సింది?' అనుకుని మురిసిపోయింది. కేశవ కూడా కామేశ్వరిపట్ల చాలా ఉదారంగా ప్రవర్తిస్తున్నాడు! రాజేశ్వరితో అతను ఎక్కడికన్నా సరదాగా షికార్లు వెళ్ళాలన్నా, రాజేశ్వరికి తన మహిళా సభలూ, సాహిత్య సమావేశాలకే టైం సరిపోయేది కాదు. ఇంక భర్తతో కులాసాగా గడపటానికి ఆమెకి టైం ఎక్కడ వుంటుంది? కామేశ్వరికి, కేశవ సరదాలు తప్ప, ఆమెకేమీ ప్రత్యేకమైన సరదాలు వుండేవి కావు!

[illegible]
కేశవ!

'మీ ఇష్టం!' అనేది కామేశ్వరి.

'[illegible]' అనేవాడు.

'మీ ఇష్టం!' అనేది.

'ఇంట్లో డాబా మీద కుర్చీలు వేసుకుని కూర్చుందామా?'

'మీ ఇష్టం!'


'ఇంక అన్నీ నా ఇష్టమేనా కామేశ్వరీ! నీకేమీ ఇష్టాలంటూ లేవా?' అనేవాడు కేశవ!

'ఒకవేళ నీకేమన్నా సరదాలున్నా వ్యక్తపరుస్తే బాగుండును అని విడియు పడుతున్నావా కామేశ్వరీ!'

'నాకు చిన్నప్పట్నించీ ఒకళ్ళు చెప్పినట్లు వినటమే అలవాటు అయ్యిందిలే' అనేది కామేశ్వరి!

'అయితే సిగజుట్టుకొని సిగముట్టు బాజాల చేండు అమర్చుకొని, తెల్లని చీర, తెల్లని జాకెట్టూ ధరించు కామేశ్వరీ! నా బంగారు కూచమ్మవి! నా మాట ఆజ్ఞగా పాలించేది. కామేశ్వరం నవ్వేక—

'నువ్వు నా ప్రక్కన వున్నప్పుడు సిగ జుట్టుకుని వుంటేనే బాగుంది కామేశ్వరీ! నీవు నా వయసుకి తగినదానిలా వుండాలంటే, నీవు సిగ ముట్టుకుంటేనే సరిపోతుంది! జారుజడ వేసుకుంటే కొత్తగా చిన్నపిల్లలా వుంటావు! నేను



అల్లాంటప్పుడు నీకు తాతయ్యలా వుంటాను! అప్పుడు మనిద్దర్నీ చూసిన వాళ్లందరూ నిన్ను చూసి జాలిపొందుతారు! పాపం! ముసలాడు అమాయకురాలైన చిన్నపిల్లని వలలో వేసుకున్నాడు అంటారు!' అన్నాడు కేశవ.

'అల్లా ఏం అనుకోరు! ఇంత పల్లని పిల్ల, ఇంత అనాకారి నాగమ్మా, కారూ పాడూ వున్న ఇంత వచ్చటి పసిమి ఛాయ గల పెద్దమనిషిని ఎల్లా లొంగదీసుకుందో పాపం! ఆయన మంచి విద్యావేత్త! ఈ పొడుపిల్ల వలలో పడిపోయేరు!' అనుకుంటారు' అనేది కామేశ్వరి!

'అబ్బో నీకు మాటలు వచ్చునే రానేమో అనుకున్నాను!' అనేవాడు కేశవ.

'వళిని'కి తండ్రి పతనమైపోయాడనే జాడ పట్టుకుంది! చిన్నవయస్సువాళ్లల్లా ఈ వయసులో ఈ సొగసుకత్తెని వెంట వేసుకుని ఈ వూళ్లో షికార్లు తిరగట మేమిటి? పెళ్లి చేసుకోవటమే చాలు భగవంతుడా! అని తాను సిగ్గుపడుతూంటే, దాన్ని వెంటేసుకుని తిరగటం కూడా ఎందుకు? తన్ని చంపటానికి కాకపోతే!' అని విసుక్కునేది.

మధ్యాహ్నం కూతురు వంటిగా వున్న సమయంలో అంది జగదాంబ!

'సుభద్ర ఏంచేసిందో తెలుసా నీకు!'

'ఏం చేసింది?' బహాశా మళ్లీ చదువు కుంటానని పేచీ పెట్టి వుంటుందని పూహించింది.

'ఏం చెప్పనూ! నీకు నా పోటితో చెప్పలేకుండా వున్నాను తల్లీ! అన్నాళ్ల పెళ్లికాకుండా ఇంట్లో వున్నావు! ఎప్పుడన్నా ఇల్లాంటి నీచపు బుద్ధులు నీకు పుట్టాయా? అందుకనే భార్యా రూపవతీ శత్రుః అని పెద్దవాళ్లు అన్నారు! దాని అందం అడుక్కుతినా! ఎంత అప్రతిష్ఠ పని చేసింది?' అంటూ ఒక దండకం చదివింది. తల్లి ఇంత దండకం చదివినా కామేశ్వరి కేమీ అర్థంకాలేదు!

'ఇంతకీ చెల్లి ఏంచేసిందే!' అంది.

'చెల్లి! ఆ కులపాతకప్పనుగ, నీకు చెల్లెమిటే! కన్నదాన్ని నాకే దానిమాట తల్చుకుంటే ఏవగింపు కలుగుతోంది! నీ కాలిగోరుకి కూడా అది సరికాదు! దాన్ని నీవు చెల్లి అనకు!' అంది కంటగింపుగా జగదాంబ.


కామేశ్వరికి కళ్లు గిర్రుమని తిరిగి నట్లయినాయి! కన్నతల్లిచేత కూడా ఈసడించబడుతూన్నంత పాతకం తన అందాలబొమ్మ సుభద్ర, చిన్నారి చెల్లి ఏం చేసింది!

'అసలు సంగతి చెప్పమ్మా!' దీనంగా అంది. కామేశ్వరి!

'ఏం చెప్పకోనూ! ఈమధ్యల్లా అది వీధిగదిలో చదువుకుంటూ వుంటానంటూ మకాం వేసింది! పాపిలే గది తాళీయే గదా చదువుకుంటుంది కాబోల్ను అని పూరుకున్నాము! మరి ఎవర్ని రప్పించుకుందో నాకు మటుకు తెలీదు! ఇప్పుడు మూడోనెల వచ్చేసింది! నాకు తెలీకుండా ఏవేవో మందులు మింగేది కాబోల్ను! ఉప్పెనగా జ్వరమూ అదీ ముంచుకు వచ్చేసేది! హాస్పటల్‌కి అది వద్దంటున్నా వినకుండా బలవంతంగా ఈడ్చుక వెళ్లితే తేలింది అసలు సంగతి! ఆ వెధవ ఎవడో చెప్పవే దరిద్రపు ముండా! అంటే ఏడుస్తుంది తప్ప చెప్పలేదు! ఇంకేం చేస్తాము! కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది అనుకొని ఇంట్లోనే ఏవేవో మందులు పోసాను! ఎన్ని మందులు వేసినా, ఆ ముష్టిపిండం రాలటంలేదు! గట్టి మందులు పోస్తే అదే ఛస్తుందేమో అని భయం! నాటుమందులకి లొంగటం లేదు! పెళ్లి ఏదన్నా కుదురుతుందేమో అంటే ఒక్కళ్లా దిగిరావటంలేదు! ఏం చేయాల్లో తోచి చావటంలేదు! చక్కగా వుంటుంది! ఏ పెద్ద ఉద్యోగస్థుడో కళ్ల కద్దుకుని, పెళ్లాడతాడని ఆశపడ్డాను! నా ఆడపిల్లలకు సిరీ సంపదలకు లోటు వుండదని మురిసిపోయేను కామస్తా! నా కడుపులో చిచ్చు పెట్టటానికి ఇల్లాంటి పాపిష్ఠిపని చేసింది! దరిద్రపు పీనుగ!' అంటూ జగదాంబ కళ్లమ్మట నీళ్లు పెట్టుకుంది!

కామేశ్వరికి, సుభద్ర మీద జాలివేసింది! అంతులేని కోరికలతో అసహాయస్థితిలో వున్న బాలికలు ఇల్లాంటి ఆవేశాలకు ఇట్టే లొంగిపోతారు! చిన్నారి సుభద్ర ఈనాడు తల్లి కాబోతూంది! అయినా తన కన్నతల్లి కారుణ్యానికి నోచుకోలేదు! అదే మామూలుగా పెళ్లి అయి, ఆ పరిస్థితికి వస్తే, ఎన్ని వేడుకలు జరిపించేవారు? ఇరువర్గాల వారూ, ఎంత ఆత్మీయత ప్రదర్శించే వారు? సృష్టిలో ఒక ప్రాణి ఆగమనాన్ని ఇంత ఆనందంగా తిలకిస్తారు! ఒక ప్రాణి నిర్గమనాన్ని అనంత వేదనగా పరిగణిస్తారు! సుభద్ర తల్లిగా ఎందుకు వుండకూడదు? తండ్రి ఎవరో తెలీని ఆ శిశువు ఎందుకు పెరగకూడదు? సుభద్ర మనస్సు ఎంతగా తల్లడిల్లిపోతూందో! పిచ్చి పిల్ల! ఏకాకి అయిపోయిన తన అందాల చెల్లికి ఈ విపత్తు ఎల్లా గడుస్తుంది?

'అమ్మా! సుభద్రని మవ్వుకూడా ఈసడించుకుంటే ఎల్లా బతుకుతుంది! ఏదో చిన్నతనంలో తెలియక కాలు జారింది. మవ్వు దాన్ని క్షమించాలి! అవ



కాశాలు రాక కాపి, కన్నెవయసులో అందరికీ కోరికలు కలుగుతాయి! అవకాశాన్ని వినియోగించుకోవటానికి భయపడేవారూ, అవకాశాలు వారివద్దకు రానివారూ, పెద్ద నీతిమంతుల్లా కబుర్లు చెప్పతారు! ఇంక బాగా డబ్బున్న పెద్దమనుషులు కూడా నీతికి అంత ప్రాధాన్యత ఇయ్యనే ఇయ్యరు! ఇదీ అని నిర్వచించలేని నీతికి కట్టుబడి కన్నకూతుర్ని తూలనాడటం అవివేకం! అమ్మా! భద్రని ఏమీ అనకు! దాని కింక ఏమందులూ వేయకు! దాన్ని క్షేమంగా ప్రసవం చేయించాల్సిన బాధ్యత నీదే! దాన్ని ఇరుకు పెట్టావంటే, ఏదో అఘాయిత్యం చేసుకుంటుంది!' అంది కామేశ్వరి!

జగదాంబ ఆలోచించింది. నిజమే! కామేశ్వరి అబద్ధం ఏమీ చెప్పలేదు! సుభద్రని తాను ఎందుకు దూషించాలి? కన్నెవయస్సులో కోరికలు ఉరకలు వేస్తూంటే ప్రేమించానంటూ, అవసరాలు తీర్చుకోజూచే యువకులకు శరీరాల్ని అర్పించుతారు! తనుమటుకు చిన్నప్పుడు పెళ్లికాని రోజుల్లో, ప్రక్కవాటాలో అద్దెకుంటూన్న నాగరాజుకి వశం కాలేదూ! భార్యని పురిటికి పంపిన ఆ అర్నెల్లూ, నాగరాజు తను అడిగినవన్నీ పరికిణీలూ, వోణీలూ, అన్నీ కొనిపెట్టి తన అవసరం తనతో తీర్చుకున్నాడు! అది వ్యభిచారము అవుతోందా!

అదొక సరదా అప్పుడు! అది నీతో మంచో చెడ్డో ఏమీ తెలీదు! ఆర్నెల్లు ఆనందంతో అనుభవించినా, సుభద్రకి కలిగిన చిక్కు తనకి కలగలేదు! కలిగితే, ఏమయ్యేది? అమ్మా నాన్న ఇంటిలోంచి తోసేసేవారు! తనకా చదువూ చట్టుబండలూ లేవు! ఎల్లా బ్రతికేది! క్రిష్ణా కాలువలో పడి చచ్చును తనయితే! ఈ సంసారం, పిల్లలూ, ఇల్లూ వాకిలీ, భర్తా, ప్రేమా, ఇవిఅన్నీ తన ఆ ఒక్క అవివేకపు పనివల్ల తనకి దక్కకుండా పోవాల్సినవే! నాగరాజుమటుకు తనని పెళ్లాడతానని అన్నాడా! అప్పటికే ముగ్గురు పిల్లల తండ్రి! భార్యని నాలుగోపురిటికి పంపించిన భర్త! తనని ఎల్లా పెళ్లాడతాడు? తనకా ఆలోచనే కలిగేది కాదు! నాగరాజు భార్య శంకరి కూడా తనకి బాగా చనువుగా వుండేది. రాత్రిళ్లు నాగరాజు ఉద్యోగరీత్యా కాంపులు వెళ్లి రాకపోతే, శంకరి, జగదాంబని తమవాటాలో సాయం పడుకోమనేది! పిల్లలు రాత్రిళ్లు లేచి, పాలకో నీళ్లకో ఏడ్చేవాళ్లు! ఆ పిల్లల్ని తను సముదాయిస్తూంటే శంకరిలేచి పాలుకలిపి తెచ్చేది. నాగరాజు కాంపుల్నించి వస్తూ, పూలూ, పాలకోవా మైసూరుపాక్ మొదలయిన స్వీట్సూ తెచ్చేవాడు. వాటిలో తనకి భాగం పెట్టేది శంకరి! వాళ్లగదిలో పెద్ద పందిరపట్టెమంచం వుండేది! నాగరాజు ఇంట్లోవుంటే ఎప్పుడూ దానిమీదపడి దొర్లుతూనే వుండేవాడు! శంకరి పురిటికి వెళ్లినప్పుడు, మిట్టమధ్యాహ్నం తమ ఇంట్లో అందరూ నిద్రపోతూండగా, తను మెల్లగా లేచి ప్రక్కవాటాలోనికి జారుకునేది! నాగరాజు తీపి సామాన్లు ఏవేవో తెచ్చేవాడు! మళ్లీ మాట్లాడకుండా తను పందిరి మంచంకేసి వెళ్లిపోయేది! నాగరాజు ఇప్పుడెక్కడున్నాడో! అప్పుడు తనకి భలే సరదాగా వుండేది!'

వయసులోవున్న పెళ్లికాని పిల్లలు కనపడితే, పెళ్లయి సంసారం చేసుకుంటూన్న పురుషులుకూడా అవకాశాలుంటే అనుభవించటానికి సిద్ధమవుతారు! అదొక సరదా వాళ్లకి! దానివల్ల కలిసివచ్చేదేమీ లేకపోయినా, ఆ సరదాలుమటుకు స్త్రీ పురుషులకి తీరవేమో!

జగదాంబ కనులమ్మట అవిరళంగా నీరు ప్రవించటాన్ని చూసిన, కామేశ్వరి.


'పూరుకో అమ్మా! పూరుకో! నీవు బాధపడకు! నా అత్తగారూ వాళ్లూ ఏమన్నా అనుకుంటారు. పైకి నవ్వుతూ సరదాగా వుండు!' అంది. అంటూనే తన చీరచెంగుతో తల్లి కళ్లని ఒత్తింది. జగదాంబ కూతురి రెండుచేతులూ పుచ్చుకుని,

'నా తల్లీ! నీకు మేము అన్యాయం చేసినా నీకుమటుకు మేమంటే గౌరవము పోలేదు! నిన్ను కన్నందుకు గర్విస్తున్నాను. తల్లీ!' అంది!

'నాకేం అన్యాయము చేయలేదులేఅమ్మా! గతమంతా తవ్వకొని బాధపడకు!' అంది కామేశ్వరి!

నళినికి ఇంట్లో ఏమీ తోచటంలేదు! పరీక్షలు అయిపోయాయి! ఇంట్లో మేనత్త, కామేశ్వరి తల్లీ వాళ్లంతా వుండటంవల్ల చిరాకుగా ఇబ్బందిగా వుంటోంది! ఆ మధ్య నళినికి పెళ్లివారు వొచ్చారు! వసుంధర మాట్లాడిన సంబంధమే అది! ఆ అబ్బాయి చాలా బాగానే వున్నాడు! కాని నళిని కెందుకో నచ్చలేదు! పెళ్లిచూపులు చాలా మామూలుగా జరిగాయి! పెళ్లికొడుకూ తండ్రీ వొచ్చారు! నళినిచేత వసుంధర కాఫీలు తెప్పించింది. కాఫీ కప్పులున్న ట్రేతెచ్చి టేబులుమీద పెట్టింది నళిని! కేశవ పెళ్లికొడుక్కి, పెళ్లికొడుకు తండ్రికీ, కాఫీలు ఇచ్చాడు!

'ఈ అమ్మాయే నా కోడలు! రావుగారూ!' అంటూ, వసుంధర సంభాషణ ప్రారంభించింది.



మహాడుమహాళ్ళా

'అల్లాగా! బాగుంది! ఏంచదువుతున్నావమ్మా!' అన్నాడు రావు.

'బి. ఎ. ఫైనల్ పరీక్షలు వ్రాసాను!' అంది నళిని. కేశవ ఖాళీగావున్న కుర్చీ చూపి,

'కూర్చో నళినీ'! అన్నాడు. నళిని కూర్చోబోతూంటే, పెళ్లికొడుకు నరసింహమూర్తి, నళినికేసిచూసాడు! అందంగా, చలాకీగా హుషారుగావున్ననళిని, మూర్తిని ఆకర్షించలేదు. అతను బి. ఇ ఆనర్సుతో ప్యాసయ్యాడు! విదేశాల్లో ఇంకా చదువుకుందుకు వెళ్లబోతున్నాడు! కాని నళిని స్టయిల్ అతనికి నచ్చలేదు. నళిని జుట్టంతా వదులుగా దువ్వుకుంది. జుట్టు సగంలో రెండు పెద్ద ముత్యాలు పొదిగిన రింగుపెట్టి, ఆ జుట్టంతా భుజంమీంచి ముందుకు వేసుకుంది! రెండు కనుబొమ్మల మధ్యా ఆవగింజంత బొట్టు పెట్టింది. తెల్లని టెరిలీన్ చీర, తెల్లని రుబీ వాయిల్ స్లీవ్‌లెస్‌బ్లవుజూ వేసుకుంది. సన్నని మంచి ముత్యాలహారం రెండు వరసలూ పొడుగ్గా వుండేట్లు వేసుకుంది!

మూర్తికి ఆమె వేషధారణ నచ్చలేదు. మూర్తి సన్నని బంగారపు'రంగు' జలతారు అంచువున్న సేలం అంచు పంచె ధరించి. సన్నని గ్లాస్కో లాల్చీవేసుకున్నాడు! గోల్డు ఫ్రేమ్ కళ్లద్దాలు ధరించిన మూర్తి వేషధారణ నళినికీ నచ్చలేదు. నిర్భయంగా, నిర్లజ్జగా చూస్తున్న నళిని చూపులని మూర్తి ఎదుర్కోలేక తల వంచుకున్నాడు! రావు కాస్సేపు నళినితో ఆమె అభిరుచులగురించి బి.ఏ. లో ఆమె చదివిన సబ్జక్ట్సుగురించి మాట్లాడేడు.

'వెళ్లివస్తాం బావగారూ! మీకు వీలున్నప్పుడు అటు వకసారిరండి!' అని వెళ్లిపోవటానికి లేచేసారు. కేశవ,

'నాకు ఇల్లాంటివిషయాలు మాట్లాడటం అట్టే చేతకాదు! మీ అభిప్రాయాన్ని ప్లెయిన్‌గా చెప్పండి!' అన్నాడు వినయంగా.

'అప్పే దానిదేముంది? ఇంటికి వెళ్లగానే అబ్బాయిని కనుక్కుంటాను! మీరు రేపొకసారి మాఇంటికి రండి!' అన్నాడు రావు. వెళ్తుతూ, దారిలో

'ఏరా! అమ్మాయి బాగానేవుందికదురా పైగా చదువుకుందికూడాను?' అన్నాడు.

'నాకంత నచ్చలేదు! నాన్నా!' అన్నాడు మూర్తి.

'ఏంచేత? బి. ఎ. ప్యాసవబోతోంది! తండ్రికి వక్కర్తే కూతురు! బోలెడుఆస్తి వుంది! నీవా విదేశాలకు వెళ్ళటానికి ఉబలాటపడుతున్నావు! నీకు ఆర్థికసాయం కావాల్సి వొచ్చినా వెనక్కుదీయరు వాళ్లు! డబ్బుకోసం మనం ఆడగక్కర్లేదు నేరే!' అన్నాడు రావు.

'సర్లెండి! ఆపిల్ల వేషభాషలు నాకు నచ్చలేదు. ఇంతకంటే బెస్టుమాచ్ దొరక్కపోతే చూద్దాం!' అన్నాడు మూర్తి. ఇంటికి వెళ్లాక, భార్యతో చెప్పాడు రావు. ఈ సంబంధం చూసినసంగతి!

'వసుంధర మేనకోడలా! అయితే ఫరవాలేదు! పిల్ల చురుకుగానే వుంటుందట! మన ప్రక్కింటి తయారుతోచదూతూంది. ఒకటి రెండుసార్లు చూసిన జ్ఞాపకం కూడాను! కాని ఆ లెక్చరరుగారు ఈమధ్యనే మళ్లీ పెళ్లి చేసుకున్నాడట! పేదఇంటిపిల్లని! మరి కట్నం గొడవ ఆస్తిపాస్తులు ముందస్తుగా మాట్లాడుకోకపోతే లాభంలేదు!' అంది రావుభార్య. నందమ్మ.

'అదేం? మళ్లీ పెళ్లి చేసుకున్నాడా ఎందుకూ?' ఆశ్చర్యపోయాడు రావు.

'ముందు పెళ్లి ఎందుకు చేసుకున్నాడో, మళ్లీ పెళ్లి అందుకే చేసుకుంటాడు! పెళ్లి ఎందుకు అన్న ప్రశ్నమిటి?' అంది నందమ్మ.

'పెళ్లికెదిగిన కూతురుండగా పెళ్లేమిటి తనకి? మతిలేదా? ఈ చేసుకునేది, రాజేశ్వరి పోగానే చేసుకుంటేపోలా?'అన్నాడు రావు.

'ఎవళ్లఇష్టం వాళ్లది! మనకెందుకు! పిల్ల మీకు నచ్చితేమటుకు, ఆస్తిపాస్తుల విషయంముందు ఖచ్చితంగా తెల్సుకోండి!' అంది నందమ్మ.

'అల్లాగే చూడాలిమరి!' అన్నాడురావు.

ఇక్కడ, కేశవ, నళినిని, 'పెళ్లికొడుకు నీకు నచ్చాడా' అని అడగలేదు. ఎందుచేతనో కేశవకి పెళ్లివిషయాలు నళినితో మాట్లాడటంసిగ్గు కలగచేస్తుంది!

(ఇంకా వుంది)

వారఫలం

22-3-68 శుక్రవారం మొదలు
28-3-68 గురువారం వరకు

మేషం: వృత్తిలోనూ ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు—సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృషభం: ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగ ఉంటుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగ ఉంటాయి. సాటివారి గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉంటుంది. సంతోష కరమైన వార్తలను వింటారు.

మిథునం: రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన ఇబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో ఉన్నతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వారం మధ్యలో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సమయానికి ఏదో ఒకవిధంగ డబ్బు చేతికి వస్తుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు ఏర్పడతాయి. మీ సాహసంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగ ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం: వ్యాపారంలో శ్రమమీద వ్యాపారాభివృద్ధిని సాధించగలరు. సాటివారితో మాట పట్టింపులు రావచ్చును. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగ ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: మీకు ముందుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యాపారాలు లాభిస్తాయి. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొహమాటాలు తగవు.

స్త్రీలకు—బంధువుల వ్యవహారాల్లో చికాకులు కలుగుతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

తుల: మీకు ఇష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసివస్తుంది. వ్యాపారంలో సాటివారితో యేర్పడిన పోటీ తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగ ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాల్లో మీ కృషికి తగిన ఫలితం లభిస్తుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగ నెరవేరుతాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. మిత్రులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉంటుంది. సంతోష కరమైన వార్తలను వింటారు.

ధనుస్సు: వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగ ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగ ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగ ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం: వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. సాటివారితో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కొన్ని వ్యవహారాలు బాగ ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగ ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.


కుంభం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగ ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

మీనం: భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగచేసే వ్యాపారాలు బాగ ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగ ఉంటుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. అధిక వ్యయం జరిగినందువలన ఆర్థికంగ ఒత్తిడి వస్తుంది.

స్త్రీలకు—ఉద్యోగ విషయాల్లో చికాకులు యేర్పడతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేశ్వర





పెన్షన్ వచ్చింది

హరికిషన్

వెంకట్రామయ్యగారు ముప్ఫై సంవత్సరాలు ఉద్యోగంచేసి ఆ రోజునే రిటైరయినారు. అంటే నిన్నటి వరకూ జవసత్వాలు వుండి ఉద్యోగం చేసినవాడు. ఈ రోజున జవసత్వాలు లేనివాడయి పదవీ విరమణ చేశాడు. ఆయనచేసిన ఉద్యోగం ఓ పెద్ద ఆఫీసులో హెడ్ గుమాస్తా. ఆయన పదవీ విరమణ చేసిన ఆరోజున అంతా సంతోషంతో వీడ్కోలు ఇచ్చారు. ఆయన సర్వీసులో ఎట్లా ఉద్యోగం చేసిందీ ఎంత బాధ్యతతో మెలిగిందీ సోదాహరణంగా కొంతమంది ఉటంకించారు. అంతా తలొక రెండు రూపాయలూ చందా వేసుకుని టీపార్టీ ఇచ్చారు. ఒక కాశ్మీరు శాలువకప్పి, చేతికర్ర ఇచ్చారు. ఈ చేతికర్ర ఊతంతోనే నేను లేవట్నుంచి నడవాలి కాబోలనుకుని ఆయన క్షణంపాటు బాధపడ్డాడు. చేమంతి, గులాబిపూలు కట్టిన దండ వేశారు. ఆ దండ వేసుకుంటే ఆయనకళ్ళు చెమర్చాయి. భగవద్గీతా, రామాయణమూ బహూకరించారు. ఈ ఆఫీసు గొడవలూ ఫైళ్ళలోనుంచీ విముక్తుడి నవటంచేత, ఇక భగవన్నామ స్మరణ చేసుకుంటూ ఆ గ్రంథాలు చదువుకోవాలికాబోలనుకున్నాడు. ఒక చిన్న గుమాస్తా వెండిపొడుంకాయ బహూకరించాడు. ఆయనకు చాలా సంతోషం కలిగింది. ముప్ఫయి సంవత్సరాలు ఉద్యోగం చేసి సంపాదించలేని వెండి పొడుంకాయ రిటైరయినాక సంపాదించుకున్నందుకు ఆయనకే నవ్వొచ్చింది.

రిటైరైనా అదొక వేడుక. పదవీ విరమణలోనే ఉద్యోగికి ఇవ్వవలసిన వీడ్కోలు తతంగము.

ఆరోజు అంత వేడుకగా జరిగిపోయింది. నాలుగురోజులు విశ్రాంతి తీసుకున్నాడు వెంకట్రామయ్య. ఆ నాలుగురోజులూ సెలవుపెట్టినట్లుగానే ఉందికాని, రిటైరయినట్లుగా లేదు.

అయిదోరోజున ఆయన పదిన్నరకే భోజనంచేసి ఆఫీసుకు వెళ్ళాడు. పెన్షన్ పేపర్లు తయారుచేసే గుమాస్తా దగ్గరకు వెళ్ళాడు. ఆ గుమాస్తా వెంకట్రామయ్యగారి పెన్షన్ కాగితాలు పూర్తిచేసి అయన్ని చూడమని, సర్వీస్ రిజిస్టరుతో సహా ఇచ్చాడు.

ఆ సర్వీసు రిజిస్టరు నాలుగు వాల్యూము

[illegible]ంది. [illegible] [illegible] వెంకట్రామయ్య.

8-4-1937

ఆయన జీవితంలో ఆరోజు శుభప్రద మైనరోజు. ఆరోజున ఉద్యోగంలో చేరా డాయన. అప్పటికి ఆయన వయస్సు పాతిక సంవత్సరాలు. భార్య రత్నమ్మ కాపురాని కొచ్చి ఏడాదయింది. ఉద్యోగంలేని కొడుక్కేకాక, కాపురానికొచ్చిన కోడలి క్కూడా తిండి పెట్టాలని వెంకట్రామయ్య తల్లి సతాయిస్తూ ఉండేది. ఆ సతా యింపు పడలేక రత్నమ్మ ఒక్కొక్క రోజున భోజనం చేసేదికాదు. భర్త ఉద్యోగంలోచేరిన మొదటిరోజున ఆవిడ ఏనుగు అంబారీ ఎక్కినంత సంతోషంతో భోజనం చేసింది. మనస్సులో పుట్టెడు దిగులుతో, అర్ధాకలితోవున్న భార్యను దగ్గ రకు తీసుకునే వెంకట్రామయ్య ఆరోజున అప్యాయంగా, [illegible] రాత్రికన్న ఎక్కువ ఆనందాతిశయంతో ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. సర్వీస్ రిజిస్ట రులో ఆ తారీఖు చూసేసరికి ముప్పయి ఏళ్లనాటి ఆ సంఘటన కళ్లకు కట్టి నట్లుగా మనస్సులో మెదిలింది.

16-8-1938

అంతవరకూ టెంపరరీగా ఉద్యోగం చేస్తున్న ఆయన సర్వీసును గుర్తించి ఆయనకు ప్రొబేషను ప్రారంభించినట్లుగా ఆర్డరు వేశారు. ఉద్యోగాధ్యాయంలో అది ప్రథమమెట్టు అయినట్లుగానే సంసార జీవితంలో కూడా ఆయన ప్రథమమెట్టు ఎక్కాడు. అప్పటికి రత్నమ్మకు తొమ్మిదో మాసం జరుగుతోంది. సంసార జీవితం కూడా సాఫీగానే నడుస్తున్నదనుకున్నా డాయన.

24-10-1940

ఆయన ప్రొబేషన్ పూర్తవటంతో, అప్రూవుడు ప్రొబేషనరు అయినాడు. ఇంక ఉద్యోగం పోతుందన్న భయంలేదు. కోటలో పాగా వేసినట్లే అనుకున్నా డాయన. రెండు ఇంక్రిమెంట్లు వచ్చినయ్యి. సంసారం కాస్త కుదుట పడింది. పిల్లవాడు మురళీమోహన్‌కు రెండోఏడు జరుగు తోంది. ఆ దంపతుల మధ్య [illegible] [illegible]గానే ఉన్నారు. వాడి ఆట పాటలూ, చిలుకపలుకులూ వింటూ ఉండే తరుణంలో [illegible] [illegible] అనంతపురం బదిలీచేశారు. రత్నమ్మ గుండెల్లో రాయిపడింది. అంతదూరం ఎట్లా వెళ్లటమూ అని. కొంత ప్రయత్నం చేశాడు.

2-12-1940

ప్రయత్నించినా లాభంలేక అధికార్లు తన మొర ఆలకించక పోవడంతో, భార్య పిల్లవానితో అనంతపురం వెళ్లాడు. ఆ కొత్తచోట భార్యకూ, పసివాడికీ నీళ్లు పడలేదు. తన ఆరోగ్యమూ అంతంత మాత్రంగానే ఉన్నది. ఆఫీసు పరిస్థితులు కూడా అంతగా బావుండలేదు. ఆఫీసరు పంతగాడు. ఆయన [illegible]. ప్రాంతీయతత్వం ఆయనకు బాగా వున్నది. ప్రతి చిన్న అంశమూ ఎంతో శక్తిసంత మైన భూతద్దంతో చూస్తే పెద్దదిగా కనబడినట్లు, వెంకట్రామయ్య పనిలో ప్రతి చిన్నతప్పూ ఆయన దృష్టిలో పెద్ద బండరాయిగా కనబడి ఆ సంవత్సరం 'కాన్ఫి డెన్షియల్ రిపోర్టు' పాడు చేశాడాయన. ఇవ్వవలసిన ఇంక్రిమెంటు ఇవ్వలేదు. రత్నమ్మకు నెల తప్పింది. అసలే అర్భకి అందులో గర్భిణి అన్న సామెత ఆమె విష యంలో నిజమే అయింది.

15-4-1941

ఈ కేసీ ఎంట్రీచూసి కళ్లు తుడుచు కున్నాడు వెంకట్రామయ్య. ఆ ఎంట్రీ ఎర్రసిరాతో వ్రాయబడి ఉన్నది. అది నా మరుటి వ్రాతకు సంబంధించినదే అను కున్నాడు. ఆఫీసరు భూతద్దంలో వెంక ట్రామయ్య తప్పులు బాగా కనుపించినయి. ఆ చిన్నతప్పులన్నీ పెద్దవిగా ఉటంకించి ఎర్రసిరాను ఏనుగంతగాచేసి ఆయనను 'సస్పెన్షన్'లో ఉంచారు. కృష్ణాజిల్లా లోని కుగ్రామ నివాసియైన వెంక ట్రామయ్య, ఆ అనంతపురం ఉద్యోగ రీత్యావెళ్లి అక్కడ సస్పెన్షన్‌లోఉంటంతో, జీతభత్యాలు లేక ఆర్థికంగా చాలా ఇబ్బందిపడి రత్నమ్మ ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోక పోవటంతో అతి బల హీనంగా ఉన్న ఆమెకు గర్భంపోయింది. ఆ దెబ్బనుంచి ఆమె కోలుకోవటానికి చాలాకాలం పట్టింది.

'సస్పెన్షన్' కాలంలో ఆయనకు పది హేను రూపాయలు అలవెన్సు మాత్రమే ఇచ్చారు. ఆ [illegible] [illegible] ఆ రోజుల్లో భార్యతో ఆ చిన్న పిల్లవానితో ఆయన ఎన్నో కష్టనష్టాలను [illegible] దాదాపు సంవత్సరం [illegible] వెళ్లబుచ్చాడు.

29-1-1943

సర్వీస్ రిజిస్టరులో ఆ ఎంట్రీ చూసి ఆయన నవ్వుకున్నారు మనస్సులో. [illegible] మంచి నిముషాన్ని [illegible] ఉంది ఆయన ప్రాణానికి. ఆర్డరు కాగితం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రత్నమ్మను 'సస్పెన్షను' [illegible] [illegible]. రత్నమ్మ [illegible] 'సస్పెన్ [illegible]' [illegible]. [illegible] [illegible] [illegible]. ఆ రోజుకూడా [illegible] [illegible] రత్నమ్మ [illegible] [illegible] [illegible] ముద్దుగా [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible], [illegible]. '[illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]...'

'[illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]' అన్నారు వెంకట్రామయ్య నవ్వుతూ.

'అవును, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]' అన్నది కోపంగా చూస్తూ. భార్య చెంపను తడిపేసిన కన్నీళ్లు అరచేతితో తుడిచి [illegible] పెట్టుకుని, ఇద్దరి మధ్యలో ఆర్డరు కాగితం ఉంచారు.

'ఈ కాగితం మాత్రం మనిద్దరి మధ్య సంధానకర్త, లేక శత్రు' అన్నది రత్నమ్మ.

'మన సస్పెన్షను రద్దుచేశారు. నన్ను నిర్దోషిగా నిర్ణయించారు. ఈ సస్పెన్షను కాలమంతా ఉద్యోగంలో ఉన్నట్లుగానే భావించి పూర్తిజీతం ఇచ్చారు. అదీ ఈ ఆర్డరు కాగితం' అన్నాడు సంతోషంగా.

'మన సస్పెన్షను ఎత్తివేశారు, నన్నిక సస్పెన్షన్‌లో ఉంచలేరండోయ్, భార్యా భర్తల మధ్య సస్పెన్షన్ ఉండదు' అన్నది రత్నమ్మ పిల్లవాడిని ముద్దు

పెన్షన్ వచ్చింది

కాదుటూ

సర్వీస్ రిజిష్టరుపేజీ తిప్పాడు వెంకట్రామయ్య.

18-2-1944

అనంతపురంనుంచి విశాఖ పట్నానికి బదిలీచేశారు. అనంతపురం వదిలితే చాలనుకున్న వెంకట్రామయ్య విశాఖ పట్నానికి వెళ్లటానికి సిద్ధపడ్డాడు. అప్పుడు పిల్లవాడు మురళీమోహన్‌కు అయిదో ఏడు. రత్నమ్మకు ఏడో మాసం జరుగుతోంది. భార్యను పిల్లవాడినీ పుట్టింటికి పంపించి తనొక్కడుగా విశాఖపట్నం వెళ్ళాడు. అక్కడ ఆఫీసులో జాయినయి, రెండుగదుల చిన్న వాటా అద్దెకు తీసుకుని, హోటల్లో భోజనంచేస్తూ ఉండేవాడు.

వెలరోజులు హోటల్ భోజనం చేసే సరికి పగమ్మి అన్నహితవు తప్పింది. రత్నమ్మ మూడురోజులకొక ఉత్తరం వ్రాసేది. బద్ధకించక కుంపటిమీదవండుకు తినమనీ, ఈ పురుడయ్యా పుణ్యమూ కానావే వెళ్ళిపోవలనే తనూ వచ్చేస్తాననీ మరీ మరీ ప్రాధేయపడినట్లుగా ఉత్తరం వ్రాసేది.

సరేననుకుని హోటల్ భోజనానికి స్వస్తిచెప్పి కుంపటిమీద వంట ప్రారంభించాడు. ఆ ఇంటావిడకు కి. పాతికేళ్ళ కూతురున్నది. ఏకారణం చేతనో ఆ భార్యాభర్తలకు సయోధ్యలేక ఆ భర్త అమ్మాయిని పుట్టింట్లో వదిలి తను సైన్యంలో చేరిపోయాడు. అమ్మాయి పుట్టింట్లోచేరి అయిదారేళ్ళయింది. భార్యను పురిటికి పంపిన వెంకట్రామయ్యమీద మక్కువ కలిగింది.

అవి యుద్ధంరోజులవటంతో కిర్సనాలు సరిగ్గా దొరకటంలేదు. బొగ్గుల కుంపటి వెలిగించటానికి సవాసేరు న్యూస్ పేపర్లు తగలబెట్టినా ఆ కుంపటి అంటుకునేదికాదు. వంటగదినిండా వాగినాల మసి. విసనికర్ర 'టట టట టట' కొట్టేవాడేకాని బొగ్గులకుంపటి అంటుకునేది కాదు. ఆ అమ్మాయి రెండురోజులు చూసి మూడోరోజున సరాసరి వంటింట్లోకి వచ్చేసింది.

'కుంపటి వెలిగించి అన్నం వేసి వండి పెడతాను. అన్నంలోకి ఆధరువులు మా ఇంట్లోంచుచ పంపుతాను. మీరు ఈ బాధ పడలేరు' అన్నదామ్మాయి. ఎలాగపోయి చూశాడు వెంకట్రామయ్య.

'మీకు ఈ శ్రమంతా ఎందుకండీ, నా తంటాలు నేను పడతాను' అన్నాడు తలొంచుకునే.

'మీకవ్వా చిప్పదాన్ని మీరనకండి, నాపేరు వెంకటలక్ష్మి' అని ఆ కుంపటి తీసుకుని బొగ్గులు సరిచేసి నిప్పురాచేసి కుంపటి మీద బియ్యం కడిగిపెట్టింది వెంకటలక్ష్మి. అభిమానంతో చచ్చినంత పనయి అవతలగా కూర్చున్నాడు వెంకట్రామయ్య.

'బొగ్గులు కణకణలాడుతూ మండుతున్నాయి. మీరేమీ చెయ్యనక్కర్లేదు. అన్నం దానంతట అదే ఉడుకుతుంది. ఇగటారాక వడ్డించుకోండి. ఈలోగా కంది వచ్చడి, కరివేపాకు కారం రుబ్బుకొస్తాను. అన్నే మీరూ వేసుకుందురుగాని' చిరునవ్వు పెదవులమీద చిందులాడించుతూ వెళ్లింది వెంకటలక్ష్మి.

వెంకట్రామయ్య మనస్సు రుబ్బిన కందిపచ్చడి ముద్దలా అయింది. వింత భావాలు కరివేపాకు కారంలా పనిచెయ్య సాగాయి. అన్నం ఉడుకుపట్టింది. ఉడికిందో, లేదో కాని కొంచం సెపయ్యాక ఒక్కమెతుకు పట్టుకుని చూశాడు. అన్నం ఉడికింది. కుంపటిమీదనుంచి దించాడు. వెంకటలక్ష్మి ఇంత కందిపచ్చడీ, కరివేపాకు కారమూ రెండు గిన్నెల్లో ఇచ్చింది. భోజనం చేశాడు. రత్నమ్మ చేసినట్లుగానే ఉన్నయ్యి ఆ పచ్చళ్ళు. ఆ రాత్రి పన్నెండుగంటలు దాటాక, వాళ్ళ వాటాకీ, వీళ్ళ వాటాకీ మధ్యనున్న గది తలుపు అవతలిపక్కన గొళ్ళెంతీసిన చప్పుడయింది. ఇవతలపక్కన గడియ వేసి ఉండటంతో తలుపు తెరువబడలేదు. వెంకట్రామయ్య లేచి నడిమంచంమీద కూర్చున్నాడు. ఆ తలుపు గడియతీస్తే? వెంకటలక్ష్మి రత్నమ్మలా అయిపోదూ! ఎదురుగా రత్నమ్మ జాలిగా చూస్తున్నట్లు కనిపించింది. ఒకసారి గర్భిణీ స్త్రీలా ఇంత పొట్టతో కనిపించింది; మరోసారి మూతిముడ్డల్ల పెళ్లికూతురులా కనిపించింది. కళ్ళు నులుముకుని చూశాడు. ఈ సారి తెల్లచీరె, తెల్లరవిక, మల్లెపూలతో కనిపించింది. అందాలబొమ్మకు అన్యాయం చేస్తే ఈ సారి వస్తానన్నకాడు, డబ్బు అనుకున్నాడు.

నాలుగురోజులు ఇంటికి వెళ్ళలేదు. స్నేహితుల ఇళ్ళల్లో ఉండి వేరే ఇల్లుచూసుకుని, ఆరోజునరకూ అద్దెఇచ్చి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు. ఆ ఇంట్లోనే ఉంటే ఈ సారి నానపోసిన పెసరపప్పు పచ్చడో, పాకోళివో, అప్పడాలపిండో చేసిపెట్టేది కదా వెంకటలక్ష్మి, ఛాన్సు పోగొట్టుకున్నాను, అనుకుని నవ్వుకున్నాడు వెంకట్రామయ్య.

16-6-1944

అనుకోని, అర్థంకాని సంఘటన. ఆ రేదీన రత్నమ్మ పండంటి మగపిల్లవాడిని ఎత్తుకొచ్చింది వెళ్ళోవలనే. సూర్యోదయం అవుతుండగా వాడు పుటటంచేత రవికుమార్ అని వాడికి పేరుపెట్టారు. వెంకట్రామయ్యకు లోయర్ డివిజన్ గుమాస్తా పోస్టులో పర్మనెంటు చేశారు. అప్పట్నుంచీ వాడిపేరు రవికుమార్ అయినా, వాడిని ముద్దుగా 'ఒరేయ్ పర్మనెంటూ' అని పిలిచేవాడు వెంకట్రామయ్య. ఈ మాట విని నవ్వేది రత్నమ్మ.

'అయితే ఈసారి పుట్టేవాడిని 'రిటైరుమెంటూ' అని పిలవండి' అన్నది.

'అబ్బో రిటైరుమెంటు ఇప్పు డెక్కడ, అంతవరకూ నువ్వు పిల్లల్ని కనకుండా ఆగుతే కదా, తెగలపాతర వంశంలో దానివి' అనేవాడు ఎగతాళిగా.

'ఊహూ, మీ వంశంలా తాటికాయ వంశం కాదు మాది, ముగ్గురు పిల్లలతో ముదిరిపోయేందుకు' అనేది రత్నమ్మ.

18-10-1947

సర్వీస్ రిజిష్టరులో ఈతేదీ చూసి ఎవ్వరూ చూడకుండా కంటతడిపెట్టుకున్నాడు వెంకట్రామయ్య. విశాఖపట్నం నుంచీ విజయవాడ బదిలీ అయింది. ఆఫీసులో చార్జి ఇచ్చాడు. టీపార్టీ జరిగింది. కృష్ణాజిల్లాకు, అందులో విజయవాడకు బదిలీ అయినందుకు ఆయన సంతోషానికి అవధులు లేవు. సంతోషంగా కిళ్లీ నవులుతూ, సిగిరెట్టు కాల్చుకుంటూ ఇంటికి బయల్దేరాడు. ఇల్లు ఇంకో అరమైలు దూరం ఉన్నదనగా, అద్దెకున్న ఇంటి వనాఖ్ఖయిన ఎదురుగావచ్చి, భుజాన చెయ్యి వేసి విచారసూచకంగా చూసి, 'రండి,

తొందరగా ఇంటికి వెళదాం' అంటూనే ఓ రిక్షా మాట్లాడి అందులో ఎక్కారిద్దరూ. వెంకట్రామయ్యకు ఇదేమీ అర్థంకాలేదు, పక్కనుంటూయన చెప్పనూ లేదు. అయిదునిమిషాల్లో ఇద్దరూ ఇంటి ముందు దిగారు. అంతా జనం, ఏడుపులు. కాంపౌండ్ గేటుదాటి లోపలికి వచ్చేసరికి ఆయనగుండె ఆగిపోయింది. పెద్ద పిడుగు నెత్తిన పడ్డది మనస్సులో అగ్ని పర్వతం బ్రద్దలయింది. రత్నమ్మ చచ్చిపోయింది. ఆవిడ గుండె ఆగిపోయింది, అంతే. పెద్దవాడికి తొమ్మిదోఏడు. వాడి ఏడుపుచూస్తే కసాయివాడి గుండెలు కరిగిపోయినయ్యి. రెండోవాడికి మూడేళ్లు వెళ్ళినయ్యి. ఆ ఇద్దరు పిల్లల్ని తల్లి శవం పక్కగా కూర్చోపెట్టుకుని పక్కింటావిడ ఏడుస్తున్నది. పిల్లల ఏడుపు చూసి ఆ పరిస్థితుల్లో అంతా కంట తడిపెట్టారు. భార్య శవం మీదపడి తల బాదుకున్నాడు వెంకట్రామయ్య. ఎంత ఏడ్చినా రత్నమ్మరాదు. తమ మొహాన బొగ్గులుపోసి వెళ్ళింది. ఆర్నెల్లు శలవు పెట్టాడు వెంకట్రామయ్య.

19—4—1948

ఆర్నెల్లు శలవు అయిపోయినా జీవిత సమస్యల్ని ఒకదారికి తీసుకురాలేక, అరం జీతంమీద ఉంటే ఇల్లు గడవక, ఊరికే కూర్చుంటే పిల్లల దిగులుచూసి తనూ దిగులుపడి, విచారపడి ఏమీ చెయ్యలేక మళ్ళీ శలవు అనంతరం విజయవాడలోనే చేరాడు వెంకట్రామయ్య. అంతకు పంవత్సరన్నరక్రితం తండ్రిపోవటంతో తల్లి ఆ కుగ్రామంలో ఆ ఎకరన్నర పొలంలో వచ్చే గింజలతో కాలం గడుపుతూ ఆ చిన్న పెంకుటింట్లో ఉండేది. తనవద్ద ఉండమంటే ఆ ఉద్యోగపు ఊళ్ళు రానన్నది ఆవిడ. ఇక ఇప్పుడు కోడలు పోయాక, ఆ పిల్లలిద్దరి సంరక్షణ భారం ఆవిడమీద పడటంతో విజయవాడలో కొడుకువద్దనే ఉండేదావిడ.

20—4—1949

ప్రమోషన్‌మీద అప్పర్ డివిజన్ క్లార్కుగా చేరాడు వెంకట్రామయ్య. ఈ ప్రమోషన్ రత్నమ్మ బ్రతికిఉండగా రానందుకు విచారించాడు. జీవితంపోయినా జీతం పెరిగిందన్నట్టుగా భార్యపోయిన సంవత్సరకు ప్రమోషన్ వచ్చింది. జీతంలో ఇరవై రూపాయలు ఎక్కువ వస్తున్నవి. ఆ రోజునుంచే తల్లి పోరసాగింది. తనూ పెద్దదాన్నయి పోతున్నాననీ, ఈ పెద్దతనంలో కోడలులేని ఇంట్లో ఉండి ఆ పిల్లలను సాక లేననీ ఆవిడ కంట తడిపెట్టసాగింది. పర్యవసానం కొడుకును మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఆవిడ ప్రతినిత్యమూ చెప్పేది. వెంకట్రామయ్య ఏ వి ధం గా న కూ కాలేక పోయాడు.

2—5—1950

అప్పర్ డివిజన్ గుమాస్తాగా ఒక ఇంక్రిమెంటు వచ్చింది. తల్లి పోరు జాస్తి అయింది. ఆవిడ ఓపికా తగ్గిపోవటంతో వెంకట్రామయ్య పునర్వివాహం చేసుకున్నాడు. ఆవిడపేరు మంగమ్మ.

భర్తచేత అమితంగా ప్రేమింపబడే భార్య చనిపోతే ఆ భర్త హృదయ పీఠంమీద ఏర్పడిన ఖాళీని రెండో భార్య ఎన్నడూ పూర్తి చెయ్యలేదు. ఆ రెండోభార్య అడ్డుగావుండి ఆ వేళ కన్నడనివ్వకుండా చేస్తుందే కాని ఆవేళని భర్తీ చెయ్యలేదు. వెంకట్రామయ్య, మంగమ్మల దాంపత్య జీవితం కూడా అట్లాగే ఉన్నది.

16—8—1953

సర్వీస్ రిజిస్టరులో ఆ ఎంట్రీ ఎర్ర సిరాతో రాసి ఉంది. నా జీవిత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు అను కున్నాడు. ఆ తేదీన అప్పర్‌డివిజన్ పోస్టులో వెంకట్రామయ్య ఉద్యోగం ఖాయమైంది, జీవితంలో మంగమ్మ ఈసడింపులూ, పెద్ద పిల్లలిద్దరిమీదా సవతితల్లి ప్రేమ, తన కూతురు ఆదిలక్ష్మిమీద అత్యంత ఆదరాభిమానాలూ ఖాయమైనయ్యి. ఆదిలక్ష్మి ఏడాది పిల్ల. వెంకట్రామయ్య జీవితం మలుపులో మరొక మలుపు తిరిగింది. ఇంటికి వెళ్ళితే మనశ్శాంతిలేదు. ఇంటికి వెళ్ళగానే పెద్ద పిల్లలిద్దరిమీదా మంగమ్మ చాడీలు చెప్పేది. పిల్లలిద్దరూ సరిగ్గా పోషణ లేక తండ్రి ఇంటికిరాగానే జాలిగా చూస్తూ తండ్రిని కావిలించుకుని ఒకటే ఏడుపు. తనముందే వాళ్ళిద్దర్నీ రెండుదెబ్బలు వేసేది మంగమ్మ. భార్యాభర్తల మధ్య కీచులాట. జీవితం ఇట్లా సాగిపోతున్నది. మంగమ్మ కాపురానికివచ్చిన ఆరుమాసాలకే వెంకట్రామయ్య తల్లి స్వర్గస్తురాలైంది.

14—6—1956

విజయవాడనుంచి వెంకట్రామయ్యకు వెల్లూరు బదిలీ అయింది. పెద్దవాడు మురళీమోహన్ వెల్లూరు కాలేజీలో పి. యు. సి. చదువుతున్నాడు. రెండోవాడు రవికుమార్‌కు పదమూడో ఏడు వచ్చింది. వాడు నాలుగోఫారం చదువుతున్నాడు. ఆదిలక్ష్మికి అయిదోఏడు వచ్చింది. ఆ

అలవాటు

లక్ష్మా...

అన్నీ నా బిళ్లే వేశారు. మరో పసివాడు అదిశేషు ఏడాది వెళ్లింది. అందరు గుమాస్తాలకు మాదిరే వెంకట్రామయ్యకూ జీతం చాలడంలేదు. అప్పులు చెయ్యక తప్పటంలేదు. ఈ గుమాస్తా ఉద్యోగంతో తనకు రెండు పెళ్లిళ్ళు. నలుగురు పిల్లలు. ఆఫీసర్ల ఇష్టం వచ్చినట్లల్లా తనను బదిలీచెయ్యటం తన జీవితాన్ని సవిరాక్షించుకున్నాడు. రత్నమ్మ కాపురానికి వచ్చింతరువాత, అదీ ఉద్యోగంలో చేరాక ఏ ఒక్క సంవత్సరమో తప్ప మిగతా ఇన్ని సంవత్సరాల్లోనూ చెప్పుకోతగిన మనశ్శాంతి లేదు. మంగమ్మ కాపురానికి వచ్చాక అసలే మనశ్శాంతి లేదు. ఇప్పుడు పిల్లలు పెద్దచదువుకు వస్తున్నారు. వాళ్ళు వృద్ధిలోకి వస్తే పెద్ద ఉద్యోగాలుచేస్తే, తనమాదిరి గుమాస్తా జీవితానికి నోచుకోకపోతే అదే చాలుననుకున్నాడు వెంకట్రామయ్య. మంగమ్మతో ఇదే అనేవాడు. కాని ఆవిడ ఉద్దేశ్యాలు మరో తీరుగా ఉండేవి.

'పెద్దవాళ్ళిద్దరూ ఫరవాలేదు. వీరాడు రిటైరయ్యేసరికి వాళ్ళు పెళ్ళి పేరంటం చేసుకుని ఉద్యోగాలు చేస్తూ హాయిగా ఉంటారు. ఎటొచ్చీ నా పిల్లలే అధోగతి పాలయ్యేటట్లున్నారు. రిటైరు అయ్యేలోగా ఆదిలక్ష్మికి పెళ్లిచేస్తే అదే పది

పెన్షన్ వచ్చింది

వేలు. అది కాపురానికి వెళ్ళేసరికి రిటైరయి పింఛను డబ్బులు తీసుకుంటారు. దానికడుపున ఒక కాయకాసే సరికి ఆ పింఛను డబ్బులూ చాలక దాన్ని పురిటికికూడా తీసుకురారేమో? ఇంక ఆదిశేషు ఏ థోర్డుఫారమో చదువుతూ ఉంటాడు. రిటైరుకాగానే వాడి చదువు మాన్పించి, వాడిని ఏ షావుకారుదగ్గరో గుమాస్తాగా చేర్పిస్తారు. నా పిల్లలు ఖర్మ నా ఖర్మ అట్లారాసి ఉన్నది' అని కంట తడిపెట్టేది మంగమ్మ.

'ఏ సాధింపూ ఉద్దేశ్యాలూ బాగానే ఉన్నాయి ఎప్పుడూ ఏదోగోల, మాయ సంతగా ఉన్నది' అని విసుక్కుని ఆఫీసుకు వెళ్ళేవాడు వెంకట్రామయ్య. అక్కడ ఆఫీసు అదో ప్రపంచం. కొన్ని కొన్ని ఆఫీసులు విషవలయాలు, మరికొన్ని చెరువులోని చేపలలాంటివి, మరికొన్ని నదిలోని మొసళ్లలాంటివి. ఈ విషవలయాలనూ, మొసళ్ళనూ ఛేదించుకుని బైటపడట మనేది తెలివితేటలకన్నా, ఇచ్చకపు కబుర్లు చెప్పేవాళ్ళకూ, కాకా పట్టేవాళ్ళకూ లాయికీగా ఉంటయ్యి. కొందరి ఉద్యోగాలు దేవాలయ పూజారులలా ఉంటే మరి కొందరి ఉద్యోగాలు హిరణ్యాక్ష వరాలకు ఏమాత్రం తీసిపోనివిగానే ఉంటయ్యి. వెంకట్రామయ్యకు ఇన్నేళ్ళ సర్వీసు ఉన్నా ఏ కోవకు చెందినవాడో తనకే తెలియదు.

29-8-1962


వెంకట్రామయ్యకు హెడ్ గుమస్తా ప్రమోషన్ వచ్చింది. సర్వీసు పుస్తకంలో ఈ ఎంట్రీ చూసేసరికి నవ్వొచ్చి మనస్సులోనే నవ్వుకున్నాడు. అంతకు క్రితం రోజునే కోడలు శ్రీదేవి కాపురానికి వచ్చింది. పెద్దకొడుకు మురళీమోహన్‌కు తిరుపతిలో ఉద్యోగమైంది. కోడలు అడుగుపెట్టేసరికి మామగారికి ప్రమోషన్ వచ్చిందని అంతా శ్రీదేవిని పొగిడారు. నట్టింట శ్రీదేవి కాలుపెట్టిందన్నారు

31-9-64

ఈ తేదీన ఎర్రసిరాతో వేసిన ఎంట్రీ చూసి మనస్సులో బాధపడ్డాడు వెంకట్రామయ్య. ఆయన సెక్షన్‌లో ఆరుగురు గుమాస్తాలు ఉన్నారు. వారందరి డిస్పోజల్సు తను సరిచూసి పై ఆఫీసరు సంతకానికి పంపాలి. ఈ ఆరుగురూ అంతా తెలివికలవారు కాదు. ఇద్దరు బద్ధకస్తులు, ఒకరిద్దరు రూల్సు తెలియకుండా రాస్తారు, ఒకళ్ళకి అసలేమీ తెలియదు, మరొకరికి హెడ్ గుమాస్తా అంటే కోపం. ఈ ఆరుగురి డిస్పోజల్సు సరిచూట్టానికి ఆరు కళ్ళు కావాలి. పని వత్తిడిలో చూసీ చూడకుండా పై ఆఫీసరుకు పంపితే ఆ తప్పులకు చివాట్లు వెంకట్రామయ్య తినాలి. ఎంత జాగ్రత్తగా చూసినప్పటికీ, కొన్ని తప్పు ఆర్డర్లు వ్రాసినందుకు వెంకట్రామయ్యను 'చార్జిషీట్' చేసి, ఆయన సంజాయిషీ అడిగి, ఆ సంజాయిషీ సరిగ్గా లేదనే సాకుతో హెడ్‌గుమాస్తా గ్రేడులో ఒక సంవత్సరం ఇంక్రిమెంటు తగ్గించేశారు,

14-9-1965

కొడుకూ, కోడలుతోపాటుగా అందరూ కలిసి ఉండొచ్చని, కొంత డబ్బు కలిసొస్తుందనీ, రెండోవాడు కూడా కాలేజిలో చేరవచ్చుననీ, ఎంతో ఆలోచించి వెంకట్రామయ్య వెల్లూరునుంచీ, తిరుపతి బదిలీచేయించుకుని ఈ తేదీన తిరుపతి ఆఫీసులో జాయినయినాడు. తిరుపతిలో





లండన్‌కు
వారానికి 12 సార్లు
న్యూయార్కుకు
వారానికి 7 సార్లు

ఉంటే స్వామి దర్శనం కూడా కనీసం నెలకొకసారి చేసుకోవచ్చునమకున్నాడు. అన్ని అతలా అడియాసలయినయ్యి. స్వామి దర్శనం అవుతున్నదిగాని, ఇంటికి వెళ్ళాలంటే భయమేసేది వెంకట్రామయ్యకు. మంగమ్మకూ, శ్రీదేవికీ ఒక్క క్షణం పడేది కాదు. ప్రతివిషయంలోనూ పేచీనే. మంగమ్మ తన అత్తగారి తనం చూపాలనుకునేది. 'నువ్వు నాకు అత్తగారివే కాదు, నీ పెత్తన మేమిట నేది శ్రీదేవి.

ఒకరోజున ఏదో విషయంలో పేచీ పెద్దదయి, యుద్ధం కూడా అయింది, మురళీమోహన్ తండ్రితో అన్నాడు.

'నాన్నగారూ, పిన్నిచేతుల్లో మేం ఎట్లా పెరిగామో మీకు తెలియనిది కాదు. మీ కొడుకులైనందుకు నేను, తమ్ముడూ ఆవిడ చేతుల్లో నిర్దాయకంగా బాధలుపడ్డాము. ఆవిడ చేతుల్లో ఆరళ్ళు పట్టానికి శ్రీదేవికి ఏమాత్రం అవసరం లేదు. ఆవిడ మోచేతినీళ్ళు నాభార్య నీం తాగటంలేదు, శ్రీదేవికి ఆవిడ అత్తగారు కానేకాదు, అయినా సంవత్సరన్నరలో రిటైరయ్యేవారు. ఏ విజయవాడో, ఎందరో బదిలీ చేయించుకోక, ఈతిరుపతి ఎందుకు వేయించుకున్నారు. సరే, అయిందేదో అయిపోయింది నేనూ, శ్రీదేవి విడిగా ఉంటాం, రేపే ఇల్లు చూసుకుని వెళ్ళిపోతాం.'

మర్నాడే వేరే ఇల్లు చూసుకుని, కొడుకూ, కోడలూ వెళ్ళిపోయారు. మంగమ్మవాళ్ళనూ నానా తిట్లూ తిట్టింది. వెంకట్రామయ్య బాధపడ్డా ఏమీ చేసేదిలేక 'మీరయినా హాయిగా ఉండండి' అని ఆశీర్వదించాడు.

ఈ సంఘటనలన్నీ గుర్తొచ్చి కళ్ళు చెమర్చినయ్యి.

17–5–1967

వెంకట్రామయ్యకు ఏభైఅయిదేళ్ళు నిండటంతో ఆరోజునే రిటైరయినాడు.

సర్వీస్ రిజిష్టరు నాలుగు నాల్గుసార్లు మూలూ చూసి, తన ఉద్యోగ జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనలన్నీ తల్చుకుని, విచారంతో కన్నీరు తిరగగా, పెన్షన్ కాగితాలమీద సంతకాలుచేసి, అవన్నీ ఆ గుమాస్తాకు ఇచ్చి, అందరినీ మరోకసారి పలకరించి ఇల్లుచేరుకున్నాడు వెంకట్రామయ్య.

పెన్షన్ వచ్చింది

భార్యాబిడ్డలతో ఎంతో తీరికగా మాట్లాట్టానికి ఆ రిటైరయిన హెడ్ గుమాస్తా వెంకట్రామయ్యకు ఆనాడు తీరిక కలిగింది. ఆరోజున పెద్దకొడుకూ కోడలూ వచ్చారు.

ఈజీచైర్లో పడుకున్నాడు వెంకట్రామయ్య. ఎదురుగా భార్య మంగమ్మ, కూతురు ఆదిలక్ష్మి, రెండో కొడుకు రవికుమార్ కూర్చున్నాడు. మూడోవాడు ఆదిశేషు తల్లివళ్ళో కూర్చున్నాడు. పెద్ద కొడుకు తండ్రిపక్కన కుర్చీలో కూర్చున్నాడు. కోడలు శ్రీదేవి తలుపు నానుకుని నిల్చున్నది

'నా జీవితంలో ముప్ఫయి సంవత్సరాలు ఉద్యోగరీత్యా వెళ్ళిపోయాయి. ఇన్ని సంవత్సరాల్లో ఆ జీతం రాళ్ళతో నేను సంపాదించి కూడబెట్టిందేమీ లేదు. ఈ రోజునే పెన్షన్ కాగితాలు సంతకంచేసి వచ్చాను. నెలకు డెబ్బయిమూడురూపాయలు పెన్షన్ వస్తుంది. ధరలు చంద్రమండలానికి వెళ్ళిన ఈ రోజుల్లో ఈ పెన్షన్ డబ్బులు పదిరోజులు రావు. ఇంక స్థిరాస్తిగా నాకు మిగిలింది ఆదిలక్ష్మిపెళ్ళి, ఆఖరివాడి చదువూ. ఈ రెంటినుంచీ నేను విముక్తుడినయితే నా జన్మ సార్థకత చెందినట్లే' అని పెద్దకొడుకువైపు చూశాడు వెంకట్రామయ్య. పెద్దకొడుకు, భార్య శ్రీదేవి వైపు చూశాడు. భార్య ముఖం చిట్లించి చూసింది. అందులో అంతరార్థం వాళ్ళిద్దరికే తెలుసు.

'నాన్నగారూ, పిల్లలుగల ప్రతితండ్రికీ ఉండే అవస్థే ఇది. ఆదిలక్ష్మి పెళ్ళి సంగతి, ఆదిశేషు చదువు సంగతీ నాకు తెలియదు. పెద్దతమ్ముడు మాత్రం నా దగ్గరేఉండి చదువుకుంటాడు. వాడికి రెక్కలు వచ్చాక వాడూ ఎగిరిపోతాడు. అంతవరకూ నా గూట్లోనే ఉంటాడు. ఇంక పిన్ని, ఇద్దరు పిల్లలతో నువ్వు మన ఊళ్ళో ఉంటమే మంచిదేమో! ఇంతకన్నా నేనేమీ చెయ్యలేను' అన్నాడు పెద్దవాడు.

కొడుకు ఏదైనా సలహా చెపుతాడేమో అనుకున్న వెంకట్రామయ్య మనస్సు తల్లడిల్లిపోయింది. కాని ఏమీ అనలేకపోయాడు

మంగమ్మ మనస్సులో కారం చల్లినట్లయింది. 'ఇంటికి పెద్దకొడుకువు, నువ్విట్లా అంటే ముట్టనట్లుగా మాట్లాట్టం ఏమీబాగుండలేదు. డెబ్బయిమూడురూపాయల పెన్షనులో ఇల్లుగడవని ఈ రోజుల్లో ఆదిలక్ష్మి పెళ్ళి ఎట్లా అవుతుందనుకున్నావు. ఈ సంసారభారాన్ని నువ్వూ నెత్తిన వేసుకోకపోతే ఎట్లా కుదురుతుంది' అని సూటిగా అడిగింది మంగమ్మ.

ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. ఒకరిముఖాలొకరు చూసుకుని మౌనంగా ఊరుకున్నారు.


వెంకట్రామయ్య భార్య, ఇద్దరు పిల్లలతో స్వగ్రామం చేరుకున్నాడు.

అయిదు మాసాలు గడిచాయి. వెంకట్రామయ్య పెన్షను మంజూరయి వచ్చింది. ఈ అయిదునెల్ల పెన్షనూ తీసుకుందామని తపాలాఫీసుకు వెళ్ళాడు. వరండాలోకి వెళ్ళగానే ఎందుకో గుండె చిక్కబట్టినట్లయింది. గుండెలు అదిమిపట్టుకుని, అడుగు ముందుకు పడక వరండా గోడకు ఆనుకుని కూర్చున్నాడు.

అయిదు నిమిషాల్లో తేలకొరిగాడు.

ముప్ఫైసంవత్సరాలు ఉద్యోగంచేసి, డెబ్బయిమూడు రూపాయలు పెన్షన్ ఒక్కనెలయినా తినకుండా ఈ లోకాన్ని విడిచివెళ్ళాడు, హెడ్ గుమాస్తా చేసి రిటైరయిన వెంకట్రామయ్య.

కుడిచేతి గుప్పెట్లో పెన్షన్ మంజూరయిన ఆర్డరు కాగితాలు గిజగిజ నలిగిపోతున్నయ్యి. ●



పారమార్థిక చింత ఉన్నవారికి లౌకిక వ్యవహారాలతో సంబంధం వుండదు. వారికి కష్టసుఖాలు సమానంగానే కానవస్తూ ఉంటాయి. కష్టములలో ఉన్నప్పుడు ఒక వేళ మనస్సు లౌకికాలవైపు మొగ్గినా, వెంటనే తనతప్పు తెలుసుకుని సరియైన మార్గంలో ప్రవేశిస్తుంది.

దీనికి స్వామి వివేకానంద జీవితంలోని ఒక ఘట్టం దృష్టాంతం!



ఆయన సన్యాసాశ్రమ స్వీకారానికి పూర్వం నరేంద్రుడుగా ఉండేవాడు. బాల్యంలోనూ, విద్యార్థి దశలోనూకూడా ఆయనకు పరమార్థ దృష్టి వుండేది. తన దగ్గర ఉన్నది యితరులకివ్వడం తప్ప, ఇతరుల దగ్గరనుండి ఏమీ అపేక్షించేవాడు కాడు. ఇతని త్యాగబుద్ధి కారణంగా చిన్నప్పుడే యితడు తలిదండ్రులవల్ల నిర్బంధంలో ఉంచబడేవాడు కూడా.

రామకృష్ణ పరమహంస సాన్నిధ్యం వల్ల ఇతనిలో పారలౌకిక జిజ్ఞాస, మోక్షమందలి యిచ్ఛ ప్రబలినవి. పరమహంసకు ఈయనపైని అపారమైన వాత్సల్యం ఏర్పడింది. నరేంద్రుడు ఆయనను మొదట్లో సాధారణ సన్యాసి అని అనుకున్నా, తర్వాత పరమహంస సామాన్యుడు కాడనీ, అపూర్వ శక్తిగల అవతార పురుషుడని తెలుసుకున్నాడు. తనసంకల్పం ఆయనవల్లనే నెరవేరగలదని విశ్వసించుకున్నాడు.

నరేంద్రుడు చదువుకుంటూ వున్నకాలంలోనే కుటుంబంలో చాలా చిక్కులు ఏర్పడ్డాయి. తండ్రి మరణించాడు. దాయాదులు ఆస్తిని కాజేశారు. సంసారం చితికిపోయింది. ఆర్థికంగా చాలా క్లిష్ట పరిస్థితి యేర్పడింది. తాను చదువుకుంటూ ఉన్నందువల్ల సంపాదించే స్థితిలో లేడు. ముందుకూడా ఉద్యోగంచేసి ధనం సంపాదించవలెనని సంకల్పం నరేంద్రుడికి లేనే లేదు. మరి కుటుంబ నిర్వహణ జరిగే మార్గం ఏది?

కొంతసేపు నరేంద్రుడికి ఏమీ తోచలేదు. తర్వాత ఒక చక్కని ఉపాయం తట్టింది. పరమహంస వద్దకు పోయి ఆయనను ప్రార్థిస్తే ఏ లోపంలేకుండా ఆయన చేయగలరని తోచింది. వెంటనే నరేంద్రుడు ఆ మహాయోగి దగ్గరకు పోయి తన కుటుంబ పరిస్థితులను తెలియజేసి, వారి జీవయాత్ర కష్టములు చిక్కులులేకుండ కొనసాగేటట్లు అనుగ్రహించవలెనని ప్రార్థించెను.

'నాయనా! అంతా ఆ దేవి అనుగ్రహం! ఆమె ఎలా తలిస్తే అలాగే జరుగుతుంది. నేనూ ఆమెను ప్రార్థించవలసిందే! నీకు దేవి కొత్త కాదు. నీ కోసం నేను ప్రార్థించేకన్న నీవే ఆమెను ప్రార్థించడం మేలుకదా!' అని ఆయన చెప్పారు. వెంటనే నరేంద్రుడు కాళీమాయిగుడిలోనికి పోయి ఆమెను ప్రార్థించాడు — అయితే కుటుంబ విషయాలను గురించీ, డబ్బును గురించీ కాదు. తనకు నిశ్చలమైన భక్తినీ ముక్తినీ అనుగ్రహించాలనే ప్రార్థించాడు. ఎన్నిసారులు ప్రార్థించినా అదే ప్రార్థన.

తర్వాత నరేంద్రుడు పరమహంస వద్దకు రాగా, ఆయన 'దేవికి మీ కుటుంబ విషయం తెలియజేసి, ప్రార్థించావా?' అని ప్రశ్నించారు. నరేంద్రుడు విభ్రాంతి పోయాడు. దేవిని చూడగానే అతనికి తన కుటుంబ పరిస్థితి, మిగిలిన లౌకిక విషయాలూ పూర్తిగా మరపునకు వచ్చాయి. అందువల్ల తను ఆర్థిక పరిస్థితిని చక్కజేయాలని నరేంద్రుడు దేవిని ప్రార్థించనే లేదు.

ఈ విషయాన్ని పరమహంస, నరేంద్రుడు చెప్పకుండానే గ్రహించి చిరునవ్వు నవ్వి 'నాయనా! నీవు ఆ విషయాన్ని గురించి దేవిని ప్రార్థించలేవు. నాకు తెలుసు. నువ్వు చెప్పకపోయినా దేవి గ్రహించగలదులే! భక్తుని భావాన్ని ఆమె మన్నించే తీరుతుంది' అని అన్నాడు.



సీరియల్

సి. ఆనందారామం

జరిగిన కథ

పారిజ ఆ వూరికి కొత్తగా వచ్చింది. రామచంద్రని ఆకర్షించింది. అతనిని ఇంటికి ఆహ్వానించింది. ఆమె వివరాలు సేకరిద్దామనుకున్న రామచంద్ర ప్రయత్నం ఫలించదు. పారిజ అతనిమీద అనురాగాన్ని ప్రకటించినా అర్థం చేసుకోలేకపోతాడు. అతనికి తెలిసిందల్లా ఒకటి. ఆమె మెడలో నల్లపూసలున్నాయి. ఆమెకి పెళ్ళయింది. తను దూరంగా వుండాలి అని. అతను అనుకోకుండా ఆమెకు దగ్గరవుతాడు. ఆమెతో పొలాలమధ్య తిరుగుతాడు. నల్లపూసల్ని జడదాకి అటు కొన్నాని తెలిసినతర్వాత ఆమె గత చరిత్ర ఏమిటో తప్పక తెలుసుకోవాలనుకుంటాడు..

3

మొట్టమొదటి కూతురు మొదటి పుట్టినరోజు పండగ అతివైభవంగా జరుపుతోంది పార్వతి—సత్యన్నారాయణగారికి ఊళ్లో చాలామందిని తెలుసు—ఆ కారణంచేత ఆహ్వానితులు చాలామందే వచ్చారు — వాళ్ళందరి ఆదరసత్కారాలు చూడలేక సతమతమయిపోతోంది. అప్పటి కావిడ ఆరునెలల గర్భిణి —పంపమ్మరాలు గనుక ఏడాది నిండని పాపను చూసుకోవడానికి ఆయా ఉంది గనుక ఆవిడ మరీ అంత నలిగిపోలేదు— అయినా ప్రయాసగానే ఉంది. ఈ సందట్లో కళ్యాణి ఆవిడకంటే కనలు ఆనలేదు. ధగధగలాడే రవ్వల నెక్లెస్‌లూ, తళతళలాడే పట్టుచీరలూ రాజ్యం చేస్తున్న ఆ వాతావరణంలో, నూలుచీరతో, మెడలో నల్లపూసలతో ఉన్న కళ్యాణి ఎవరికంటి కానుతుంది ?

కూర్చొని కూర్చొని చివరకు తాంబూలానికైనా వోచుకోక విసిగి లేచింది కళ్యాణి—

ఎవరో రవ్వల నెక్లెస్ పావిడతో మాట్లాడుతోన్న పార్వతిని సమీపించి 'నేను వెళ్తున్నాను—' అంది.

పార్వతి ఏదో పెద్ద త్యాగం చేసేస్తున్నట్లు ఒక్క క్షణం ఇటు తిరిగి 'మంచిది—' అని మళ్ళీ వెంటనే అటు తిరిగిపోయింది—

అవమానంతో కళ్యాణి కళ్లలో నీళ్లు తిరిగిపోయాయి—భారంగా ఇంటికి చేరుకుంది.

వెక్కివెక్కి ఏడుస్తోన్న కళ్యాణిని చూసి గాభరాపడ్డాడు శంకరం—దగ్గరగాచేరి లాలనగా శిరసు నిమురుతూ 'కళ్యాణి! ఎందుకీ దుఃఖం? నీ చిరునవ్వే నా బలంగా బ్రతుకుతున్నాను — కళ్ళు తుడుచుకో ! ఏమిటిది?'

కళ్యాణి తెప్పరిల్లి జరిగిందంతా చెప్పింది—

ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చాడు శంకరం—

'పిచ్చిదానా! జరగవలసినట్లే జరిగింది— దీనికి బాధపడతావెందుకు? పెద్ద ప్లీడర్ గారి భార్య ఆవిడ — ఆయనక్రింద గుమస్తాగా పనిచేస్తున్న నా భార్యవి నువ్వు— ఆవిడ అహంకారమంతా నీ దగ్గిర కాక మరెవరిదగ్గిర చూపిస్తుంది?'

అనునయంగా అన్నాడు శంకరం—

ఆలోచిస్తూ కూర్చుంది కళ్యాణి—

ఆ రాత్రి శంకరం కళ్యాణిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకోబోతే కళ్యాణి ఎడంగా జరిగింది—

'అదేం కల్యాణీ! మీదవాణ్ణని పిచ్చ్యాడా లోకువగా ఉందా?' చిన్నబుచ్చుకుంటూ అన్నాడు—

'ఛీ ఛీ! అదేంకాదు. నే వొక్క విషయం చెప్తాను—అర్థం చేసుకుంటారా?'

'నీ మాట నే ఏ విషయంలో కాదన్నాను? అంత కాదనవలసిన మాటలు నువ్వు చెప్పవుగా! ఏమిటే?'

'మనం కనీసం రెండువేలయినా బేంక్‌లో వెయ్యగలిగేవరకూ మనకు పిల్లలొద్దు—'

'రెండువేలా? మనమా? నీకు పిచ్చా?'

'పిచ్చి కాదు — మనిద్దరమే అయితే ఎలాగో ఒకలా పొదుపు చెయ్యగలము— మూడేళ్ళు లేక నాలుగేళ్ళు కష్టపడితే కాస్త పోగుచెయ్యలేమా? ఆలోచించండి— అంత మరీ దరిద్రం కడుపుకుపోతుంటే పిల్లలు లేకపోతే మాత్రమేం? క్షమించండి —మిమ్మల్ని చిన్నబుచ్చటాని కవటంలేదు— ముందాలోచన లేకుండా పిల్లల్ని కని వాళ్ళను సరిగ్గా పెంచలేక మనకీ, దేశానికీ కూడా ఒక భారంగా తయారు చెయ్యటం నా కిష్టంలేదు—'

'దేవిగారు చదువుకున్నవారు — ఈ బీద వాడి అదృష్టం పండి నన్ను వరించారు, తమ సెలవు—'

నవ్వుతూ అన్నాడు శంకరం—

'హమ్మయ్య! మీ రీ మాత్రం అర్థం చేసుకుని నాతో సహకరించగలిగితే చాలు— మనం బీదవాళ్ళమయినా మన పిల్లల్ని వృద్ధిలోకి తేగలను—'

శంకరం తృప్తిగా నవ్వి కల్యాణిని ముద్దుపెట్టుకుని అప్పటికప్పుడు చెప్పులు తొడుక్కుని బయలుదేరాడు ఫేమిలీ ప్లానింగ్ డాక్టర్ దగ్గిరికి—

పార్వతికి ఇద్దరు కూతుళ్ళు పుట్టారు— తరువాత ఒక కొడుకు—ఏడాది ఏడాదికీ కాన్పు రావడంతో మనిషి బాగా నీరసించి పోయింది—అన్తమానూ నడుం నొప్పి అనో కాళ్ళ నొప్పులనో మూలగటం అలవా టయిపోయింది—

మూడో కొడుక్కు ఏడాది నిండీనిండ కుండానే మళ్ళీ వాంతులు చేసుకోవటం ప్రారంభించింది పార్వతి—

'అదేమిటే! మొన్నటివరకూ మూలుగు తూనే ఉన్నావుగా?' వింతగా అడిగాడు సత్యనారాయణ—

'నిన్న కులాసాగానే ఉన్నాగా!'

సగం నవ్వుతో సగం నీరసంతో అంది పార్వతి—

పార్వతి అనారోగ్యం మరింత ఎక్కు వయింది—సత్యనారాయణ ఇంట్లో అడుగు పెట్టేసరికల్లా ఒకమూలనుంచి పెద్దపిల్లల బాక్సింగ్‌లూ, మరోమూలనుంచి ఎడపిల్లల ఏడుపులూ, మరో పక్కనుంచి పసివాడి మలమూత్రాది సంబంధమైన చిరాకూ, పడకగదిలోంచి భార్య మూలుగూ ఒక్క సారిగా చుట్టుముట్టేవి. ఇంటి కెందు కొచ్చానా అనిపించేది— సత్యనారాయణ సహ జంగా కులాసా పురుషుడు— స్వార్థపరుడు— పగలంతా ఎంతో శ్రమపడిన అతని శరీరం సహజంగానే విశ్రాంతిని, కులాసానూ కోరేది —ఇంట్లో వాతావరణం అందుకు ఏమాత్రం అనుకూలంగా ఉండేది కాదు— సమస్యలను ఎదుర్కోలేని అనేకులు బలహీనుల్లాగే అతనూ ఎస్కేపిజమ్‌ను ఆశ్రయించాడు— తన సమస్యలకు మూలమేమిటో ఆలోచించి వాటిని పరిష్కరించుకునే బదులు తాగు డునూ, వేశ్యలనూ ఆశ్రయించాడు అసలు సమస్యలనే మరిచిపోటానికి—

ఖర్చులు పెరిగాయి—వ్యసనాలతో పను కటి ప్రాక్టీస్ తగ్గింది — కుటుంబంలో దర్జా మాత్రం తగ్గలేదు— ఇంట్లో పసి పిల్లల దగ్గిరనుంచి ఎవరు ఎక్కడికెళ్ళినా కారువిగాదే వెళ్ళాలి—ఏ కొత్త సినిమా వచ్చినా ఇంటిల్లిపాదీ కారులో హైక్లాస్ కెళ్ళితీరాలి—ఎవరింట్లో పేరంటమయినా అప్పటికప్పుడు పార్వతి కొత్తచీర—ఖరీ దైనది కట్టుకోవాలి—పిల్లలందరికీ మంచి మంచి బట్టలూ, మేజోళ్ళూ, బూట్సు ఉండాలి—ఒక వంటమనిషి, ఒక మాలీ, డ్రైవరికి మరోమనిషి ఉండక తప్పదు—

మొట్టమొదటిసారిగా ఒక [illegible] అన్నాడు సత్యన్నారాయణ—

నాలుగేళ్ళయింది — అయిదువందలైనా పోగుచెయ్యలేకపోయారు కల్యాణీ శంకరం దంపతులు—

'మనకి పిల్లల్ని చూసుకునే [illegible] లేదేమో?' అన్నాడు బెంగగా శంకరం—

'ఛ! అలా అధైర్యపడకండి—ఈ క్లర్కి గుమస్తా ఉద్యోగం బొత్తిగా ఎదుగు బొదుగు లేకుండా ఉంది — మరో ఉద్యోగం చూసుకోరాదూ! ఏమైనా [illegible]



బ్యాంక్‌లో ఉన్నాక కాని పెళ్ళి లొద్దు—అవలు లేకపోయినా సరే!'

అనుకోకుండా కాకినాడలో ఇంతకంటె కాస్త మంచి ఉద్యోగం దొరికింది శంకరానికి — శంకరం కళ్యాణి కాకినాడ వెళ్ళి పోయారు—

అంతమంది పిల్లలతో రోగాలతో పిల్లలను అదుపులో పెట్టడం చేతకాలేదు పార్వతికి — ఒక్కళ్ళకైనా చదువు సరిగ్గా అబ్బలేదు — అందరూ ఆడపిల్లలే మూడో వాడు తప్ప — పద్నాలుగేళ్ళు వచ్చినా ఆరోక్లాసులోనే ఉన్నాడు—

పెద్దపిల్ల పెళ్ళికెదిగింది — గొప్ప సంబంధం చూసి ఎనిమిదివేల కట్నంతో పెళ్ళిచేసారు — రెండెకరాలు హరించుకు పోయింది — లాంఛనాలూ మనుగుడుపులూ వీటికి మరో రెండెకరాలు కరిగిపోయాయి—

ప్రాక్టీస్ ఇంచుమించు పడిపోయింది — విస్కీ బాటిల్ దగ్గిర లేకపోతే రోజు గడవటంలేదు సత్యన్నారాయణకి—

పెద్దమ్మాయి పురుటికొచ్చింది — ఇంట్లో రెండు ఉయ్యాలలు వెలిసాయి — ఒకటి కూతురిబిడ్డకి, మరొకటి తల్లి బిడ్డకీ—

రెండో కూతురు పెళ్ళికెదిగింది — ఈ పెళ్ళికూడా ఘనంగానే చేసారు — కొడుకు చిల్లి రౌడీలా తయారయ్యాడు — వేశ్యలు వాళ్ళ రానివ్వలేదు డబ్బులేదు గనుక — త్రాగుడును మాత్రం వదిలించుకోలేక పోయాడు సత్యన్నారాయణ — ఆ పూటకు ఇంట్లో బియ్యంలేకపోయినా సరే, బార్‌కి మాత్రం వెళ్ళటం మానలేకపోతున్నాడు — రెండో అల్లుడు 'అదికావాలి' 'ఇదికావాలి' అని ఉత్తరాలు పంపుతూ సతాయిస్తూనే ఉన్నాడు—

పార్వతి మళ్ళీ కడుపుతోంది—

ఈసారి పురుడు సవ్యంగా రాలేదు — శిశువు గర్భంలోనే చచ్చిపోయింది—ఆపరేషన్ చేసి తియ్యవలసి వచ్చింది—

'ఇంక నీకు పిల్లలు పుట్టరు—' అంది లేడీ డాక్టర్—

'హమ్మయ్య!' అనుకుంది పార్వతి— ఇంతఅవస్థ పడకుండానే ఇలా 'హమ్మయ్య!' అనుకునే అవకాశం ఉందని గుర్తించలేని అమాయకురాలు—

పెద్దకొడుకు రౌడీ — అయితే చిన్న

చీకటి కడుపున ...

కొడుకు రోగిష్టి—

మూడో కూతురికి కూడా నానా అవస్థ పడి గొప్పసంబంధమే చేసారు — అక్కడితో ఆస్తంతా పూర్తిగా హరించుకుపోయింది— మర్యాదలు సరిగా జరగనందుకు మూడో కూతుర్ని అత్తవారు సతాయిస్తున్నారని తెలిసినా కళ్ళనీళ్ళు పెట్టుకోవటం తప్ప ఏమీ చెయ్యలేకపోయింది—

పండగలకు పిలవటంలేదని, చివరకు పసుపు కుంకుమయినా పెట్టటం లేదనీ కూతుళ్ళు దెప్పిపొడుపుగా ఉత్తరాలు రాస్తున్నా సమాధానం కూడా రాయకుండా ఊరుకుంది—

పెద్దకొడుకు ఇంటికి వచ్చినప్పుడు వస్తాడు లేనప్పుడు లేదు — అతడు ఇంటికి రాలేదంటే బెంగకంటె వస్తే ఎలాగనే భయమే ఎక్కువ పార్వతికి—

ఎప్పుడో వచ్చి ఉన్న అరగంటలోనూ ఇల్లంతా నరకంలా మార్చి, మిగిలిన వాళ్ళ గురించిన ఆలోచనలేకుండా ఇంట్లో ఏముంటే అది తినేసి వెళ్ళిపోయేవాడు రవి— అందుకని అతను రాకుండా ఉంటేనే నా గుండు నెనిపించేది పార్వతి ప్రాణానికి—

రోగిష్టివాడయినా నెమ్మదస్థుడయిన చిన్నకొడుకు మాధవ్ మీదే ప్రాణాలు పెట్టుకు బ్రతుకుతోంది పార్వతి—

* * *

పదమూడేళ్ళు నిండీ నిండకుండానే ఇంటెడు చాకిరి నెత్తినేసుకుని నోరు మూసుకు చెయ్యటం అలవాటయిపోయింది నాలుగో కూతురు వారిజకి—

ఇంటిపనే కాదు—తండ్రి అర్థం పర్థం లేని వాగుడూ, రోగిష్టితల్లి నిష్కారణమైన సణుగుళ్ళూ కూడా అలవాటై పోయాయి—

తమ ఇంటిపక్కనే ఉన్న యశోదమ్మ గారితో పరిచయం చేసుకుంది వారిజ— ఆవిడదగ్గిర నవలలు తీసుకుని తెగ చదివేది— ఆ నవలలే ఆమెకి అనునిత్యమూ తనను చుట్టుముట్టే అనేక సమస్యలను తాత్కాలికంగా మరిపించేవి—తన తండ్రి సమస్యలనుండి త్రాగుడులోకి పారిపోయి నట్లు ఆపిల్ల తన చికాకుల్లోంచి పుస్తకాల్లోకి పారిపోయేది—

అప్పుడప్పుడు యశోదమ్మ ఇంటికి బంధువులొస్తూ ఉండేవారు—అప్పుడల్లా యశోదమ్మ వారిజను సాయానికి పిల్చేది— వారిజ యశోదమ్మకు ఎంతో సాయం చేసేది ఓపిగ్గా. యశోదమ్మకు జాలేసి వారిజ చేతిలో ఒక రూపాయి పెట్టేరి— మొట్టమొదటిరోజున వారిజ ఆ రూపాయి సంబరంగా తల్లిచేతుల్లో పెట్టింది—ఆ రూపాయి చూసి, అదెలా వచ్చిందో విన్న తరువాత బావురుమని ఏడ్చింది పార్వతి— ఏదో ఆవేదన కడుపును మెలిపెట్టేయగా తన క్షోభ తనకే అర్థంకాక కూతురిమీద విరుచుకుపడింది—

'పాపిష్టిదానా! చివరకు ముష్టిదాని వయ్యావా? అక్కడ ఇక్కడా చాకిరీలు చేసి డబ్బు లడుక్కుంటున్నావా? సిగ్గులేదూ— ఇంత బ్రతుకూ బ్రతికి...'

'నే నడగలేదు--ఆవిడే ఇచ్చారు...' బెదురుగా అంది వారిజ—

'ఇస్తే మాత్రం తీసుకోవటమేనా? ఫో అవతలకు ఫో!'

రూపాయి కొంగున కట్టుకుంటూ కసిరింది పార్వతి—

వారిజ తలవంచుకుని ఇవతలకు నడిచింది—

ఒక నెలరోజులు గడిచాయి—ఇంట్లో బియ్యం ఒక్క గింజకూడా లేదు—

'వారిజా! నీదగ్గిర డబ్బులేం లేవూ?' సిరసంగా అడిగింది పార్వతి—

'నాదగ్గిరా!—నాదగ్గిరెలా ఉంటా యమ్మా!'

'యశోదమ్మగా రియ్యలేదూ!'

'నువ్వు తీసుకోవద్దన్నావుగా!'

'అంటే! బోడిపౌరుషం! ఏం చూసుకుని, మీ అయ్య సంపాదన చూసా? మీ అమ్మ ఐశ్వర్యం చూసా? తినటానికి తిండి లేక కడుపులు మాడుతున్నా పౌరుషానికి తక్కువలేదు—వంట ఎలా వండాలి? ఈ పూట ఏం పెట్టను మీ కందరికీ? మాధవను ఎలా ఊరుకోబెట్టను?'

కళ్ళలో నీళ్ళు తిరిగిపోతున్నాయి—వారిజ లేచి తన పాత పరికిణీ మడతల్లో దాచిన రూపాయి తీసి తల్లికిచ్చింది—ఒక్కమాట మాట్లాడకుండా అందుకుంది పార్వతి— కళ్ళనీళ్ళు మాత్రం ఆగకుండా స్రవించాయి—

అయిదోకూతురు లత అప్పుడే ఆకలి అంటూ ఏడ్చి ప్రారంభించింది. విసుగుతో దానొక్క మొట్టు అంటించి అవతలకు నడిచింది పార్వతి—

ఇల్లెగిరిపోయేలా రాగాలు పెడుతున్న లతను బుజ్జగించడానికి ప్రయత్నించసాగింది వారిజ—

ఆపిల్ల మరింత పెంకెగా వారిజను చేతులతో కాళ్లతో కొట్టింది— ఆ దెబ్బ లన్నీ సహించి ఎక్కడో మారుమూల ఉన్న కాసిని అటుకులు లత ముందు పోసి లతను ఊరుకోబెట్టేసరికి బ్రహ్మలు దిగి వచ్చారు వారిజకి—

తరువాత అప్పుడప్పుడు పార్వతికి వారిజ ఒకటే, అర్థం చాలాసార్లొచ్చింది— ఎలా వచ్చిందని పార్వతి అడగలేదు - వారిజ చెప్ప లేదు—

ఈమధ్య వారిజ అతి కష్టంమిద డబ్బు కూడబెట్టుకుంటోంది—ఒక్క టెర్లిన్‌చీర కొనుక్కోవాలని—ఒక్కటంటే ఒక్కటి—పాతిక రూపాయలు పెడితే కొత్త నాసి రకంది వస్తుందిట! ఎలాగైనా ఒక్క చీర కొనుక్కోవాలి—పదిహేను రూపాయలు పోగు చెయ్యగలిగింది — మిగిలిన పదీ ఎలావస్తాయి? వారిజ కోర్కె విన్న యశోదమ్మ జాలి పడింది—వారిజ సంతోషానికి అవధులులేవు—జ్ఞానం వచ్చాక మొదటిసారిగా అంతటి ఆనందాన్ని అనుభవించింది—

ఆరోజు మామూలుగా తమ్ముణ్ణి హాస్పిటల్‌కు తీసికెళ్లింది—పరీక్షచేసి మందు రాసిచ్చాడు డాక్టర్—ఆ మందు చీటి పట్టుకుని మందులిచ్చే కౌంటర్ దగ్గర కెళ్లింది—

'ఈ మందు అయిపోయిందమ్మా! స్టాక్ లేదు—'

అంటూనే తన బాధ్యత తీరిపోయినట్టు మరొకళ్లని పిలిచాడు కౌంటర్‌లో వ్యక్తి—

ఉసూరుమంటూ చీటీతో సహా ఇంటి కొచ్చింది వారిజ—సంగతి విన్న పార్వతి కృంగిపోయింది—

'ఎలాగే! వాడి జ్వరం అసలే తీవ్రంగా ఉంది — మందు కూడా లేకపోతే ఎలా?'

వారిజ సమాధానం చెప్పలేదు—ఏం చెప్ప గలదు?

వారిజ టెర్లిన్ చీరకోసం పదిహేను రూపాయలు కష్టంమీద దాచుకున్న సంగతి తెలుసు పార్వతికి—

'పోనీ ఈ మందు బజారులో కొనుక్కొస్తే?...'

అనలేక అనలేక అంది పార్వతి—

ఉలిక్కిపడింది వారిజ—దీనంగా తల్లి వంక చూసింది—

పార్వతికి కడుపులో తిప్పినట్లయింది—

'వద్దులే! ఊరికే అన్నాను— వీడిరోగం, వారోగం ఒకనాటితో పోయేవి కావు-నువ్వు చీరకొనుక్కో!' అంటూనే కరువుతీరా ఏడవటానికి అక్కడినుంచి వెళ్ళిపోయింది — ఒక గంట గడిచిన తరువాత తల్లిదగ్గరకు వచ్చింది వారిజ — మాధవ నీరసంగా మూలుగుతున్నాడు—

'సాయంత్రంవెళ్ళి మందు కొనుక్కొస్తానమ్మా!' మాధవ్‌ను పంకవేసుకుంటూ అంది వారిజ—

పార్వతి ఏ సమాధానమూ చెప్పలేదు— శూన్యంగా చూసింది—సాయంత్రం బజారు కెళ్ళడానికి తయారయి పెట్టె తెరిచిన వారిజ గుండె గుభిల్లుమంది—

తన పాతబట్టలు చిందరవందరగా ఉన్నాయి—వాటిలో దాచిన డబ్బులేదు—

గాభరాగా చూస్తోన్న వారిజకు త్రాగిన మత్తులో నవ్వుతో సమీపించాడు సత్యన్నారాయణ—

'ఏ డబ్బేనా! నేను తీసానే! అప్పుగా తీసుకున్నానే! ఇచ్చేస్తాను—'

'నాన్నా!' వెక్కి వెక్కి ఏడ్చింది వారిజ—

'ఛీ! ఏడుస్తావెందుకే! అప్పనవా! ఇస్తానే! మీ అమ్మని కార్లలో తిప్పానే! మీ కందరికీ పట్టుపరికిణీలు కొన్నాను — మీ అక్కలకు వేలువేలు పోసి పెళ్లిళ్లు చేసాను—ఒక్క పదిహేనురూపాయలు కాకి తీర్చనా! నమ్మకంలేదూ నాకో?'

బావురుమని ఏడ్చాడు సత్యనారాయణ—

కళ్లప్పజెప్పి నిల్చుంది వారిజ—విసురుగా వచ్చింది పార్వతి—

'ఒక్క చీర తీసుకుందామని అది అడుగున దాచుకున్న డబ్బు ఊడ్చుకున్నావు—నమ్మకం లేకేం! నిన్ను నమ్ము బట్టే ఈ గతికొచ్చాం—కనీసం నా నగలు నీకియ్యకుండా దాచుకున్నా ఈవాడు నా పిల్లలకి ఇంత తిండయినా దొరికేది—నువ్వెప్పుడో ఇస్తావు ఆ డబ్బు— కాని మాధవకి మందెలా?'


'మాధవ్ మందు! ... నేను తెస్తాను మందు—ఏదీ వారిజా! ఆ చీటీ తే!'

వారిజ చేతులోంచి మందు చీటీ లాక్కుని గబగబా అక్కడినుండి వెళ్లిపోయాడు సత్యన్నారాయణ—

సత్యన్నారాయణతిరిగివస్తాడని ఏకోశానా నమ్మకం లేకపోయినా, పార్వతి, వారిజ రాత్రి పదింటివరకూ అతనికోసం ఎదురు చూస్తూనే ఉన్నారు — పన్నెండుగంటలకి శాశ్వతంగా కళ్ళు మూసాడు మాధవ —

తల పగలకొట్టుకుని ఏడ్చింది పార్వతి

బెదిరిపోతున్న లతను బుజ్జగిస్తూ కుళ్లికుళ్లి ఏడ్చింది వారిజ—ఆమరునాడు బాగాపొద్దెక్కాక వచ్చాడు సత్యనారాయణ—



తనురాగానే పార్వతి తనమీద విరుచుకుపడుతుందని భయపడుతూ వచ్చిన సత్యనారాయణకి పార్వతి ఏమీ అనకపోవటం ఆశ్చర్యం కలిగించింది—తేలిగ్గా నిట్టూర్పు విడిచి పార్వతి దగ్గరగా వచ్చాడు—

'మాధవ్‌కు మందు తెచ్చాను పార్వతీ! భద్రంగా వే తెస్తోంటే దార్లో సైకిల్ తగిలి పగిలిపోయింది—

మళ్ళీ వెళ్ళాను— మళ్ళీ తెచ్చాను—'

మధ్యలో పినుగ్గా అడ్డు తగిలింది —

'ఈసారి నా పాలిటి శనిదేవత అడ్డు తగిలి వలికిపోయింది—'

'అరె! నీకెలా తెలుసు?'

ఆశ్చర్యపోయాడు సత్యనారాయణ—

'కానీ దిగులుపడకు పార్వతీ, మందు రేపు తెస్తాను—మంచిమందు—దుకాణాలన్నీ తిరిగి...'

'మందు గుణించిన దిగులింక అక్కర్లేదు— మాధవ రాత్రి చచ్చిపోయాడు—'

సత్యనారాయణ ముఖం పాలిపోయింది కొన్ని క్షణాలే! అంతలో విరగబడినవ్వాడు—

'వచ్చాడా! బ్రతికిపోయాడు—హమ్మయ్య—ఇంక మందక్కర్లేదు—గుండెలు బ్రద్దలయ్యేలా మూలగడు—వాడి బాధలన్నీ తీరిపోయాయి—మరి, ఇంక నా బాధ లెప్పటికి తీరతాయో!'

అక్కణ్ణుంచి పారిపోయింది పార్వతి—

* * *

'పార్వతీ మన వారిజకి సంబంధం నిశ్చయించేసాను' —. సంబరంతో అన్నాడు సత్యనారాయణ—నమ్మలేనట్లు చూసింది పార్వతి—

'నిజం పార్వతీ! నిజం—మనకేం ఖర్చు లేదు— ఖర్చులన్నీ వాళ్ళవే!'

'ఎవరు పెళ్ళికొడుకు?'

'శర్మ అని చాలా బుద్ధిమంతుడులే! జిల్లా కోర్టులో హెడ్ గుమస్తాగా పని చేస్తున్నాడు—'

'నిజంగానా! అతనికి కుంటో, గుడ్డో లేదు కదా!'

'భలేదానివే! నిక్షేపంలా వుంటాడు—

'ఖర్చులన్నీ వాళ్ళవే అన్నారా?'

'ఆ! ఇంకా నాకే ఒక వెయ్యి ఇస్తానన్నాడు—'

చటుక్కున అనేసి నాలుక కరుచుకున్నాడు—గతుక్కుమంది పార్వతి—

చీకటి కడుపున ...

'ఎన్నేళ్ళూ! పెళ్ళికొడుక్కి?' అంది—

'వాడు యాభై అంటాడు—కానీ నాకు తెలుసులే యాభైరెండన్నా ఉంటాయి—ఆమాత్రం కనిపెట్టలేనా?' తన తెలివికి తనే మురిసిపోయాడు సత్యనారాయణ—

క్షణకాలం స్థాణువులా నించున్న పార్వతి గొంతు పెగుల్చుకుని —

'యాభైయేళ్ళు పైబడ్డవాడికి పెళ్ళి కావలసివచ్చిందా?' అంది—

తను తీసుకొచ్చిన సంబంధాన్ని తను సమర్థించుకోవటం న్యాయమనిపించింది సత్యనారాయణకి—

'వాడికోసమా! ఆ మొదటి భార్య ఊరికేపోకుండా, నలుగురు పిల్లల్ని కని మరీ పోయింది— ఆ పిల్లలందర్నీ వాడెలా చూసుకోగలుగుతాడు? ఏం చెయ్యాలి పెళ్ళి చేసుకోక?'

కళ్ళప్పగించి నిలబడింది పార్వతి—

'ఏం బాగులేదా?'

పార్వతిని చూసి నిరసంగా అన్నాడు—

'చాలా బాగుంది—వారిజకి చెప్పండి—పొంగిపోతుంది—'

'అహ! నువ్వే చెప్పు—'

'ఏం? ఇంత బాగున్న విషయాన్ని కూతురికి చెప్పడానికి భయమేం?'

'అది కాదు పార్వతీ! ఇంతకన్నా ఈ స్థితిలో ఎక్కణ్ణుంచి తేగలను? నువ్వు చెప్పవా?'

'ఏం చెప్పను? ఎలా చెప్పను? ఉడుకు మించిన శక్తితో కుటుంబాన్నంతా నిర్వహిస్తున్న దానిని—

'నీ గొంతు కొయ్యమంటావా అమ్మా!' అని అడగనా?'

వెక్కివెక్కి ఏడ్చింది పార్వతి—

తల వంచుకుని వెళ్ళిపోయాడు—

కానీ ఈ సంగతి ఎవరూ చెప్పకుండానే వారిజకి తెలిసిపోయింది — ఆ మాటలన్నీ వినటంవల్ల— తరువాత నెమ్మదిగా తల్లి దగ్గిర కూర్చుంది—

'అమ్మా! ఎలాగైనా నాన్నకు నచ్చజెప్పు—ఈ పెళ్ళి వద్దని—'అంది ఎలాగా తల్లి తనవైపేకదా అన్న ఆశతో—

శారీరక మానసిక బాధలతో చితికిపోయిఉంది పార్వతి—

'ఏం?' ఎందుకొద్దూ? నీ దౌర్భాగ్యానికి ఇంతకంటె మంచి సంబంధం ఎక్కడ తెస్తామనుకుంటున్నావ్?' కసిరింది గట్టిగా—

బావురుమంది వారిజ—పార్వతి కళ్ళు చెరువులయ్యాయి — వారిజను దగ్గరగా లాక్కుని గుండెల్లో అదుముకుంది—

'ఏడవకమ్మా! ఇంత కన్నా కష్టాలేముంటాయి? పోనీ అక్కడయితే కడుపు నిండా తిండి, కట్టుకుందుకు బట్టా అయినా దొరుకుతుందేమో! ఇప్పట్లో నీ పెళ్ళి చెయ్యగలమా? కనీసం పెళ్ళి ఖర్చులయినా భరించగలమా? ఇది తప్పేలా లేదు—'

వారిజ ఇంక మాట్లాడలేదు—దుఃఖాన్ని మింగెయ్యగలగటం వారిజకి బాగా అలవాటయిపోయింది—చిన్నప్పటినుండి వారిజ తన కిష్టంలేని వెన్నో సహిస్తూ వచ్చింది—

అమ్మ తనను నిష్కారణంగా తిట్టే నోరెత్తలేదు— ఒక్క టెర్లిన్ చీర కొనుక్కోవాలని తను దాచుకున్న డబ్బు తండ్రి లాక్కుంటే కన్నీళ్ళు కార్చలేదు — యశోదమ్మగారు తనకు కొనిపెట్టిన రిబ్బన్లు లత పెట్టేసుకుంటే చిరునవ్వు నవ్వింది— ఉప్పూ, గొడ్డుకారమూ అన్నంలో వేసుకు తిని, కాస్త కూస్త, కూర పచ్చడి మిగిలినవాళ్ళకి పంచింది—నీళ్ళ మజ్జిగకయినా ఆశపడకుండా పెరుగుబిళ్ళ లత చేతిలో వేసింది—

అన్నీ సహించగలిగింది. కానీ తనను ముసలివాడి కిచ్చి కట్టబెడ్తానంటోంటే మాత్రం భరించలేకపోయింది.

మిగిలిన ఏ విషయంలోనూ ఎలాటి ఆశలూ లేకపోయినా వైవాహిక జీవితం మీద చాలా ఆశలు పెంచుకుంది వారిజ— యశోదమ్మగారి దగ్గిర తెచ్చుకున్న నవలలు చదివి చదివి తన జీవితం కూడా అలా ఉంటుందని కలలు కనేది.

తనకు తన జీవితంమీద విసుగుపుట్టి ఏ రైలు క్రిందో పడటానికి వెళ్తుంది. సరిగ్గా రైలు వచ్చేసమయానికి ఎవరో అందమైన, డబ్బున్న యువకుడు తనను రక్షిస్తాడు. తరువాత అతడు తనను గాఢంగా ప్రేమిస్తాడు—ఆ తరువాత పెళ్ళి—

తను పరధ్యానంగా నడుస్తూ ఉంటుంది [illegible]దో కారు కింద పడిపోతుంది. ఆ

కారులో అందమైన యువకుడు ఉంటాడు. పడిపోయిన తనను తీసుకెళ్ళి హాస్పిటల్లో చేర్పిస్తాడు. స్వయంగా దగ్గరుండి సపర్యలు చేస్తాడు అది ప్రేమగా పరిణమిస్తుంది.

ఇలా సాగిపోయేవి వారిజ ఆలోచనలు— బ్రతుకు బరువునుండి ఎప్పటికప్పుడు ఇలాటి బంగారు కలల్లోకి జారిపోయే వారిజ తన బంగారు కలలు ఇంత దారుణంగా విధ్వంస మయిపోవటం సహించలేకపోయింది. అయితే ఈ కలలు వాస్తవికజీవితంలో ఎలా ఆకారం పొందుతాయనేది కూడా ఆమె ఊహకందని విషయమే. ప్రయత్నపూర్వకంగా ఆ కలల్ని నిజం చేసుకునే సాహసం మాత్రం వారిజలో లేదు—

* * *

వారిజ ఎప్పుడూ కారు హారన్ వినీ వినగానే ప్రక్కకు తప్పుకునేది— ఏనాడూ కారు క్రింద పడటానికి ప్రయత్నించలేదు సరికదా, వట్టాలదగ్గిరికి కూడా వెళ్ళ లేదు—

తన జాగ్రత్తమీదే తనకి కోప మొచ్చింది వారిజ కిప్పుడు—కానీ ఇప్పుడెలా? ఒక వేళ కారు క్రింద పడటానికి వెళ్తుందే అనుకో! ఆ సమయానికి అందమైన యువ కుడు రావద్దూ? లేక - నిష్కారణంగా చచ్చిపోతే!—చావటం ఇష్టంలేదు వారిజకి— సరిగ్గా ఇలాంటి సమయంలో వచ్చింది వారిజ స్నేహితురాలు మాధవి—

మాధవి సినిమాలలో పాటలు పాడు తుంది—వారిజ సంగతంతా విని నీ పాట బాగుంటుందిగా! పోనీ నువ్వూ సినిమా లలో ప్లేబ్యాక్ పాడతావా? నేను సహాయం చేస్తాను—' అంది —

వారిజ ఆలోచనలో పడింది—

ఇంట్లో ఎవ్వరూ ఇందుకు వప్పుకోరని తెలుసు—

కానీ తల్లి ఏమంది? 'అతడిని చేసు కుంటె నీకు తిండీ బట్టా అయినా దొరుకుతుంది—' అని—

తిండీ బట్టా ఇవ్వలేక ఎవడికో కట్ట బెట్టడానికి తలపడ్డారు కన్నవాళ్ళే! తన తిండీ బట్టా తనే సంపాదించుకుంటే నేం?

ఆ రోజంతా అదోలావున్న కూతుర్ని చూసి 'అలా ఉన్నావేం?' అంది పార్వతి—

'ఏంలేదు—' అంది వారిజ—

మళ్ళీ ఆ విషయం పట్టించుకోలేదు పార్వతి—

ఆ మధ్యాహ్నం తన పక్కలో కూర్చుని తన గుండెలు రాస్తున్న వారిజను చూసి కళ్ళలో నీళ్ళు నింపుకుంది పార్వతి—

'ఇంటిపని చాలకే తల్లీ, ఈ సేవ! పో! పోయి కాసేపు పడుకో! ఈ రోగాలు తగ్గేవికావు—' అంది.

కానీ వారిజ లేవలేదు—తల్లి గుండెలు రాస్తూ అలాగే కూర్చుంది—

'అమ్మా! అన్నయ్య ఒక్కసారి వస్తే బాగుండును' అంది అకస్మాత్తుగా వారిజ—

'ఎందుకే తల్లీ, వాడు! వాడే నవ్య మైన వాడయితే మనకిన్ని ఇబ్బందు లుండేవా?'

వారిజ ఇంక మాట్లాడలేదు.

తనకు రిబ్బన్లూ.. బొమ్మలూ కొని పెట్టిన అక్కయ్యను చూసి పొంగిపోయింది లత—

'రోజూ ఇలా కొనిపెట్టకూడదూ అక్కా!' అంది బుంగమూతితో—

వారిజ చప్పున అక్కడినుంచి వెళ్ళి పోయింది— ఒక్కక్షణం ఏవిటా అని అను కున్నా తన బొమ్మల్లో పడిపోయింది లత—

మూడుగంటలు దాటాక ఎక్కణ్ణుంచో వచ్చాడు సత్యన్నారాయణ—

తండ్రి దగ్గిరగా వచ్చింది వారిజ—

'టీ తాగుతావా నాన్నా?' అంది వారిజ—

'బాగుందమ్మా! చాలా బాగుంది—నువ్వు బంగారుతల్లివమ్మా! నిజం చెప్తున్నాను వారిజ! నువ్వు చాలా గొప్పదానివయి పోతావు—'

వారిజ నవ్వింది—

పది నిముషాలలో లోపలికెళ్ళి మళ్ళీ తండ్రి దగ్గిరగా వచ్చింది—

'నాన్నా!'

'ఏం వారిజా?'

'ఇదిగో!'

రెండురూపాయల కాగితాన్ని తండ్రి చేతిలో పెట్టింది—

'ఇంతే ఉంది నాన్నా!'

'ఎందుకు? ఎందుకిది?

'ఇలా కాక నిన్నింకెలా సంతోషపెట్ట గలను నాన్నా!'

పిచ్చివాడిలా చూసాడు సత్యన్నారాయణ—

'క్రొత్త మాట వింటున్నానమ్మా! ఇన్నాళ్ళ నా జీవితంలో నేను అందర్నీ సంతోషపెట్టడానికి ప్రయత్నించానే కానీ, నన్ను సంతోషపెట్టడానికి ఒక్కరు కూడా ప్రయత్నించలేదు— ఇన్నాళ్ళకు నువ్వు, నా కూతురువి నన్ను సంతోషపెట్టాలనుకుం టూంటే...నాకు...నాకు...'

భావురుమని ఏడ్చాడు సత్యన్నారాయణ—

పసిపిల్లలా తండ్రిఒళ్ళో వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది వారిజ—


'ఏవిటమ్మా! ఏవిటి?' గాభరాగా అన్నాడు—

'ఆ!...ఆ! ఆ ముసలాడికిస్తున్నానా? ఛ! ఛ! ఏడవకమ్మా! వాడికివ్వను — అంత కంటే తాతలాంటి సంబంధం—తాతంటే ముసలాడని కాదు...తాతంటే...'

అక్కడినుంచి వెళ్ళిపోయింది వారిజ—

ఆరాత్రే మాధవితో కలిసి ఆ ఊరు విడిచిపెట్టింది వారిజ—

(ఇంకా ఉంది)




ఒకప్పుడు రాజూ, మల్లన్నమంత్రి కలిసి వేట నిమిత్తం తమ రాజ్యపు సరిహద్దుల వరకూ వెళ్ళారు. అక్కడ ఉన్న కాళికాదేవి గుడివద్ద మకాంవేసి వారిద్దరూ వేట ప్రారంభించారు. కొద్దిమంది సైన్యంతో దక్షిణ దేశపు రాజు ఆ ప్రాంతంనుంచే పశ్చిమదేశానికి వెడుతున్నట్లుగా మల్లన్న మంత్రికి వార్త వచ్చింది. వెంటనే మల్లన్న మంత్రి రాజును రాజధానికి పంపి వేశాడు.



రాజు రాజధానికి రాగానే, పుల్లయ్యకు ఒక ఉత్తరాన్ని యిచ్చి యిలాగ అన్నాడు.

'మల్లన్నమంత్రి అడవిలోని కాళికాదేవి గుడివద్ద ఉండి పోయాడు. దక్షిణ దేశపురాజు సైన్యంతో సహా ఆ ప్రాంతానికి రాబోతున్నట్లు మాకు యిప్పుడే తెలిసింది. కాబట్టి నీవు వెంటనే కాళికాలయంవద్దకు వెళ్ళి మల్లన్న మంత్రిని తీసికొని రాజధానికి వచ్చి వేయాలి.


దక్షిణ దేశపు రాజు గూఢచారి అయిన పుల్లయ్య ఆ మాటలు విని చాలా సంతోషించాడు. 'సరే'నని రాజుతో చెప్పి, ఉత్తరం తీసికొని బయల్దేరాడు పుల్లయ్య.



మల్లన్న మంత్రివద్దకు వెళ్ళడానికి బదులు పుల్లయ్య సరాసరి దక్షిణ దేశపు రాజువద్దకు వెళ్ళి తన దగ్గర ఉన్న ఉత్తరాన్ని చూపించాడు. మల్లన్న మంత్రిని బంధించడానికి యిదే తగిన సమయమనుకొన్నాడు దక్షిణ దేశపు రాజు. తనకు రక్షణగా వచ్చిన కొద్ది సైన్యాన్ని తీసికొనివెళ్ళి మల్లన్న మంత్రిని బంధించవలసినదిగా దక్షిణ దేశపు రాజు పుల్లయ్యకు ఆజ్ఞ ఇచ్చాడు.

సైన్యాన్ని తీసికొని మల్లన్న మంత్రిని బంధించడానికి పుల్లయ్య కాళికాదేవి గుడివద్దకు బయల్దేరాడు. దక్షిణ దేశపురాజు ఒంటరిగా అడవిలో ఉండిపోయాడు. ఈ అవకాశం కోసమే కాచుకొని మల్లన్నమంత్రి భటులతో సహా అక్కడనే దాగుకొని ఉన్నాడు. అప్పుడు మల్లన్నమంత్రి ఒంటరిగా ఉన్న దక్షిణదేశపు రాజును బంధించి తమ రాజధానికి తీసికొని వచ్చాడు.

తనకు పశ్చాత్తాపం కలిగి పరిహారాన్ని యిచ్చి దక్షిణదేశపు రాజు మల్లన్న మంత్రితో సంధి చేసుకొన్నాడు. మల్లన్నమంత్రిని మోసగించడానికి ప్రయత్నించిన పుల్లయ్య తానే మోసగించబడ్డాడు. మల్లన్న మంత్రి పై యెత్తును కొనియాడారు. ●



మెదడుకు మేత


మహీధర నళినీమోహన్

ఇది ఒక యుద్ధరంగం. ఇందులోని సున్నలు స్థావరాలు. గీతలు ప్రయాణం చేయదగ్గ దారులు. ఒక సున్నలో 'భా' అని మరో సున్నలో 'శ' అని వ్రాసి ఉంది. భా అంటే భారతదేశం. శ అంటే శత్రుదేశం. భారతదేశం తన సరిహద్దులను కాపాడుకోవడం కోసం మరొక శత్రుదేశంతో విధిలేక యుద్ధానికి తలపడవలసి వచ్చింది.

ముందర ఈ బొమ్మను సాధ్యమైనంత పెద్దదిగా ఒక కాగితంమీదనో బల్లమీదనో గియ్యి. ఒక గులకరాయి భారతదేశమనీ, ఒక చింతగింజ శత్రుదేశమనీ ఊహించుకోవచ్చు. ఈ ఆటను ఇద్దరు ఆడతారు. ఒకరు భారతదేశపు సేనాని, మరొకరు శత్రుసేనాని. ఆటగాళ్ళల్లో ఎవ్వరూ కూడ భారతదేశానికి శత్రువుగా ఉండి ఆడడానికి సమ్మతించకపోతే మరో పేర్లు ఏవైనా పెట్టుకోవచ్చు. ఉదాహరణకి: సింహం—ఏనుగ లేదా పెద్దపులి—ఎలుగుబంటి... వగైరాలు.

ఆట మొదలుపెట్టే ముందు బొమ్మలో భా అని వ్రాసి ఉన్న సున్నలో గులకరాయి, శ అని వ్రాసి ఉన్న సున్నలో చింతగింజ ఉంచాలి. భారతదేశం ముందర ఎత్తు వేస్తుంది. ఎత్తు వేయడమంటే భా అనే సున్నలో బయలుదేరి ఏదో ఒక గీతమీదుగా వెళ్ళి తరువాతి స్థావరాన్ని చేరుకుంటుంది. తరువాత శత్రువు ఎత్తు వేస్తాడు. తరువాత భారతదేశం... ఇల్లా ఒకరి తరువాత ఒకరు ఎత్తులు వెయ్యాలి.

భారతదేశానికి పక్కనే ఉన్న గదిలోకి శత్రువు వస్తే ఆ గదిలోకి భారతసేనాని ప్రవేశించి శత్రువును చంపవచ్చు. శత్రుసేనాని ఈ స్థితి రాకుండ తప్పించుకుంటూ ఉంటాడు. అల్లాగే శత్రువుని పక్కనే ఉన్న స్థావరంలోకి భారతదేశం ప్రవేశిస్తే శత్రువు మీదపడే ప్రమాదం ఉంది. ఇద్దరూ ప్రమాదాలను తప్పించుకుంటూ, ఎదిరి పక్షాన్ని ఓడించాలని ప్రయత్నాలు చేయాలి. ఎదిరి పక్షానికి మరో గత్యంతరం లేక తనపక్కనే ఉన్న స్థావరంలోకి ప్రవేశించేలా వ్యూహం పన్ని




మీద పడాలి. ఇదే ఇరువర్గాల ధ్యేయమూనూ. కాని, జాగ్రత్తగా ఆడితే భారతదేశం శత్రువును తప్పకుండ ఓడించగలదు. ఈ క్రింద వ్రాయబోయే జవాబును చూడకుండ ఏవిధంగా ఎత్తులు వేస్తే శత్రు సంహారం సాధ్యమవుతుందో తెలుసుకోండి.

* * *


జవాబులు

సున్నలన్నింటిలోనూ సౌలభ్యం కోసం అంకెలు వేద్దాం. 12 వ గదిలో శత్రువు,



26 వ గదిలో భారతదేశమూ ఉంటాయి మొట్టమొదట్లో.

శత్రువు ఎంత తప్పించుకు పోదామనుకున్నా భారతీయుడు అతనిని పట్టుకుని ఓడించెయ్యగల అవకాశం ఉంది. విజయం సాధించాలంటే భారతీయుడు అత్యవసరంగా 1 వ స్థావరాన్ని చేరుకోవాలి. 3 వ స్థావరం



కంగారూ

ఇదొక చిత్రమైన జంతువు. ఈ విభాగానికి చెందినవాటిలో ఎక్కువ ప్రసిద్ధి చెందింది. ఆస్ట్రేలియా, టాస్మేనియాలలో దీని ఉనికి. రెండు వెనక కాళ్ళమీద మాత్రమే గెంతడానికి అలవాటుపడ్డ దీనికి, తల, ముందు శరీరభాగం కుక్క సైజులో ఉన్నా, వెనకభాగం సుమారు గాడిద పరిమాణంలో ఉంటుంది. ముందు జతకాళ్ళు మాత్రం చాలా చిన్నవి. తినేప్పుడు కొద్దిగా నేలమీద ఆధారాన్నిస్తాయి. 4'–5' ఎత్తు ఉండే వీటి తోకకూడా పొడవుగా, బలంగా ఉంటుంది. విజానికది వెనక మూడోకాలే!

ఆడవాటికి సంచీఉంటుంది. పుట్టిన పిల్ల బొత్తిగా అసహాయ స్థితిలో ఒక్క అంగుళం మాత్రం ఉంటుంది. గుడ్డిగా, వెంట్రుకలులేని అవి, తల్లిసంచీలో దూరి, అక్కడ తల్లిపాలు తాగుతాయి. నాలుగు నెలలకు బయటకు వస్తాయి, కాని ఏ మాత్రం అలజడి అయినా తల్లి సంచిలోకి దూరిపోతాయి. వెనకనుంచి ఎవరైనా తరిమితే, పరిగెడుతున్నపుడు తల్లి పిల్లను తీసి ప్రక్కన పడవేస్తుంది! ఇది తన రక్షణకో, పిల్లలక్షణకో, దానికే తెలియాలి!

సాధారణంగా పరిగెడుతున్నప్పుడు 4–5 అడుగుల దాటు వేస్తుంది. అయితే అవసరమొస్తే రక్షణకు 25 అడుగుల దాట్లు కూడా వేసి పోగల్గుతాయి ఈ కంగారూలు. చిన్నసైజు కంగారూలుకూడా ఉంటాయి. వాటిని 'వల్లబీలు' అంటారు.

గొర్రెలు, లేళ్ళలాగే వీటి ముఖ్యమైన అలవాట్లు. అయితే కంగారూ, కనబడక పోయినా, పరిగెడుతున్నపుడు తోక నేలకు కొట్టుకొనే శబ్దం వినిపిస్తూ ఉంటుంది దాటు, దాటుకి.

—జమ్మి కోనేటిరావు

మెదడుకి మేత

నుంచి 1 వ చేరుకుని 2 వ స్థావరం ద్వారా బయటకి రావచ్చు, లేదా 2 స్థావరం నుంచి 1 వ చేరి, 3 వ స్థావరంగుండా బయటికి రావచ్చు. ఇందులోని మూడు స్థావరాలకు అంకెలు వెయ్యకుండా నల్లని రంగుపూసి ఉండడం గమనించే ఉంటారు. ఈ మూడు స్థావరాలలోకి ప్రవేశించే అవసరం భారతీయుడికి లేదు. శత్రువును అందులోకి తరమడం సాధ్యమూ కాదు. ఒకవేళ శత్రువు తెలివితక్కువగా వాటిలో ప్రవేశిస్తే ఫలితం అనుభవిస్తాడు. ఆ మూడింటిలోనుంచి బయటికి పోవడానికి వేరొకదారి ఏదీ లేక కన్నంలో ఎలుకలా కినుక్కుమంటాడు. కనుక ఈ మూడు స్థావరాలను గురించి ఆలోచించ నక్కరలేదు.

శత్రువు ఏ ఎత్తులు వేసినప్పటికీ భారతీయుడు మాత్రం ఈ క్రింది తొమ్మిది స్థావరాలనూ వరుసగా సందర్శించాలి:
24–20–19–15–11–7–3–1–2
శత్రువు కూడా ఈ రహస్యం కనుక్కొని తాను కూడా 1 వ స్థావరాన్ని చేరుకోనాలని ప్రయత్నిస్తే వచ్చినదారినే పారిపోవలసివస్తుంది, లేదా భారతీయ యోధుడి చేతుల్లో 2 వ స్థావరంలో గాని, 3 వ స్థావరంలోగాని హతం అయిపోవలసివస్తుంది కనుక శత్రువు 1 వ స్థావరంవైపు పోవడం అతడికి ఏమీ క్షేమకరం కాదు.

భారతీయుడు పైన చెప్పిన తొమ్మిది ఎత్తులూ వేసేసరికి, శత్రువు కూడా తొమ్మిది ఎత్తులువేసి 5, 8, 11, 13, 14, 16, 19, 21, 24, 27 అనే స్థావరాలలో ఒకదానిలో ఉంటాడు. అతడు తెలివితక్కువగా 3, 6 స్థావరాలలో కనుక ఉండినట్లయితే చచ్చిపోతాడు.

ఇటుతరువాత శత్రువు ఎక్కడికి వెడితే అక్కడికి భారతీయుడు వెన్నంటి వెళ్ళి, ఆఖరికి మరో 8 ఎత్తులలో శత్రువును పట్టేస్తాడు. అంటే మొత్తం 17 ఎత్తులలో శత్రువు దొరుకుతాడు. శత్రువు తప్పుగా ఆడితే ఇంతకన్న తక్కువ ఎత్తులే చాలు. శత్రువు 5 వ స్థావరంలో

(64 వ పేజీ చూడండి)



లోకం పోకడ

గుళ్ళపల్లి సుందరమ్మ

ఆవిడొక అనాథ. అయితే ఆ ఊరి వారంతా ఆవిణ్ణి సనాథనే అనుకోరు.

సంఘం దృష్టిలో ఆవిడొక పతిత. అయితే సంఘం తననలా అనుకుందికి కారణమేమిటో ఆవిడకి తెలియదు. తెలును కుందుకు ప్రయత్నించదుకూడా. బహుశ అందువల్ల మరింత బాధేతప్ప ఉపయోగ మేమీ ఉండదని ఆవిడ అభిప్రాయం అయ్యుండొచ్చు.

అయినా, ఎంత గుండె నిబ్బరం గల దైనా, ఆవిడదీ అందరిలాంటే మానవజన్మే అవడంవల్ల, అప్పుడప్పుడూ తటస్థపడు తూండే అసందర్భపు సంఘటనవల్ల అవ మానాన్ని భరించలేక హృదయ దౌర్బల్యా నికి గురౌతూ, కొన్నిపూటలో కొన్నిరోజులో అజ్ఞాతంగా అచేతనంగా, తన గుడిశలోనే వుండిపోతుందావిడ. బహుశ, ఆవిడ దుర్భర జీవితానికి మనశ్శాంతి కల్గించే సమయం అదేనేమో.

అయితే, అందుకూ అనేక కొత్త అప వాదుల్ని కల్పించి చెవులు కొరుక్కుంటూ వుంటారు, ఆ ఊరి అమ్మలక్కలందరూను. పాటి స్త్రీలైఉండీ, తన పరి స్థితి అర్థంచేసుకోకుండ ఇటువంటి ప్రచా రాలు చేస్తున్నందుకు ఎంతో నొచ్చు కుంటూ తనలో తనే కుమిలిపోతూ ఉంటుం దావిడ అందుకే! మొదట్లో, నలుగురి వద్దా తన ఇబ్బందుల్ని వెళ్ళబోసుకుని గుండెబలువు కొంత దింపుకుందామనీ, నలుగురికీ తన చేతనైన సాయంచేసి నాలుగుడబ్బులు సంపాదించు కుందామనీ, అనుకుని వెర్రిబాగుల తనంగా వెళ్తూండే దల్లా, ఆ వెళ్ళిన చోటల్లా వారుచేసే నిరసననూ, మోపే నీలాప నిందలనూ; సహించీ, సహించీ, ఇంక సహించలేక, ఇప్పు డింక ఎంత అవసరంవచ్చినా, నలుగురున్న చోటికి వెళ్ళడం అంటేనే నల్లమారిన భయం పట్టుకున్నందున, ఆ ప్రయత్నమే విరమించుకుందావిడ. అయినా అప్పుడు మాత్రం ఆ విష్వార్యాలు తప్పాయా?

'చూశారత్రా, ముసపల్లా,' 'అన్నంలో పొడుం విసిరిపెట్ట మంటారా? అప్పడా లొత్తిపెట్ట మంటారా'— అంటూ కూలి పనికోసం కాళ్ళా వేళ్ళా పడి తిరుగుతుంటే ఆవిడగారిప్పుడు ఎదుటపడ్డా కూడా మొహం తిప్పుకుని ఎలా వెళ్ళిపోతుందోమా— అయినా, పట్టింది చింతకొమ్మ అయినపుడు ఇహ కూలిపనేం ఖర్మంతే దానికి'! అంటూ అందుకూ అనేక అపనిందలు వడెయ్యడమే కదా ఆవిడమీద!

ఆమధ్య ఇటువంటి చికాకులేనో వచ్చి కొన్నాళ్ళపాటు ప్రజలకంట పడకుండా వదున్న ఆవిడ, మళ్ళా ఈనాడే తిరిగికాలవ కొచ్చింది. అప్పటి కప్పుడే కొందరమ్మ లక్కలు అక్కడచేరి వేడివేడైన పుక్కిట పురాణాల్ని ఒకరి తరువాతొకరు వెళ్ళ బోస్తున్నారు. అంతవరకూ తమా ఆ కాల

క్షేమంగా పెళ్ళై, పిల్లాపాపల్తో ఉండుట అప్పుడప్పుడు, బలమైన నీళ్ళబిందెనూ, మోసేదుకు బిందెల్ని భుజాన కెత్తుకుని గట్టుమీద కొచ్చిన ఒక పూర్వ సువాసిని, ఆవిడ్ని అల్లంతదూరంలో చూడగానే, దబ్బున అన్ని సోపానాలు దిగి 'అదుగో నర్రా అదే'! అంది, పడమెంగు నోటి కడ్డం వేసుకుంటూ ఆశ్చర్యంగా.

'నిజంగానే ? అయితే అదింకా ఇక్కడే తిరుగుతుందన్న మాట' అంది, ఎత్తుకున్న నీళ్ళబిందెని మళ్ళా దింపేసి, నోటికి పయ్యెద పెట్టుకుంటూ ఆశ్చర్యపడిపోయిందావిడ.

'హవ్వ? ఇదీ, ఆడవాళ్ళందరి పరువూ తీసి పారేసేందుకు పుట్టిన ఆడదర్రా!' అంది శాస్త్రాళ్ళకి మళ్ళా అటువంటి బాల క్షేమం దొరికినందుకు గుటకలు మింగుతూ కొన్ని వయసుమళ్ళిన ముసలావిడ.

'బాగా చెప్పావ్! లేకపోతే, ఆరోజు జరిగిన గొడవకి మరొకర్తెగనక అయితే పసుపుతాడు వదులుండే దీపాటికి' అంది ఆమె కసిగా తోముతున్న బిందెమీద మాపిస్తూ ఇంకొకావిడ.

నీలాటి రేవంతా తనకి వినిపించేలాగా ఇలా ఆడిపోసుకోడం చూసి బెదురు బెదురుగా మొదటిసోపానం మీదే నిలబడిపోయింటలా అవమానంతో కుంగిపోతూ. ఎలాగో నీళ్ళు ముంచుకుని బిందె భుజాని కెత్తుకుని ఇంటికెళ్ళి పోయిందావిడ.

'అయితే, తను విషంతిని చావాలా ? ఎందుకూ ? ఆ రోజు జరిగిన గొడవ! అసలేం జరిగిందా రోజున ? ఇంటికి వచ్చి తనని తనే ప్రశ్నించుకుందావిడ.

కాను, ఆరోజు, అంటే, పదిహేనురోజుల క్రితం సరిగ్గా, అదేరోజున, మిట్టమధ్యాహ్నం మంచినీళ్ళ బిందె పట్టుకు కాలవ కొచ్చిం దావిడ. ప్రతిరోజూ సీకట్నే కాలవలో స్నానం చేసి బిందెడునీళ్ళు పట్టుకెళితే మర్నాడు పొద్దున్నటివరకూ మళ్ళా అవసరంరాని ఆవిడకి, ఆరోజు ఖర్మం కాలక, బిందెలో బల్లిపడి చావడంవల్ల మళ్ళా, ఆ ఎటూకాని వేళ కాలవకి రావలసి వచ్చింది.

పోనీ, వచ్చేముట్టుకూ, అసలే వారి దృష్టీ చూసి అంతరగా అనేకవిధాల అనుమానిస్తూంటే, అందుకు అనువుగా, అతనూ ఆ నడిమధ్యాహ్నంవేళ అక్కడికి స్నానానికి రావాలా ?

ఆవిడొచ్చేసరికి, ఆవతలి గట్టున, గేదెల్ని కడుక్కుంటూన్న ఒకరిద్దరు పాలేళ్ళా కూడా తీరా అతనొచ్చే వేళకి, ఏదో అర్థంగా నవ్వుకుని ఈలలు కొట్టుకుంటూ, దబ దబా పశువుల్ని తోలుకుంటూ వెళ్ళిపోడం మూలాన్న నిర్మానుష్యంగా వున్న ఆ మారుమూల, అతన్ని చూడ్డంతోనే, మనసులో ఏదో అర్థంకాని ఆనందం ఉరకలేస్తున్నా, నిజానికి నిలువునా కంపించిపోయిం దావిడ.

అతనూ, అదే పరిస్థితిలో వున్నాడో ఏమో, మొదట మెట్లు దిగడానికి తటపటాయించినవాడల్లా, మళ్ళా ఎందువల్లనో నాలుగువేపులా ఓమారు పరకాయించి చూసి, దబ్బున ఆవిడ దగ్గరకొచ్చి, 'ఇందా, ఈ పువ్వుల్నే కదూ, ఆ రోజు జేరంచేసి కోసలేకపోయావూ ?' అంటూ ఉత్తరీయం చెంగులో కట్టుంచిన సంపెంగలు తీసి ఆవిడ చేతులో పోశాడు.

ఒద్దనుకుంటూనే, వాట్ని అందుకుని, ఆనందంతో కళ్ళు కద్దుకుని ధైర్యం చేసి ఓసారి అతనివేపు చూసిందావిడ.

ఎర్రని జీరలతో, నిస్స్పృహగా, అంతర్యంలోని నిజాన్ని తెలియజేస్తూన్న అతని కళ్ళలోకి చూడగానే, ఆవిడ కళ్ళు చెమ్మగిల్లాయి.

ఇలా ఒకరి కళ్ళలో మరొకరు ఏవేవో విషయాలను చదువుకుంటూ వారెంత సేపలా నిలబడ్డారో, ఒట్టుముట్టిన జన సందడికి ఇద్దరూ ఉలిక్కిపడి యథాస్థితికి వచ్చారు.

ఆడా, మగా, దాదాపు ఓ పదిమంది, ఏదో వింత జంతువుల్ని చూసినట్టు వారి వైపు చూస్తూ గట్టుమీద నించున్నారు. వారికి కొంత ఎడంగా, చేతుల్ని రెండూ మెలేసుకుని, కర్ర నానుకుని, బాలకృష్ణుడి పోజులో నిలబడి, 'దీని కంతకీ కారకుణ్ని నేనే సుమా !' అన్నట్టుగా సవిలాసంగా చూస్తున్నాడు ఇందాకటి పసుల కాపర్లలోని ఒకడు.

'ఏమండీ, పెద్దలుగారూ ! అతనెంత పెద్ద కరణంగారి బావమరిదైనా, ఎంత బస్తీలో ఉద్యోగం వెలగబెట్టొచ్చినవాడైనా, నలుగురూ, నడాడేచోట ఇంత తెగించడమా? ఛీ, సిగ్గు, జాతీ అక్కర్లేదూ మనిషికి ?'

'ఆ, అసలు మొగవాళ్ళే వాళ్ళ రోగానికి తగ్గ వాళ్ళ చెప్పేసుంటే, కథ ఇందాకా వచ్చేదిటండీ ! నా మాటవిని వాణ్ని శిక్ష జేస్తేగా, అప్పుడనా.'

'ఆ, ఇవాళంటే, ఈ పాలివాళ్ళవల్ల దొరికి పోయారుగాని, ఆన చెప్పాళ్ళబట్టీ ఈ భాగవతా లిక్కడ జరుగుతున్నాయో! ఎవరికెరుకా ? ఇంతకీ, ఆ రామయ్యన్నట్టూ, మొదట్లోనే ప్రయత్నించి గడ్డి పెట్టాలి సోడం మరిచేపెవ్వ.'

'ప్రయత్నం చెయ్యలేదయ్యా ! ఎప్పుడే గొడవలెచ్చినా, ఆ బైరాగాడు మనిస్తేగా మరివాడికి, పీడికీ ఏమవుందోగాని—'

'ఏం వుండటం ఏమిటీ, ఆ ముసలాడూ ఇతన్నా ఏదో ఉద్యోగం వెలగబెట్టి పింఛను పుచ్చుకున్న వాడేటగా! అదీ వారిద్దరికే చుట్టరికం! ఈ వ్యాఖ్యానాలన్నీ మొగవాళ్ళ మధ్య జరుగుతూన్నవన్న మాట.

'అయితేమాత్రం, దానికీ, దీనికీ ఏం సంబంధం ? తప్పకుండా మరేదో వుండుంటుందీ రహస్యం, చాటునా ఇలా నాలిక పీకొక్కపోతే అడిగేవ్వరాదూ ఆయన్ని!'

'పిచ్చేర్రా, నీ దసి వాలుగు సంగతులూ అడిగేద్దామనే ఎప్పటికప్పుడు నేనూ అనుకుంటూవుంటా, అయినా, ఆదే ఖర్మమో గాని, తీరా ఎదటపడే సరికి, ఒక్కమాటన్నా పెగల్దు సరికదా, ఎక్కడలేని వల్లమాలిన వినయం వచ్చిపడుతుందికదా, వెధవ సాదా !'

'దావే, వర్చస్సం'టారు.

'అంటే, అందమేనా ?'

'ఏడ్చినట్టే వుంది తెలివి, వర్చస్సంటే అదొక విధమైన ఆకర్షణ. నీతి, నిజాయితీగల సత్పురుషుల మొహాల్లోమాత్రమే ఆ శక్తి వుంటుంది.'


'అంటే, ఈ ముసలాడి దగ్గరంత శక్తి ఉందంటావ్. అయితే, వాడు వెనకేసు కొస్తున్న ఇతన్లోనూ ఆ శక్తుందనేగా అర్థం,' 'ఏడ్చినట్టే వుంది వెధవ వివర్శ.'

'ఈ యదార్థం రుజువౌతుందో, లేదో చూస్తాంగా' ఇది యువకులమధ్య వివరం.

'అయినా, పలుగురూ, నడాడేచోట వీళ్ళ కిదేం పొయ్యేకాలమే ? ఛీ, మొగవా—

బలము మరియు శక్తి కోసం—బోర్న్‌విటా!

బోర్న్‌విటా రుచి సాటిలేనిది..



ఇందుకు కిటుకు—కోకో!

కోకో, పాలు, పంచదార మరియు మాల్ట్‌తో విశేషమైన పద్ధతి ప్రకారం మిశ్రణము చేసిన ఫలితము. అధిక శక్తి నిచ్చే పానీయము—బోర్న్‌విటా! బోర్న్‌విటాను వేడి పాలలో కలపండి. ఈ రుచికరమైన పానీయము వలన శక్తి మరియు బలము పొందండి.

బలము, శక్తి మరియు రుచి కోసం

క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

ఎలా అఘోరించినా, ఆడజన్మ దీనికైనా బిడియం వుండొద్దూ ?

'దాని సిగ్గుచీవడ. దానికి సిగ్గంటే కటీ అసలూ, అయినా నల్లగా తారు మల్లే మొహం, మొహంనిండా మచ్చలూ, ఇంట్లో 'రంభవంటి' పెళ్ళాం వుండగా ఏం చూసి వలుస్తున్నాడంట దీన్ని.'

'ఆ, ఆ చేసుకున్నది చేత కాన్దయితే సరే, వెనకటికోసారి, మా వాడిలాగే,వాళ్ళ దూరపు బంధువొకావిడతో. ఏదో సరదాగా సరసాలాడేసరికి, మరి పదిరోజుల్దాకా పొయ్యిలో అగ్గిపెట్టకుండా పుట్టింటికెళ్ళి కూచుని.

'మరెప్పుడిలా ఇటువంటి పొరపాటు చెయ్యనే--' అని ఒకటికి నాలుగుసార్లు ఆయనచేత చెప్పించి, చెంపలు వేయించి గాని ఒదల్లేదనుకో వేసు.'

'ఆఁ ఇవన్నీ అమ్మలక్కల మధ్య ప్రజాహాలు. ఏ వీధికుక్కలెలా అరుచుకుంటే మనకేం!' అన్నట్టు స్నానంచేసి తడిపంచెని రెండుచేతులూ పట్టుకునిఎండేసుకుంటూ, ఇంటిదారి పట్టాడతను.

'ఇంతమందీ, ఇన్ని అనుకుంటూనా లక్ష్యం చెయ్యనంత తలబిరుసా? ఇతనికి! చూపిద్దాం మన మజా' అనుకుంటూ, ఏదో కూడబలుక్కుని, గబ గబా, అతన్ని దాటుకుంటూ ముందుకి వెళ్ళిపోయారు ఆ గుంపులోని కొందరు యువకులు.

'ఇదెక్కడి గ్రహచారమా !' అనుకుని దిగులుతో దిగజారిపోతూ, బిండె భుజాన్నెత్తుకుని, వంచిన తలెత్తకుండా, ఇంటిదారి పట్టిందావిడ అప్పటికప్పుడే, దార్లో వున్న అతని ఇంట్లో ఏదో గొడవ జరుగుతూంది. ఆరిన పంచెని పిండెసెడుతూ, శూన్యంలోకి చూస్తున్నట్టుగా, ఇవతల అరుగుమీద అతను నిలబడి ఉంటే, 'అయిందా శాస్తి' అన్నట్టుగా అతనివేపు కొర చూపులు చూస్తూ, పైకేవీ ఎరగనట్టుగా కరణంగారితో ఏవో మాట్లాడుతున్నారు ముందుగా పరుగులెత్తుకొచ్చిన ఆ యువకులిద్దరూను.

'అయ్యో, అయ్యో, ఆరుగురు పిల్లల తండ్రివైయుండీ, నీ కిదేం పోయేకాలమయ్యా ? హ్వా,' రెండుచేతులా నోరు కొట్టుకుంటూ అంటూంది కరణంగారి తల్లి భుక్తాయాసం తీర్చుకుందుకు అరుగుమీద పడి దొర్లుతూన్నదల్లా దబ్బున లేచి కూర్చుంటూ.

'అంతంతలేసి బస్తీల్లో వున్నా, వీధుల్లో కెళ్ళారంటే వంచినతలెత్తడవేఁవిటోకూడా అలవాట్లేదే అమ్మా, ఆయనకీ మరి నన్నూ, పిల్లల్నీ గంగలో ముంచడానికి ఆ మాయదారి ముండ ఏం మందు చల్లిందో ఏవోగాని,' అతని భార్యగావల్ను లోపల్నించే కీచుగొంతుకతో ఏడుపురాగం పెట్టి అంటూంది.

'అయ్యో ఖర్మమా, ఒకవేళ నిజంగానే తను ద్రోహం చేస్తున్నదా,' మొద్దుబారిపోతున్న పాదాల్ని బలవంతంగా ఈడ్చుకుంటూ. ఎలాగో ఘటాన్నింటికి చేరేసి, నీళ్ళబిండె దింపి, మూలనున్న చింపిబొంత పరుచుకుని పడుక్కుని, కన్నీరు, మున్నీరుగా కార్చిందితను. ఎక్కణ్ణుంచొచ్చిందో అంత దుఃఖం! ఇన్నాళ్ళబట్టీ, నిభాయించి పెట్టించిన హృదయ వేదనంతా కన్నీరు రూపంగా బయటకొచ్చి, చీర చెంగంతా తడిసి ముద్దచేసేశాక కాస్త గుండె బరువు తగ్గిందితనికి. అంతే ? ఆరోజు తడిసిన జుట్టుతో తల బలువెక్కి, దాని మీద తగిలిన జ్వరం పదిరోజులపాటు పడకపైనే పడుండి, నాలుగురోజుల క్రితం వరకూ మళ్ళా లేవనేలేదు తను

అయితేనేం, తన ప్రవర్తనని వెయ్యి కళ్ళా పరీక్షించడంలో అంత శ్రద్ధచూపిన సంఘం, ఒకటికాదు, రెండుకాదు, ఏకంగా పదిరోజులంత జ్వరంతో వంటిమీద తెలివన్నా లేకుండా తను పడున్నప్పుడు, ఏ కొద్దిపాటి సహాయమైనా చెయ్యగలిగిందా? అసలీ పదిరోజులాయి అసలేమై పోయిందో ఎక్కడికి పోయిందో నన్నా కనుక్కుందా? అగిలేదు. ఏదో బతికి లేచబట్టి కానీ, ఒకవేళ నిజంగా చచ్చిపోయుంటే కూడా, శవం కుళ్ళి దుర్గంధం బయల్దేరే దాకా, వీళ్ళెవరూ తొంగైనా చూసుండేవారు కారేమో కూడా !

అంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించిన ఆ ప్రజలే ఇప్పుడు తను బతికి బయటపడగానే తప్పు తెంచడానికి మళ్ళా తయారూ !

అసలు, సంఘ సంస్కర్తలమంటూ అధికారాల చెలాయింపే, ఈ మేకవన్నె పులులంతా, మన మతాచారాల పేరుచెప్పి తనవంటి వారందర్నీ మరింత నడివీధి పాల్జెయ్యడమే తప్ప, మానవహృదయాన్నర్థంచేసుకుని, ఏ పరిస్థితులవల్ల ఎవరెలా దిగజారవలసొచ్చిందోనన్న యధార్థాన్ని విస్మరించి, అన్యాయంగా అధోగతికి జారనున్న వారందరికీ చేయూత నిచ్చి ఆదుకుందామన్న సద్భావం ఏకోశానన్న ఉంటేగా ! ఇందుకే, వీళ్ళకంటే సంఘంలో వేరుస్థలుగా నిరసించబడ్డ వాళ్ళు కూడా ఎంతో మేలని అనుకోవడం. మరి. దిక్కూ మొక్కూ లేకుండా పడున్న తనకే పదిరోజులూ తనకున్నంతలోనూ ఇంతగంజి తెచ్చిపోసింది, ఆ ఎదురుగుడిసెలో ఉండే పిల్లేగా ! వైష్ణవకులంలో పుట్టి, ఓ వడ్రంగివాణ్ణి పెళ్ళిచేసుకుందనేగా ఆపిల్లని వాళ్ళంతా ద్వేషిస్తూంట! మరి దిక్కులేని పిల్లనిచేసి వీరందరూ దాన్నెత్తిన అన్యాయంగా వదేసిన అపవాదుల ఫలితంగా ఎవ్వరూ దాన్నిపెళ్ళాడకపోవడం మూలాన్న చేసుకుందుకు సిద్ధపడ్డ ఎవడో ఒకణ్ణి అదిచేసుకుంది. 'అమ్మ పెట్టా పెట్టదు. అడుక్కు తినానివ్వదు' అన్నట్టు వీళ్ళా ఆదరించక, ఆదరించినవాళ్ళనీ ఆశ్రయించక ఆపిల్ల ఎలా బతకగలుగుతుందనో వీళ్ళ అభిప్రాయం ? ఇంతకీ, జాతి ఎద్దైతేనేం, గుణం ప్రధానంగానీ, పాపం చేసుకుంటూన్నది కూలిపనైనా 'జరంనోటికి బాగుంటది. ఈపండొల్చి నోట్లో వేసుకోండమ్మగారూ!' అంటూ ఈ పదిరోజులూ, రోజూ మందుతోబాటు ఓబత్తాయిపండు తెచ్చిచ్చి తనకెలాఉందీ, ఏంకావాలో అన్నీ యోగక్షేమాలుచేసి మరీ ఇంటికెళ్ళికూడుతినేవాడు పాపం ! అసలు తనకి, బాగాఎక్కువైన రెండురోజులూ, ఆపిల్లనిక్కడే వుండిపొమ్మని. జావకూడా వేగా కాచుకురావడం ! నిజానికి మానవ జన్మంటే అదీ, ఇలా దొర్లుకుపోతూన్న ఆవిడ ఆలోచనల్కి పిల్లి పడదోసిన గిన్నె చప్పుడుతో అడ్డుకల్గింది. ఉలిక్కిపడిలేచి కూర్చుని, నాలుగుమూల్లా చూసిందావిడ. నాలుగువేపులా బాగా చీకటిపడిపోయింది. అగ్గిపుల్ల సాయంతో కిరసనాయిలు బుడ్డి వెతుక్కుని వెలిగించింది, ఎర్రకిరణంతో కాలుతున్న వత్తి చూడగానే బుడ్డితో

తీరనివాయిదెంతోరేదని తెలుసుకుందావిడ.

పడిలేచిన ప్రాణమేమో, కడుపులో బాగా ఆకలవుతూంది. లేచి చిలక్కొయ్యమున్న పంచిలో చెయ్యిపోనిచ్చి తడిమిచూసిందావిడ. పంచీ అట్టడుగున బియ్యంనూకలు జలజలా చేతికితగిలాయి. మరి తెచ్చుకున్న రెండుశేర్లల్లోనూ పావుశేరు ఆపిల్లకి బదులిచ్చిందాయె. మిగిలినవి, పదిరోజులకన్నా ఎక్కడొస్తాయవి తనకి? అక్కడికీ ఒక్క రెండు రోజులు వాళ్ల నూకల్లోనే జావకాచుకుంది కూడా ఆపిల్ల. ఏదీ, ఇవన్నీ తెచ్చింట్లో పడేసుకుని మంచానపడింది గనక్కనీ, పాపం కులంలో కోవటిద్దేనా వత్తిచ్చిన వందప్పడాలకి కూలిగింజలు బాగానే కొల్చిందావిడ. మళ్లావచ్చి అట్టుకులుదంపిపెట్టమంది కూడా ఆరోజు. కత్తిపీటతో వెదురు చూరు చివర్లు రెండుకోసి వాకిటినిగాది దాపాకు చివర్లు తుంపి, వాట్లసాయంతో ఆనూకల్ని ఉడకేసుకుందావిడ. తీరా, పొజ్జఉడికేసరికి, దీపంబుడ్డి, రెపరెపా రెండుసార్లు ఎగిరి ఆరూర్కొంది చీకటిలో తారిగేందు తలవాట్టుపడిపోయి నావిడ ఆధరువుకోసం అమూల ఈమూల ఒపారి వెతికింది. ఏనాడో, ఎవరో ఇచ్చిన పాత చింతకాయపచ్చడి కొస్తంత ఎండిపోయిన అరిటాకుతోసహా, కొబ్బరిచిప్పలో కనిపించింది. పొయ్యిలో వెలుగుతున్న వెదురుముక్క వెల్తుర్లో భోజనంకానిచ్చి చెంబెలోని గ్లాసెడునీళ్లు త్రాగి, అంట్లగిన్నెలో ఇన్ని నీళ్లుపోసి మళ్లావచ్చి బొంతమీద పడుక్కుంది. మళ్లా ఆవిడ ఆలోచనల్లో గతంలోకి పరుగెత్తాయి. లేచికూర్చుని పొట్టలు పడిపోయున్న తనమెళ్లో మాంగల్యాన్ని పైకితీసి చూసుకుంది.

అమ్మ కడసారపు కోరిక చెల్లించడం కోసం, అతి చిన్నప్పుడే బావకిచ్చి పెళ్లిచేసారు తనని. తమవీధినే అక్కగారింట్లో వుండి చదువుకుంటూండే బావ, ఈ మంగళసూత్రం ఇలా కొరికేశావన్న కోపం వించేగా. 'నీ కెంతో ఇష్టంవని, ఈ సంపంగి మొక్క తెచ్చానే కాప్పీ' అంటూ బావ తనకోసమని స్వయంగా పెరట్లో నాటిన ఆ మొక్కని, తను ముట్టుకున్నంత మాత్రానికే ఆరోజంతగా పోట్లాడుతా! హు ఒడిన మడిగట్టుకున్నప్పుడల్లా తనువెళ్లి, చద్దన్నంపెడితే ఎంతో సరదాగా కబుర్లుచెపుతూ తినేవాడల్లా, ఆసారి ఒడినవంట్లో బాగులేక తనుసాయానికి వెళ్లినప్పుడు, ఆ నాలుగు రోజులూ బుంగమూతి పెట్టుకుని ప్రతీ దానికీ వంకలెంచి పోట్లాడుతూ తనవెంత ఏడ్పించాడో!

అనలెప్పుడు పోట్లాడినా, వెంటనే తనని బ్రతిమాలే బావ, తనక్కడున్న నాలుగురోజులూ ఒకే మొండికేసు కూర్చోడం వల్లనే తనకి కోపమొచ్చి, ఆతరువాత వదినె వాళ్లింటివేపే వెళ్లడం మానుకుంది.


మళ్లా శలవులొచ్చాయి ప్రతిసారి శలవులకీ బావకి సాయం కోసరం పాలేరు వాణ్ణి మాత్రమే పంపే మామయ్య, ఆ సారి బావ ఆ ఊర్లో చదువైపోయి వెళ్లిపోతూండడంవల్ల సామాన్లకోసం రెండెడ్ల గూడుబండిని పంపించారు. నాన్న, ఒదినాలేని సమయంచూసి 'వెనూరి కెళ్తున్నాగానీ, నీకేం తెమ్మంటావో కాప్పీ' అంటూ జ్వరంతో పడుక్కున్న తన దగ్గరకి ఎప్పట్లా చనువుగావచ్చాడు బావ.

'సంపంగి పువ్వులు బావా!' అంది. అత్తయ్యగారి పెరట్లో విరబూసే ఆ పువ్వుల్ని తల్చుకుంటూ తను.

'ఓ. చెట్టంతా దులిపేసుకొచ్చి నీ ఒళ్లో పోసేస్తాలే, సరేనా?' అంటూ తలెగరేస్తూ వెళ్లిపోయాడు బావ. అంతే. ఏ దుర్ముహూర్తాన్న తనా కోరికకోరిందో అప్పట్నుంచీ ఆ కోరిక తీరని కోరికగా తన హృదయంలో అలాగే నిల్చిపోయింది— నిస్పృహగా నిట్టూర్చి కొంతసేపు శూన్యంలోకి చూస్తూ కూర్చుందావిడ. ఆ నాటి నించి జరిగిన సంఘటనల్నీ ఆ కారు చీకట్లో నీడనీడలుగా ఆవిడ కళ్లకి గోచరించసాగాయి.

ఆ వచ్చిన జ్వరం అలాగే మశూచిలోకి దింపి, తనని అందవిహీనంగా చేసెయ్యడమే కాకుండా, కాళ్లు రెండూకూడా పడిపోయి ఎన్నేళ్లు వైద్యం చేయించినా గుణం లేక పోవడంవల్ల పెద్దలంతా కలిసి బావకి మరోపెళ్లిచేసేరు. ఆ పెళ్లికి వప్పుకోవద్దని యిరుగుపొరుగు వారెంత చెప్పినా వినక, బావ సుఖం కోరుతూ సమ్మతం రాసిచ్చేసింది తను. అంతేనా. నాన్న బ్రతికున్నాళ్లూ 'చేసుకున్న వాడెన్ని యాతనలు పెట్టినా సహించి పెద్దత్తయ్య ఎంత మంచి పేరు తెచ్చుకుందో చూశావో, కులపత్నంటే అలా ఉండాలమ్మా' అని చెప్తూంటే ఆ నీతియందు గురుంచి తన యిబ్బందులేవో తననుభవించేదిగాని, తన కాళ్లు బాగయ్యాకకూడా 'మరిప్పుడు నిన్నే ఏలుకుంటాడో, లేక మనోవర్తి

నిద్రలో ఎక్కువగ పలవరిస్తున్నానని భూతవైద్యుడిని చూడమన్నావా? చూశా — అతడేమో నన్నో భూతం పాతికేళ్ళనుంచి పీడిస్తున్న దన్నాడు — అన్నట్టు మనకి పెళ్ళయి పాతికేళ్ళయ్యాయి కదూ!?



లోకంపోకడ

ఇప్పుడో వెళ్ళి అడిగెయ్యవే అతణ్ణి' అని బంధువులంతా తన వెంట ఎగసన తోసినా, వినలేదు సరికదా, ఏదో ఒకఏర్పాటుచేస్తా నంటూ అత్తయ్య వస్తే కూడా ససేమిరా తనకేమీ వద్దని తరిమేసి పైగాతనున్నట్టు మరెవ్వరికీ తెలియనియ్యొద్దని బావకి వ్రాసి వాగ్దత్తం తెప్పించుకుంది తను.

ఇంతకీ తనిన్నియాతన్లూపడ్డది పిల్లల వాడైన బావకి తనవల్ల ఏ యిబ్బందీ ఉండకూడదనుకునిగానీ, పూట గడవడం కష్టమైపోతున్న తనకి డబ్బుపసరం లేకనా ? అందుకే పువ్వులమ్మిన వూళ్ళో పుల్లలమ్మ నిష్టంలేక, రెక్కల్ని నమ్ముకుని కడుపు చేత్తో పట్టుకుని ఈ ఊ రొచ్చేసింది తను. ఏదో నలుగుర్ని మంచి చేసుకుని బతకొచ్చునని తనిక్కడకువస్తే — మరి ఇది తన మంచికే వచ్చిందో, చెడ్డకో వచ్చిందోగాని మున్నైఎనిమిళ్ళతరువాత నాటికి వేడు మళ్ళా బావ నిక్కడ చూడగల్గడం? దాంతోపేదోఅర్థంగానిపాశం తన నతనివేపుకి లాగుతూండడం, అందు ఫలితంగా ఇద్దర్నీ ఊళ్ళోవాళ్ళాడిపోసుకోవడం అవ్వుడే. ఇందువల్ల జరిగిన అల్లర్లు ఇన్నీ అన్నీనా? చివరికీ బాధలు పడలేక, తన బావాదులుకోలేక, అస్తమానూ 'అతను నీకేమౌతాడు ?' అంటూ ఈసడిస్తూ అడిగే అమ్మలక్కలతో, 'అతడు నాకు పుస్తెకట్టిన భర్తవుతాడు' అని కుండ పగలగొట్టినట్టు

చెప్పెయ్యాలని కూడా అనిపిస్తోంది. కోతి చివర వరకూ వచ్చి, మళ్ళా ఈ కొత్తదంగా బావ సంసారంలో మరేం కొత్త గొడవలొస్తాయో భగవంతుడా' అనుకుని ఊరుకుంది తను. అసలు తన వాగ్దత్తంతీసుకోవడం పొరపాటైపోయింది.

ఇంతకీ, ఇందువల్ల భార్యాబిడ్డలు గల బావకే తనకన్నా, ఇబ్బం టెక్కువేమో కూడా, అందుకే ఆరోజు అన్యాయంగా తనని బావని కలిపి ఆవిడ అంతంత మాటలాడి పోస్తూంటేకూడా అపరాధిలా తలొంచుకోవాల్సొచ్చింది బావకి. హూ ఎన్నడోముక్కు పచ్చలారని వయసులో, ఈ పుస్తె కట్టించుకున్నందుకు ఫలితం. ధర్మానికి కట్టుబడి జీవితాన్నంతా ఇలా వృధా చేసుకుని తను బతుకొస్తూంటే, ఈ గుడ్డి లోకం దృష్టిలో తను కులటగా కనిపిస్తోందా ! ఇంకిలాకూడా బతుక్కుంటూ తను బలవంతంగా చావాలా ? ఛీ, ఏంజాతి ఏం నీతి...ఏవిటో, ఏనాడో వద్దనుకున్న ఈ సంఘంలో తనకేంపని ? తన బావసుఖం తన బావ శ్రేయస్సు ఏదో ఆ మార్గంతను ముఖ్యంగా చూసుకోవాలి గానీ! అందుకేం చెయ్యాలి ! అనిగన్నట్టు ఇన్నాళ్ళబట్టీ ప్రశాంతంగా సాగిపోతున్నాళ్ళ సంసారంలో ఇప్పుడు తనవల్లే ఇలా దుమారాలు లేవడం మొదలెట్టాయి గనక తను మళ్ళా వాళ్ళకెడ మైపోతే?' ఈ ఆలోచనతోచగానే, దిగ్గునలేచి, చిరుచీకట్లో తడుముకుంటూ, దబదబా తనకున్న చేంతాడు ముంతా ఓగోనె సంచిలో పడేసి, గోడ కెందగట్టిన దింపి చీరవిప్పి పెంకు పెడుతూ గుడిసె నాలుగుమూలలా చూసింది

అయితే, తనయింటినీ, ఈ ఊర్నీ, తన బావనీ వదిలి ఎక్కడికన్నా వెళ్ళిపోవాలా ? అమ్మయ్యో ! తను బావని అప్పుడప్పుడన్నా చూసుకోకుండా ఉండలేదు, ఇంతకీ కళ్ళతో చూడ్డంతప్ప బావ దరిమిలాకి తనెప్పుడన్నా వెళ్ళిందా ? చివర కొక్క మాటన్నా ఎప్పుడన్నా మాట్లాడిందా ? చేతుల్తో మొహం కప్పుకుని, చిన్నపిల్లలా ఏడ్చిందావిడ. ఒంట్లో నిస్త్రాణ, మనసుతో వేదన కలిసి ఎంతసేపలా నిష్ప్రాణంగా ఉండిపోయిందో ఆవిడ, కోడికూత వినిపించగానే, ఉలిక్కిపడి మళ్ళా యధాస్థితికి వచ్చి బస్తా భుజాని కెత్తుకుని

కేసు మంటూండే తలుపుని మెల్లిగా దగ్గ రేసి, వాళ్ళు పడుకుంటే, బిగువెక్కిన గుండెల్ని చేత్తో రాసుకుంటూ బయ ల్దేరింది. గబగబా నడుస్తూన్నదల్లా, తీరా కరణంగారి గుమ్మందాటబోతూంటే కాళ్ళింక కదలడం మానేశాయి. ఏం జరి గిందో, ఏమో ఇంట్లో వాళ్ళంతా వెనక ముందువాళ్ళుకూడి ఏదో గాభరాపడుతూంటే, ఊళ్ళోవాళ్ళంతా ముందర వసారాలో నిల బడి తీవ్రంగా దేన్నిగురించో తర్కించు కుంటున్నారు. ఏసలుగా స్తంభానికి తలాన్చి నిల్చునున్న అతన్ని హితవుగా వీధి లోకి తీసుకొచ్చి ఏదో అడుగుతున్నాడు ముసలాయన. ఓహో దారి పొడుగున అందరూ ఇంత పెందరాళే మేలుకుందుకు కారణం ఇదా అనుకుంటూ గాభరాపడుతూ వేరే మార్గంలేక, ఒద్దనుకుంటూనే గోడ వార నక్కిందావిడ. ఇంటి కొస్తే ఎడంగా వచ్చాంగదా నని గావల్ను మామూలు పాయిలోనే మాట్లాడుకుంటున్నారు వాళ్ళిద్దరూ.

'చెప్పెయ్యి బాబూ, ఇన్నాళ్ళా, ఇంత యోగ్యుడనిపించుకున్న నువ్వు, యిలా ప్రవర్తించడం ఏమీ బాగుండదు' అని మాట్లాడుతున్నాడు ముసలాయన.

'నన్ను నమ్ముకున్న మరొకరికి వాగ్దా త్తం ఇచ్చేయడంవల్ల తప్పు, దాచవలసిన రహస్యాలూ తలవంపులొచ్చే తప్పుదార్లూ నాకేమీలేవు. నామాట నమ్మండి', పొడిగా అంటున్నాడతను.

'పోనీ, ఇలాగవన్నా నీ భార్యకి చెప్పం డొయ్యిగా?'

'దేవే పాపం ఎరుగదే' అంటూ ఓపారి, రెండుసార్లు కాదు, లక్షసార్లు చెప్పాను. విధవలోకం, అబద్ధాల్ని నమ్మినంత త్వరగా నిజాన్ని నమ్మదే? లేకపోతే ఎవర్నో పేరంటాల్ని పెళ్ళాడకవేదుకు బదులు పాపం ఆ కానమ్మనే పెట్టుకుని, ఆనీరి, పసుపుకుంకం ఆవిడకే ఇవ్వనే అంటే, దానికి వెయ్యి విలువలు పలావలూ అల్లి, నానావాదాంతంచేసి చివరకి నూతులో దూకుతుందా? వెంటనే దిగి తీస్యబట్టిగాని, లేకపోతే పీల తేన్చా- పోయేవాళ్ళా? ఛీ, సాని అడదాన్ని చూస్తే ఇంత అలుసా దీనికి?'

'ఇలా చేయడం తప్పేననుకో, అయినా నువ్విలా విడిగా సంధించడం, స్యైగా...'

'అది తప్పేననుకోండి, అయినా దేవుడి సాక్షిగా ఆరోజు నేనలా చెయ్యాలని చెయ్య లేదు. తాతయ్య పోయాడంటే పొరుగూ రెళ్ళినవాణ్ణి, దహనక్రియల నిమిత్తంగా ఆగి, ఎలాగో సగందారి ఒచ్చాను గదా, మళ్ళా వెనక్కెందుకనుకుని కాలవ గట్టుంటే ఇలా వచ్చేసి స్నానం చేశాను అనుకోకుండా ఆవిడ కనిపించింది. మన సులో ఏనాడో నాటుకుపోయిన మమత కారణంగా, సరిగ్గా సమయానికి దగ్గరున్న ఆ పువ్వుల్ని ఆవిడకిచ్చాను. అంతే!

'అయినా, ఎంతన్నా పరాయాడదేనా?'

'కాదు, ఆవిడ నాకు పరాయిదెప్పటికీ కాదు. భాజామంత్రాల్తో, అగ్నిసాక్షిగా మంగళసూత్రం కట్టినా...' ఆవేశంగా గట్టిగా అరిచేసినవాడల్లా అంతలో నాలిక్కొరుక్కుని ఊరుకున్నాడు అతని కేకలు వినగానే, ఇంట్లోవాళ్ళంతా హరి కేన్ లేంపుల్తో సహా ఇవతలికొచ్చి, బల్లిలా గోడకంటుకుపోయిన ఆవిణ్ణి స్పష్టంగా చూసేశారు, 'ఇదుగో, ఈ మరిడెమ్మ తల్లి, నాకూతురి కాపరంలో నిప్పులు పోస్తూంట' అంటూ తీర్థయాత్రలు పూర్తిచేసుకుని ఆ సాయంత్రమే వచ్చిన అతని అక్కగారికి ఆవిణ్ణి చూపించింది కరణంగారి తల్లి, 'అలాగా!' అంటూ అనుమానంగా ఆవిణ్ణి పరీక్షగా చూసిన అతని అక్క, ఆవిడ కుడిచెవి కిందనున్న పెద్ద పుట్టుమచ్చా, ఉంగరాలజుట్టూ చూసి గుర్తుపట్టి 'అదేవ్యా, ఇది నా మరదలు కావుడ్రా' అంటూ గట్టిగా కౌగలించుకుని, 'ఇదుగోనే, నీ యింటికి మళ్ళా పెద్దదిక్కూ' అంటూ ఆవిణ్ణి తీసుకెళ్ళి ఆవిడ భర్తపక్కన కూర్చో పెట్టింది.

ఇక చెప్పాలా? అంతవరకూ ఆవిణ్ణి నానాకూతలూ కూసి దూషించిన ఆ ప్రజలే, ఆ నోళ్ళతోనే 'తన సవతి సుఖం కోసం తన కాపరం కూడా వదులుకుంది' అంటూ, నిజంగా ఇలాంటి ఉత్తమ ఇల్లాళ్ళుండబట్టే, ఈపాటన్నా భూమ్మీద చినుకుపడుతుందేమోనర్రా' అంటూ ఆనాటి నుంచీ భూషిస్తూ, ఇంట్లోవాళ్ళు పై వాళ్ళూ కూడా ఆవిణ్ణి ప్రత్యక్షదైవం గానే పూజించసాగారు.


'ఇవాళ మానాడి పుట్టినరోజు గనక పార్వతీదేవల్లే మీరు ముందుగా అక్షతలు వెయ్యాలి.'

'ఎంతసేపైనా సరే, మీ రొస్తేనేగాని మా పిల్లని పెళ్ళికూతుర్ని చెయ్యమం డోయ్!' అంటూ ఆదివరకల్లా తన ఎదురుగానే నిందించిన ప్రజలు ఇప్పుడు తనకిలా అగ్రాసనం ఇవ్వడం చూసి, లోకంపోకడ అంటే ఇదేగాబోల్ను అను కునేది తనలోతనే నవ్వుకుంటూ ఆవిడ. ●



ప్రమాదంలో ముక్కలైన ముఖం పునర్నిర్మించారట

'సియోనాపాలో' అనేచోట ముక్కలైన వేజేను కునే ఏర్పాటం ఒకటి జరిగింది. ఎడ్వర్ ఫెర్నిరియా అనే 21 సంవత్సరాల కుర్రాడికి కారు ప్రమాదంలో ముక్కు ముఖం అన్నీ ఏ భాగానికి ఆ భాగం ముక్కలైపోయాయిట. అతన్ని ఆసుపత్రిలో చేర్పిన ఏనిమిది గంటలకు అతని తండ్రి ప్రమాదం సంభవించిన ప్రదేశానికి వెళ్లి తన కొడుకు ముక్కు,



పై పెదవి, క్రింది పెదవి, క్రింది దవడ అన్నీ రోడ్డుమీదుంచి ఏరి పట్టుకెళ్లి ఆసుపత్రిలో యిచ్చాడట. గొంజగా పెరీరా, లూయిగాస్ ఆంతెంబ్రోసో అనే యిద్దరు డాక్టర్లు ప్లాస్టిక్ సర్జరీచేసి ఆ భాగాలన్నీ అతని ముఖానికి అమర్చారట. ఆపరేషను ఎలా ఆనందదాయకంగా ముగిసిందని ఆ యిద్దరు డాక్టర్లూ తృప్తిచెందారట. అతని ముఖం పోలికలు రావాలంటే మరోసారి ప్లాస్టిక్ సర్జరీ చేయాల్సి వుంటుందని డాక్టర్ పెరీరా చెప్పారు. "చలికాలం రాత్రి కనుక అతని ముఖంలోని భాగాలన్నీ రోడ్డుమీద ఎనిమిది గంటలసేపు పడి వున్నా పాడుకాలేదు." అన్నారట. ఇంకానయం ఆ దేశం మన ఇండియాలో అయితే కుక్కో, పిల్లో ఎత్తుకుపోయుండేది. కాదూ!

బహిరంగ హత్య

కలకత్తాలో ఒక వ్యాపారి తన కొట్టు మూసి, యింటికి వచ్చేసరికి పంజాబీలను పోలిన ఇద్దరు మనుష్యులు ఆయన్ని పిస్టల్‌తో కాల్చి చంపి అంతమంది జనం చూస్తుండగానే పారిపోయారట. వెంటనే పోలీసుశాఖ వచ్చి శోధన, పరిశోధన ప్రారంభించింది.

* * *

పాకిస్తాన్ సరిహద్దు సమీపంలోవున్న 'ముద్ కాచర్' అనే గ్రామంమీద బందిపోటులు పడి దోచుకుంటుండగా, ఆ వూరి ప్రజలే ఎదురుతిరిగి పోరాడారట. ఫలితం— ఒక బందిపోటు, మరి నలుగురూ చనిపోయారట. ఇది మార్చి 3 వ జరిగింది.

* * *

3 వ తేదీన అహ్మదాబాద్‌లో బారిజ అనే చోట గవర్నమెంటు గిడ్డంగిలో వున్న 20 ధాన్యం బస్తాలు దొర్లి అక్కడున్న ముగ్గురు నలిగి చనిపోయారట. వీరు బస్తాల క్రింద పాతేసుకు పోయారట. హుం. ధీ— మానం తినవలసిన ధాన్యం మనవే తినడం ప్రారంభిస్తే ఎలా!


మంచి మార్పు!

నర్సులు వేసుకునే తెల్లటి గౌనులకు, తెల్లటి మేజోళ్ళకు, కాలరుకు, పైన టోపీలకు, కుట్టు సరాలీ, వుతుకు ఖర్చులు వగైరాలు కొన్నివందల రూపాయలు ఖర్చవుతున్నాయని 'లండన్' ఆస్పత్రి ప్రొప్రయిటరు, వారి దుస్తుల మార్పు చేసింది. శరీరానికి పూసినట్టుండే నీలం గౌను, నడుముకు నల్లని బెల్టు ప్రవేశపెట్టింది. (దీనివల్ల మేజోళ్ళు ఖర్చు వుండదు) తెల్లని దుస్తుల్లో చక్కగా కనిపించే లేత వర్ణాలు నీలం— శరీరానికి హత్తుకుని వుండే దుస్తుల్లో అందంగా వున్నదనీ, "ఏదయితే మాకేం పర్వాలేదు వంటి సొంపులు యింపుగా కనిపించేదే ఎక్కువ తెలుస్తున్నాయి చాలు" అని ఆసుపత్రిలో రోగులు(?) హర్షం వెలిబుచ్చారట.



సూర్యుని కోడిగుడ్డు!

ఇంఫాల్‌లో ఆ మధ్యన ఒక గుడిశ మీద ఆకాశం తెలియని వస్తువొకటి పడిందట. మొన్న 2 వ తేదీన సూర్యోదయం అయ్యేసరికల్లా అది వున్నట్టుండి మండి, ఆ యింటిని భస్మం చేసిందట. చుట్టు



పక్కల జనం మంటలనార్పి, ఆ వస్తువును పట్టుకొని బారెడు మన్నులో దాచి పట్టుకెళ్లి పోలీసుశాఖకు అప్పగిస్తే, వారు దాన్ని 'పరిశోధనశాఖ'కు యిచ్చారట. ఆ వస్తువుకు సూర్యకాంతి తగిలితే మంటపుట్టే స్వభావం వుందన్నారు. ఆ సూర్యుని కోడిగుడ్డు ఏమిటో ఇంకా రాలేదు— తెలియరాలేదు.

రోమియోలకి శృంగభంగం

కలకత్తాలో ఒక కారులో విద్యార్థినులు వెడుతుంటే ఆ కారును మరో విద్యార్థి బృందం వెంబడించిందట. విద్యార్థినులు వాళ్ళ అల్లరి భరించలేక— మా కారును వెంబడించడమే గాకుండా అసభ్యమైన మాటలు మాట్లాడుతూ, ఇంకా అసభ్యకరమైన సౌంజ్ఞలు చేసి ఆనందిస్తున్నారని రోడ్డుమీద వారితో ఫిర్యాదు చేసేసరికి రోడ్డుమీద వారా రోమియోలను తన్నడమేకాక వారు ఎక్కివచ్చిన కారుకు నిప్పు పెట్టారట. (మార్చి 3 న) అసలే అది కలకత్తా కదా మరి.

—ఫాలాక్షుడు



"తల్లిప్రేమ" లో పద్మశ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి.

చిత్రసమీక్ష:

తల్లి ప్రేమ

తల్లిప్రేమ నవమాసాలు మోసికన్న బిడ్డమీదకే పరిమితం కాదని, పెంచిన బిడ్డమీద కూడా ఆమెకి అదే మమకారం వుంటుందనే సత్యాన్ని బోధించడానికి ప్రయత్నించిన చిత్రం 'తల్లిప్రేమ'

'స్వార్థత్యాగాన్ని' చేతపట్టుకున్న కథ తల్లిప్రేమ చుట్టూ తిరుగుతుంది తల్లిప్రేమ, స్వార్థత్యాగం చిత్రంలో సమపాళ్లలో అతిగా కనిపించినా— ప్రేక్షకుల సానుభూతి పాత్రలకి, ఆదరాభిమానాలు నిర్మాతలకి దక్కుతాయి.

కేశవరావు ఆవూరి ప్రెసిడెంటు అతని భార్య సీత మరిదిని తల్లిగా పెంచుతుంది చాలాకాలానికి — ఆమెకీ, ఆమె తోడికోడలికీ ఒకేసారి సంతానం కలుగుతుంది తోడికోడలి ప్రాణ సంరక్షణార్థం తన బిడ్డని ఆమెకి 'త్యాగం' చేస్తుంది ఆ బిడ్డ మరిదిగారి బిడ్డగానే పెరుగుతాడు సీతమ్మ గొడ్రాలుగానే పిలవబడుతుంది! ఆమె బిడ్డతల్లిగా గుర్తింపబడినప్పుడు కథ క్లయిమాక్సు (వుంటే) విడిపోతుంది ఇదీ కథ

గ్రామ వాతావరణాన్ని, వ్యక్తుల మనస్తత్వాలని చూపిస్తూ గ్రామాల్లో నేటి అభ్యుదయ పథకాలని ప్రచారంచేసిన ఉత్తమ చిత్రం ఇది!

కేశవరావుగా యన్ టి రామారావు భావప్రకటన అత్యుత్తమంగా వుంది పాత నటన తలదన్ని నటించారు సీతమ్మ తల్లిగా సావిత్రి ప్రేక్షకులనుంచి ఎంతో సానుభూతిని అందుకుంటారు ఈ పాత్ర ఆమె నటనాజీవితంలో ఒక మలుపు. నరజంగా పద్మనాభం, విమలగా గీతాంజలి చిత్రాన్ని రసవత్తరం చేశారు తదితర పాత్రలలో నాగభూషణం, రాంమోహన్, కాంచన, ఛాయాదేవి, రేలంగి పాత్రోచితంగా నటించారు

భమిడిపాటి రాధాకృష్ణ రచన బాగున్నది సుదర్శనం సంగీతం పరవాలేదు. చిత్రాన్ని 'హిట్'గా ఏ అసభ్యతకి తావివ్వకుండా చిత్రీకరించిన దర్శకుడు శ్రీకాంత్ నిర్మాత యన్. ఆజమ్ అభినందనీయులు.

సీతరాజు ●



"సతీ అరుంధతి" లో కాంతారావు, జమున.

సినిమా

మార్చి 1 వ తేది ఉదయం గం. 9–30 నిలకు రేఖా అండ్ మురళీ ఆర్ట్సు 'శ్రీరామ కథ' మొదటి పాట రికార్డింగ్ శ్రీ కోదండపాణి దర్శకత్వంలో విజయగార్డెన్స్ థియేటర్లో జరిగింది శ్రీ పద్మనాభం దగ్గరుండి ఆనాటి కార్యక్రమాన్ని సాఫీగా నడిపించారు శ్రీ వీటూరి వ్రాసిన—


'రామ కథ, శ్రీరామకథ,
ఎన్నిమార్లు దర్శించిన గానీ,
ఎన్నిసార్లు ఆలకించిన గానీ,
తనివితీరని దివ్యకథ,

అనెడి పాట చిత్రంలో 15 నిమిషాలుంటుందని నారదుడు పాడే యీ పాటను యువ గాయకుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యం మొదటి టేక్‌లోనే అత్యద్భుతంగా పాడాడని నిర్మాత పద్మనాభం వెల్లడించారు ఈ పౌరాణిక చిత్రం యొక్క షూటింగు షెడ్యూలు మార్చి 14 న ప్రారంభమవుతుందని మొదటి షెడ్యూలు ఔట్‌డోర్‌లో జరుగుతుందని చెప్పారు

రికార్డింగ్‌కు వచ్చిన ఎస్ ఆర్ నందిని ఏమిసార్, ఎన్ని పిక్చర్లకు వ్రాస్తున్నారు? అని ప్రశ్నించాను 'మాధవి, బాబా మూవీస్, రాంగోపాల్ సంస్థలకు వ్రాస్తున్నాను' అని సమాధానమిచ్చారు

ఏప్రిల్‌లో తెలుగు చిత్రానికి దర్శకత్వం

గార్డెన్స్‌నుండి ప్రసాద్ స్టూడియో వెళ్లాను అక్కడ దర్శకులు ప్రత్యగాత్మ 'రాజ్ అవుర్ రంక్' చిత్రం యొక్క షూటింగులో పూర్తిగా నిమగ్నులై వుండి కూడ నన్ను చూచి, కాస్త వీలు కల్పించుకుని వచ్చి పలకరించారు ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూలులో యీ చిత్రం పూర్తి అవుతుందని, మార్చి 12 నుండి ఏప్రిల్ 10 వరకు కె కె ఫిలింస్ 'తమన్నా' చిత్రం యొక్క ఫైనల్ షూటింగు బొంబాయిలో ముగించేసి ఏప్రిల్ 12 కు మద్రాసుకు వచ్చి, ఒక తెలుగు చిత్రాన్ని డైరెక్టుచేసే వుద్దేశ్యంలో వున్నట్టు వ్యక్తపర్చారు 'బహుశా పి ఎ పి కి ఒక చిత్రం చేసిపెట్టొచ్చు' అన్నారు



'భార్య'లో జ్యోతిలక్ష్మి

'నిద్రపోయి వారం'

ప్రసాద్‌నుండి ఎ వి ఎం కు వెళ్లాను. అక్కడ 'లామర్త నెంజమ్' చిత్రంయొక్క షూటింగు జరుగుతూ వుండింది అందులో నాయికలు యిద్దరు శ్రీమతి సరోజ దేవి, కుమారి వాణిశ్రీ వారిద్దరికీ సంబంధించిన సన్నివేశాలను దర్శకులు శ్రీ బాలచందర్ చిత్రీకరించడం అయిన తర్వాత నన్ను చూచి వాణిశ్రీ సెట్టు బయటికి వచ్చింది 'ఏమిటమ్మా, చాలా చిక్కిపోయారే' అని అడిగాను 'ఏం చేసేదండి, రాత్రింబవళ్లు బిజీ షెడ్యూల్స్‌లో పాల్గొంటున్నాను. నిద్రపోయి ఒకవారం అయింది' అని చెప్తూవుంటే ఆమె పరిస్థితిని చూచిన నాకు జాలి వేసింది. 'మరి ఎప్పటిదాకా మీరు బిజీ కాల్‌షీట్లు యిచ్చివున్నారు'ని అడిగాను 'జూన్ వరకు ఒక్క నిమిషం కూడ విశ్రాంతి దొరకదు', అన్నదామె ఈ మధ్య యేమయినా కొత్త చిత్రాలను

సినిమా డైరీ

● తెలుగులో సిల్వర్ జూబ్లీ చేసుకున్న "ఉమ్మడి కుటుంబం" చిత్రాన్ని ఎ వి ఎం తమిళంలో నిర్మిస్తున్నది ఇందులో సావిత్రి ధరించిన పాత్రను వాణిశ్రీ, కృష్ణకుమారి పాత్రను జయలలిత, హీరోగా ఎం జి ఆర్ నటిస్తున్నారు

● నవశక్తి ఫిలింస్ "సిరిత్తముగం" చిత్రంలో విజయనిర్మల కథానాయికగా నటిస్తున్నది

● ప్రముఖ హిందీ నటుడు రాజకపూర్ నిర్మించనున్న హిందీ చిత్రాన్ని శ్రీ సత్యజిత్‌రాయ్ డైరెక్టు చేస్తారు

● మద్రాసులో ప్రస్తుతం ప్రదర్శింపబడుతున్న 'ది గ్రేట్ ఈస్టర్న్ సర్కస్'ను [illegible] నిర్మాతలు తమ చిత్రాలలో వుపయోగించ నిశ్చయించారు

● మన చిత్రాలకు, ఉత్తమ చిత్రాలకు ప్రతి ఏడాది అవార్డులు పంచి పెట్టడానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించింది

● న్యూ ఇండియా నిర్మించే రెండవ చిత్రంలో రవిచంద్రన్, జయలలిత ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు

● గత రెండు మాసాలుగా మూసివుంచబడిన కర్దార్ స్టూడియో (బొంబాయి) మళ్లీ తెరవబడింది

● శ్రీ సుందరలాల్, దూండియా నిర్మించిన "[illegible]" హిందీ చిత్రానికి "ఉత్తరప్రదేశ్ పాత్రికేయ సంఘం" ప్రథమ బహుమతి వచ్చింది

● పద్మిని పిక్చర్స్ [illegible] యశ్రీ, ఎం జి ఆర్ తో నాయికగా నటిస్తున్నది

● 'పూలరంగడు' పదకొండు థియేటర్లలో వంద రోజులు విజయవిహారం చేశాయి హైదరాబాదులో శతదినోత్సవం జరిగింది

మీకు తెలుసా?

పద్మశ్రీ వైజయంతిమాలకి, డాక్టరు బాలీకి మార్చి 10 వ తేదిన మద్రాసులో వివాహం జరుగుతుంది ఆ రోజు సాయంత్రం విజయ గార్డెన్స్‌లో రిసెప్షన్

నటీరాజశ్రీ యిటీవల 'మయిలాడుం పారై' షూటింగు' సందర్భంగా కోవలంవద్దనున్న సముద్రంలో మునిగి పోవాల్సింది, కాని ప్రముఖ హీరో రవిచందర్ ఆమెను కాపాడాడు

తెలుగునటి మీనా కుమారికి పెద్ద రంగులపూల చీరలంటే చాల యిష్టం.

ప్రఖ్యాత నిర్మాత శ్రీ త్రివిక్రమరావు సంగీతశాస్త్ర పారంగతుడు అని మీకు తెలుసా!

వేటి ప్రముఖనటి వాణిశ్రీకి వానలో తడవడమంటే మహా సరదా.

క్యారెక్టరు యాక్టరు శ్రీ గుమ్మడికి తెనాలిలో రేడియో దుకాణం వుండేది

కల్పన చిత్రనిర్మాత శ్రీ బాబు రావును చూస్తే 20 సంవత్సరాల వాడుగా కన్పిస్తాడు కానీ ఆయన ముగ్గురు బిడ్డల తండ్రి

శ్రీ పి బి శ్రీనివాస్‌వద్ద గొట్టం లాంటి పెన్సిల్ రెండు, మూడు రంగుల్లో వుంటూ వుంటుంది

ప్లేబాక్ జానకి నగలను యెప్పుడూ పెట్టుకోదు సాధ్యమయినంతవరకు ఖద్దరు చీరెలను కట్టడం అలవాటు

అంగీకరించారా' అని ప్రశ్నించాను 'మొన్ననే ధనభాగ్యం పిక్చర్స్‌కు ఒప్పుకున్నాను ఏ వి ఎం 'ఉమ్మడి కుటుంబం'లో సావిత్రి అక్కయ్య ధరించిన పాత్రను తమిళంలో వేస్తున్నాను శ్రీ వామా మీనన్ చిత్రంలో శివాజీతో నటిస్తున్నాను ఇవి కాక పూమగల్ ప్రొడక్షన్స్‌లో రవిచందర్‌తో నటించమని అడిగిపోతున్నారు' అని జవాబిస్తూ, 'ఆంధ్ర సచిత్ర వారపత్రికలో లేఖావాణి ద్వారా తన్ను పరిచయం చేస్తున్నందుకు చాలా థ్యాంక్స్' అండి అని తన సంతోషాన్ని ప్రకటించింది

'ఉత్తమనాట్యకత్తెగా కూడా ప్రేక్షకులు గుర్తిస్తారు'

ఏ. వి. ఎం నుండి వాహిని కేసి వెళ్లాను అక్కడ నాల్గవ ఫ్లోర్‌లో చాలా ప్రొడక్షన్స్ షూటింగు జరుగుతూవుందని తెలిసి లోపలి కెళ్లాను వెళ్లడమే తరువాయి దర్శకులు రామినీడు, నిర్మాతలు శ్రీ సత్యనారాయణ, విక్రంసింహ 'రండి, రండి అని అప్యాయతను కురిపిస్తూ సెట్టులోకి తీసుకెళ్లారు మా చిత్రానికి 'బంగారు సంకెళ్లు' అని పేరుపెట్టాం మొట్టమొదట మీ 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో మా స్టైటిల్ రావాలని ఆశపడ్తున్నాం అని దర్శకులు కోరారు

'బంగారు సంకెళ్లు' చిత్రంలో శ్రీమతి జమునా రమణారావును ఒక ఉత్తమనటిగానే గాక ఒక ఉత్తమ నాట్యకత్తెగా ప్రేక్షకులు గుర్తించగలరు అని దర్శకులు ముగించక ముందే శ్రీమతి జమున సర్వాలంకార శోభితయై రంగప్రవేశం చేసింది. నృత్య దర్శకుడు శ్రీ హీరాలాల్ యిచ్చిన శిక్షణ ప్రకారం కథానాయిక జమున కథాకళి, భరతనాట్యం, లావణ్య, కూచిపూడి నృత్యాలను కన్నులపండువు చేసేవిధంగా అభినయించింది ఈ చిత్రంలో శ్రీమతి జి వరలక్ష్మి నాట్యశాలకు అధిపతురాలు. ఆమె శిక్షణలో శ్రీమతి జమున అద్భుతనాట్యకత్తెగా శిక్షితురాలవుతుంది కానీ, పాశ్చాత్య నాట్యంలో ఆమెకు ప్రవేశం వుండదు ఆ సమయంలో శాంతినికేతన్ విద్యార్థి శ్రీ హరనాథ్ వచ్చి ఆమెకు 'వెస్టరన్ స్టెప్స్'నుకూడ నేర్పిస్తాడు ఈ సన్నివేశాన్ని సహజంగా చిత్రించారు దర్శకులు రామినీడు

చక్కని కోణాల్లో చిత్రీకరణ

నాల్గవ ఫ్లోర్‌నుండి మూడవ ఫ్లోర్ లోకి అడుగుపెట్టాను సెట్టులో కృష్ణ విజయనిర్మలతో సరసమాడుతూ, ఆమె చేతిలోవున్న తమలపాకులను నోటితో అందుకునే దృశ్యాన్ని దర్శకులు సంజీవరావు 'అత్తగారు–కొత్తకోడలు' చిత్రానికిగాను చిత్రించారు విజయనిర్మలను తన బాహువుల్లో బంధిస్తూ, కృష్ణ యిలా అంటాడు. 'నాకు తెలుసని, నీకు తెలియదనికూడ నాకు తెలుసు'

దానికి విజయనిర్మల సిగ్గుతో తల వంచుకుని 'మరి గిరికి ఉత్తరం వ్రాశారా', అని ప్రశ్నిస్తుంది, 'ఓ, ఎస్, యీపాటికి వస్తూనే వుంటాడు, మరి మన రెండో నాటకం ప్రారంభిస్తామా?' అంటాడు. 'కట్' అన్నారు దర్శకులు సంజీవి. శ్రీ కె ఎస్ ప్రసాద్ యీ సన్నివేశాన్ని చక్కటికోణాల్లో చిత్రీకరించారు శ్రీ బాబు



'నిలువుదోపిడి'లో ఎన్. టి. రామారావు, దేవిక

రావు నిర్మిస్తున్న యీ చిత్రాన్ని ఏప్రిల్‌లో పూర్తిగా విడుదల చేస్తారు

*　　*　　*

శ్రీ బాబూరావు వయస్సులో చిన్నవాడయినా, దొడ్డబుద్ధిగలవాడు. మర్యాద మన్ననా తెలిసిన ఉత్తముడు. తన యూనిట్‌లోవుండే ప్రతివారితో మంచిగా మసలుతూ అందరిచేత సెభాష్ అనిపించుకుంటాడు లైట్‌బోయ్‌నుండి ఆర్టిస్టువరకు శ్రీ బాబూరావును మెచ్చుకోవడన్నినా చెవులారా విన్నాను మంచిసాంప్రదాయాలను యేర్పరుస్తున్న యీ యువకుడికి మంచి తప్పక గల్గుతుంది. నిర్మాతగా నిలబడి మంచి చిత్రాలను నిర్మించగలడనిఆశించవచ్చు

చిత్రలోకంలో చరిత్ర సృష్టి

ప్రముఖ నటి శ్రీమతి జి వరలక్ష్మి తమిళ 'హరిశ్చంద్ర'ను మార్చి 22 న తమిళనాడులో విడుదల చేస్తున్నట్లు, తన తెలుగు 'మూగజీవులు' చిత్రాన్ని జిల్లాల వారీగ అమ్మేసినట్లు, తన తదుపరి చిత్రానికి 'తప్పటడుగులు' అని పేరు పెట్టినట్లు యిటీవల ఆమెను 'బంగారునంకెళ్లు' సెట్స్‌లో కలిసినప్పుడు వెల్లడించింది. 'మూగజీవులు' చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, కథ, సంభాషణలను నిర్వహించడమే గాక కథానాయిక పాత్రను కూడ ఆమెయే పోషించింది ఇంతవరకు యే స్త్రీ చెయ్యని సాహసాన్నిచేసి చిత్ర పరిశ్రమలో చరిత్రను సృష్టించింది



'ప్రేమకథ'లో రవిచంద్రన్, కె ఆర్. విజయ

సినిమా

అందరికీ అభిమాన పాత్రురాలు

ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న రమాప్రభ యిటు తెలుగు, అటు తమిళ చిత్రాల్లో నటిస్తూ అందరికి అభిమాన పాత్రురా లయింది ప్రస్తుతం సత్యా మూవీస్‌లో 'ఎం జి ఆర్' 'చోలతో నటిస్తూంది. జె ఆర్ మూవీస్‌లో, నవమణి పిక్చర్స్‌లో నాగేష్‌తో నటిస్తూంది కల్పన, బాలా ప్రొడక్షన్స్‌లో రాజబాబుతోనూ, పద్మశ్రీలో పద్మనాభంతోనూ నటిస్తూంది.

*　　*　　*

వాహినిలోని మరియొక ఫ్లోర్‌లో జన రంజని పిక్చర్స్ షూటింగులో శ్రీ గుమ్మడి, శ్రీమతి అంజలీదేవి ఒక జోలపాటకు పెదవులను కదపటం చూచి, దర్శకులు టి రామారావును 'ఏమిటంటి, యీ సన్నివేశం' అని అడిగాను 'ఇది డాక్టరు యిల్లు, ఆయన భార్య అంజలీదేవి పిల్లల్లేరూ మరొకరి బిడ్డను పెంచుకుంటారు ఆ పాపను నిద్ర బుచ్చడానికై యీ జోలపాటను పాడ్తారు' అన్నారు శ్రీ తాతినేని చలపతిరావు, సుబ్బయ్య చౌదరి నిర్మిస్తున్న యీ చిత్రం ఆరు రీళ్లు తయారైంది ముఖ్య పాత్రలను హరనాథ్, జమున, గుమ్మడి, అంజలీదేవి, రాజబాబు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు ధరిస్తున్నారు శ్రీ దాశరథి పాటలను, రావికొండలరావు సంభాషణలను వ్రాసారు.

తమిళంలో తల్లిప్రేమ

తెలుగులో విడుదలయిన 'తల్లిప్రేమ'ను శ్రీ అజీమ్ తమిళంలో నిర్మిస్తున్నట్లు చెప్పారు ముఖ్యపాత్రలను శివాజిగణేశన్, పద్మిని, కాంచనలు ధరించగలరని, శ్రీకాంత్ డైరెక్టు చేస్తారనికూడ ప్రకటించారు. తాను తెలుగులో ఒక జానపదాన్ని నిర్మించ దల్చినట్లు కూడ చెప్పారు

*　　*　　*

సూర్యా ఆర్ట్స్ పిక్చర్స్ 'పన్నీరు—కన్నీరు' చిత్రాన్ని గోల్డన్ స్టుడియోలో నిర్మిస్తున్నారు ఇప్పటికి నాల్గురీళ్ల చిత్రం తయారైంది. ముఖ్యపాత్రలను కృష్ణకుమారి, హరనాథ్, విజయలలిత, అనూరాధ, కుసుమకుమారి, సూర్యకుమార్, వరేష్ ధరిస్తున్నారు శ్రీ రాజశ్రీ, మధురశ్రీ, యీ చిత్ర రచనకు బాధ్యులు. శ్రీ టి. వి రాజు పాటలను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, దర్శకత్వం, నిర్మాణం వనులను శ్రీ పి శ్యామ్ రి పెట్టి నిర్వహిస్తున్నారు విజయలలితపై ఒక డ్యాన్స్ చిత్రీకరణ చెయ్యబడింది కృష్ణ



'అసాధ్యుడు'లో కృష్ణ, కె ఆర్ విజయ

కుమారి, హరనాథ్‌లు పాల్గొన్న కొన్ని ముఖ్యసన్నివేశాల చిత్రీకరణ గోల్డెన్‌లో ఫిబ్రవరి 22 నుండి 27 వరకు జరిగింది ఈ చిత్రాన్ని మేనెలలో విడుదల చెయ్యాలని నిర్మాత సంకల్పిస్తున్నట్లు వెల్లడించారు

ఆంగ్లో—అమెరికన్ పాట

మార్చి 6 వ తేదీన ప్రతిమా ఫిలిమ్స్ యొక్క రికార్డింగ్ గోల్డెన్ స్టూడియోలో పద్మశ్రీ రామారావు కొబ్బరికాయ కొట్టడంతో ప్రారంభమైంది శ్రీ టి వి రాజు ఒక ఆంగ్లో—అమెరికన్ పాటని శ్రవణానందకరంగా కంపోజ్ చేసారు. ఆ పాటను జాన్ ఇజాక్ పాడారు ఆ పాట యొక్క టెక్స్ట్ మీకూ వినిపిస్తాను

'ఆన్ ఎ హాట్ సమ్మర్ మార్నింగ్,
ఎ గర్ల్ వెన్‌ట్ వాకింగ్।
హర్ ఫేస్ జెలే ఫైన్,
యాన్ స్వీట్ యాన్‌మైన్।
హర్ వాక్‌ఐడా స్టయిల్,
యాన్ ఫాన్సీ యాన్ ఏరియల్!

ఈ పాటను చిత్రంలో పద్మశ్రీ రామా...



'తారాశశాంకం'లో దేవిక



'పాలమనసులు'లో జమున, హరనాథ్

రావు, నాయిక శీలాను చూపి పెడ్తారు. ఈ సాంఘికచిత్రంలో శ్రీ ఎన్ టి ఆర్ ను హుషారయిన పదహారేండ్ల ప్రాయంగల యువకుని పాత్రలో చూచి, మీ కళ్లను వినాదే నమ్మలేకపోతారు ప్రతిమా ఫిలిమ్స్‌ను లాల్ సోదరులు నిర్మిస్తున్నారు చిత్రం యొక్క షూటింగు ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభమౌతుంది ముఖ్య పాత్రలను శ్రీ రామారావు శీలా, రాజశాల, జ్యోతి లక్ష్మి, రాజబాబు, రాజశ్రీ గీతాంజలి, సత్యనారాయణ ధరిస్తారు

సినిషరా

ప్రముఖ రచయిత్రి లత సంభాషణలను వ్రాసారు శ్రీ ఎస్ ఎస్ లాల్ కెమరాను చేపట్టారు శ్రీ ఆర్ కె షణ్ముగం వ్రాసిన కథ ఆధారంగా ఈ చిత్రం నిర్మింపబడుతుంది పాటతో ప్రారంభమయిన ఈ పూజకు శ్రీయుతులు త్రివిక్రమరావు, పుండరీకాక్షయ్య, నవభారత్ ఫిలింస్ నిర్మాత, జగన్నాధరావు, బి ఎ సుబ్బారావు, ఉషా ఫిలింస్ రాజ



'ముద్దుపాప'లో బేబిరాణి

రాజసాల, రాజశ్రీ, సత్యనారాయణ, రాజబాబులు వచ్చి నిర్మాతలను ఆశీర్వదించారు.

నిర్మాతకి శుభాకాంక్షలు

ఎస్ వి ఎస్ ఫిలింస్ రెండవ చిత్రం యొక్క షూటింగు వీనస్ స్టూడియోలో మార్చి 6 వ తేది మధ్యాహ్నం మూడు గంటలకు జ్యోతి ఫిలింస్ నారాయణరావు స్విచ్ ఆన్ చెయ్యగా, త్రివిక్రమరావు క్లాప్ కొట్టగా ప్రారంభమైంది దర్శకుడు కె విశ్వనాథ్ కొబ్బరికాయ కొట్టారు. నిర్మాత జగన్నాధరావు విచ్చేసిన అతిథులకు మనస్వాగతం పల్కారు ముహూర్తానికి పద్మశ్రీ రామారావు, యు విశ్వేశ్వరరావు, పుండరీకాక్షయ్య, సన్యాసిరాజు, టి వి. రాజు, వాణి వెంకటేశ్వరరావు, కాంత కుమారి, కాంచన, సత్యనారాయణ, అల్లు రామలింగయ్యగాక మరి కొంతమంది వచ్చి నిర్మాతకు శుభాకాంక్షలందచేసారు. చిత్రం యొక్క మొదటి షాట్‌లో పద్మశ్రీ రామారావు, కుమారి కాంచన, కాంత కుమారి పాల్గొన్నారు.

చెన్నపురిలో హిందీ సినిమాలు

[కొంతకాలంగా మదరాసు రాష్ట్రంలో హిందీ సినిమాలు నడవటంలేదన్న సంగతి అందరికీ తెలిసిందే ఈ వ్యాసం రాసే సమయానికి మదరాసులో హిందీ సినిమాలు తిరిగి చూపబడుతాయని ప్రముఖులు ప్రకటించినప్పటికీ, ద్రా. ము. క. నాయకులు సినిమాలు చూపిస్తే తప్పు లేదన్నప్పటికీ విద్యార్థి నాయకులు మాత్రం ఇష్టపడకపోవటంతో ఆ ప్రయత్నం విరమించుకోవలసి వచ్చింది. మహారాష్ట్రాభిమాన సంస్థగా చలామణి అవుతున్న శివసేన మదరాసులో తీసిన హిందీ చిత్రాలు బొంబాయిలో నడవటానికి వీలులేదన్న సంగతి, ఆ తరువాత ఎ వి ఎమ్ సంస్థ అధిపతి వెళ్లి శివసేన ప్రముఖుడు శ్రీ ఠాక్రేని కలిసిన సంగతీ కూడా అందరికీ తెలిసినదే తమిళనాడులో 'జాతీయపతాకం తగులబెట్టిన సంఘటనని గురించి ప్రస్తావిస్తూ ఆ చర్యని శ్రీ అన్నాదురయి ఖండించినట్లయితే, తిరిగి హిందీ సినిమాలు రెండు ప్రాంతాలలోనూ ప్రదర్శించవచ్చునన్నారు శ్రీ ఠాక్రే]

సుప్రసిద్ధ తమిళ నటుడు శ్రీ శివాజీగణేశన్ బొంబాయిలో ఒక హిందీ సినిమా తీస్తున్నారు దీని నిర్మాణానికి శివసేన వారు ముందు అడ్డుపడ్డారు కాని తర్వాత అడ్డుని తీసేశారు

దీనికి కారణం ఏమిటి, అని పత్రికా విలేఖరులు అడగగా శ్రీ బాల్ ఠాక్రే ఇలా అన్నారు — శ్రీ గణేశన్ మహారాష్ట్ర శ్రేయోభిలాషులలో ఒకరు; కొంతకాలం క్రితం సుప్రసిద్ధ గాయకుడు, నటుడు అయిన బాలగంధర్వ గౌరవార్థం జరిగిన కార్యక్రమంలో ఆయన మదరాసునుంచి స్వయంగా వచ్చి పాల్గొనటమేకాక చక్కటి కానుకలు కూడా ఇచ్చారు, కొయినా నగరం భూకంపం నిధికి గొప్ప విరాళం ఇచ్చారు, అని

ఈ పేచీల సందర్భంలో శ్రీ మెయ్యప్పన్ (ఎ వి ఎమ్ అధిపతి) శ్రీ ఠాక్రేని కలుసుకున్నారు 'బాల్ ఠాక్రే ఎంతో సహనంతో, మర్యాదగా నాకు పరిస్థితులన్నిటినీ విడమరచి చెప్పారు ఆయన దేశాన్ని విడగొట్టే రకం రాజకీయవాదికాదు, జాతీయ నిర్మాణానికి మన నాయకులకి తోడ్పడుతున్నారు,' అన్నారు శ్రీ మెయ్యప్పన్.

[సోమవారం, మార్చి 11వ తారీకు నుంచి బొంబాయిలో తమిళనాడులో నిర్మించిన హిందీ సినిమాలు నడవవని ఒకవార్త—]

—వి. యస్.

స్వగృహంలో చిత్రానికి ప్రారంభోత్సవం

మార్చి 6 మంచిరోజు అందుకే నటుడు కాంతారావు తాను నిర్మిస్తున్న 'సప్తస్వరాలు' చిత్రాన్ని తన స్వగృహంలో ప్రారంభించారు దీని యొక్క షూటింగు ఏప్రిల్‌లో ప్రారంభం కాగలదు ప్రారంభ పూజకు దర్శకులు వేదాంతం రాఘవయ్య నాయిక రాజశ్రీ, సంగీత దర్శకుడు టి వి రాజు, నాయకుని ఆప్తమిత్రుడయిన వీర్రాజా వచ్చారు నిర్మాతను ఆశీర్వదించారు

నాయకీనాయకులు పాతవాళ్లే ఉంటారు

ఇందిరా రమణా నిర్మాత శ్రీ టి. పి సుబ్బన్న తన 'జన్మభూమి' జానపదచిత్రం యొక్క షూటింగును కూడ మార్చి 6 న ప్రారంభించారు ఈ చిత్రానికి గిడుతూరి సూర్యం దర్శకుడు నాయకీ, నాయకులుగా పాతవాళ్లే వుండగలరు సహాయ పాత్రను కొత్త నటీ, నటులు ధరిస్తారు కోదండపాణి సంగీతాన్ని సమకూర్స్తారు.

—శ్రీనివాస్



'బ్రహ్మచారి' లో నాగేశ్వరరావు, జయలలిత.

మూడవ టెస్టులో ఇండియా గెలుపు



వెల్లింగ్టన్‌లో మార్చి 4న జరిగిన మూడో టెస్ట్‌లో న్యూజిలాండ్‌పై విజయాన్ని సాధించి ఇండియా క్రికెట్ ప్రపంచంలో తన గౌరవాన్ని తిరిగి నిలబెట్టుకున్నది విదేశాల్లో ఆడి ఇండియా విజయాన్ని చేపట్టటం యిది రెండోసారి నడ్‌కర్ణి, ప్రసన్నల స్పిన్ బవులింగ్ న్యూజిలాండ్‌ని 200 దాటనీలేదు వాడేకర్ శతాన్ని సాధించాడు. సర్తీ మంచి సహకారాన్నందించాడు.

* * *

బాధ్యతారహితమైన, నిర్లక్ష్యంతో కూడిన ప్రముఖ భారత క్రీడాకారుల ఆట మద్రాసులో మార్చి 3 న ముగిసిన వారెల్ మెమోరియల్ మాచ్‌లో మద్రాసు ఛీఫ్ మినిస్టర్స్ XI ఘోర పరాజయం పాలవడానికి దారి తీసింది ఇంగ్లండ్‌కి చెందిన ఎం జె స్టీవర్ట్ నాయకత్వంలో అంతర్జాతీయ బృందం 290 పరుగుల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. మొదట బొంబాయిలో జరిగిన సి. కె నాయుడు మెమోరియల్ మాచ్‌లో కూడా ఈ జట్టే విజయాన్ని సాధించింది అది కూడా మనకి ఆర్థిక పరాజయమే కనీసం అంతర్జాతీయ వ్యక్తి అయిన ఫ్రాంక్ వారెల్ గౌరవార్థం అయినా మద్రాసు ఆటలో ఆటగాళ్లు మరింత బాధ్యతని, ఏకాగ్రతని ప్రదర్శించాల్సింది నిర్వాహకులు కూడా టెస్ట్ పోటీలకి గా భారీ ఎత్తున సన్నాహాలు చేయకుండా ఉండాల్సింది నా ఊహ సరైనదైతే నష్టం దాదాపు రు 15 000 దాకా ఉండొచ్చు మద్రాసులో క్రికెట్ పోటీల సందర్భంలో చివరిది కావటంవల్లనేమో ప్రేక్షకులు కూడా ఎక్కువమంది రాలేదు దానికితోడు ఆటగాళ్ళు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే విధంగా ఆడకపోవటంతో అది ప్రదర్శన ఆట మాత్రమే నవిపించేట్లుంది ప్రఖ్యాత ఆటగాళ్లలో చాలామంది నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు అంతర్జాతీయ బృందం 360 చేయడానికి పాకిస్తాన్ క్రికెట్ తార ఇబాదుల్లా, గ్రిగ్‌లు చేసిన శతాలు బాగా పనికివచ్చాయి ఎడమ చేతివాటు ఆటగాడు అండర్ ఉడ్ అద్భుతంగా బవ్లింగ్ చేశాడు ఇండియా 164, 111 చేసింది మద్రాసుకి చెందిన వెంకట రాఘవన్, వి వి కుమార్‌లు చక్కని బవులింగ్ చేశారు

* * *

రుమేనియా ఆటగాడు నాస్తాసె తన సీనియర్ సహాధ్యాయి టిరియాక్‌ని మార్చి 7 న ముగిసిన మద్రాసు రాష్ట్ర టెనిస్ ఛాంపియన్ షిప్స్ ఫైనల్‌లో ఓడించాడు డబుల్స్‌లో వారిద్దరూ ప్రేమ్‌జిత్‌లాల్, శ్యామ్ మినోత్రాలపై విజయాన్ని సాధించారు ఆడవాళ్ల బిరుదు బొబ్బిలి కుమార రాణికి దక్కింది జూనియర్ బిరుదు ఆనంద్ అమృతరాజ గెలుచుకున్నాడు ఆర్ కపూర్ 14 ఏళ్ల లోపు బాలురలో వచ్చాడు రోయప్ప వివే అబ్రహాంలు జూనియర్ డబుల్స్ గెలిచారు సీనియర్ ఈవెంట్స్‌లో వారిద్దరూ తమ సత్తాని చూపించారు. 11 ఏళ్ల ఇలంగో మంచి ఆటని ప్రదర్శించాడు

—కె ఎస్ నరసింహన్

పుస్తకాలు

తిలక్ కథలు

(కథలసంపుటి. రచన: కీ. శే. దేవరకొండ బాల గంగాధరతిలక్. ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ—2. పంథొమ్మిది కథలు: 366 పేజీలు. వెల : అయిదున్నర రూపాయలు)

'సుందరీ— సుబ్బారావు', 'ఉంగరం', 'ఊరిచివర ఇల్లు', 'సముద్రపు అంచులు' 'ఆశాకిరణం' చదువుతుంటే అప్రయత్నంగ కళ్ళవెంట నీళ్ళువచ్చాయి.

'బాబు', 'సీతాపతి కథ', 'నల్లజర్ల రోడ్డు', 'దేవుణ్ణిచూసినవాడు' చదివితే ఆశ్చర్యంతోపాటు ఆనందం కలిగింది.

'సుందరీ— సుబ్బారావు' ఏకపత్నీవ్రతానురాగ ప్రేమ దృష్టి. జాలి. 'ఉంగరం' అమాయక అమ్మాయికత్వం, జాలి. 'ఊరిచివర ఇల్లు' వేశ్యకథ. గుండెలు చీల్చుకు పోతాయి. 'సముద్రపు అంచులు' జెస్తవాడి బ్రతుకు బళ్ళబాట. దిగులు. 'ఆశాకిరణం' కూతురు వేశ్య అయితే ఆమోదించే తండ్రి బ్రతుకు. దిగులు.

'ఊరిచివర ఇల్లు'లో వదిలిసలిది, రమవాక్కులు అసత్యం అని చెప్పింతర్వాత, ఆగంతకుడు పలాయనం చిత్తగించటంతో ముగిసిపోయి వున్నట్లయితే సాఫీగా నడిచే బండిలో చక్రం క్రింద రాయిపడి ఒక్క కుదుపు కలిగి మామూలుగా వెళ్ళిపోయే రెండెడ్లబండిలాగ పాఠకుడి గుండె వూగిసలాడిపోయి వుండేది.

తిలక్ హృదయవాది (తిలక్‌గారు అనను. కీ. శే. తిలక్‌గారు అని అసలే అనను. గురజాడ అప్పారావును ఏమీ అనను. నన్నయన్నా అనను. చిన్నయసూరినీ అనను. గారు అనటం వాళ్ళను అవమానపర్చటంతో సమానం, రమపట్ల సానుభూతి వుంది. కథ అలా ఆపలేకపోయాడు. గుండెలు పిండే కథా రచన చేయగల రచయిత అంతో ఇంతో కర్కశత్వం కలిగివుండ లేకపోతే కథముగింపు పకడ్బందీగా వుండదు. మహోత్తమ కథ ఎన్నుకొన్న తిలక్ చక్కగ వ్రాస్తూ మధ్యలో మనిషి అయిపోయి, కోమల హృదయుడయిపోయి, ముగింపు పెంచాడు. పెరిగిన ముగింపు తగ్గించి, భారతీయేతర భాషల్లోకి, ఆంగ్లంలోకి 'ఊరి చివరయిల్లు' అనువాదం చేస్తే, ఆంధ్రుల కథాసాహిత్యం స్థాయి అందరికీ అర్థమవుతుంది. అది ఉత్తమకథ.

'కవులర్షులు' ఈ సంపుటిలో అనవసరం. అది కథకాదు. కవులగుర్చి తిలక్ అభిప్రాయం. అది మినహాయించితే, ఈ సంపుటిలోని ఏ కథా, తెలుగు సాహిత్యంలోని ఏ ఉత్తమకథకూ తీసిపోదు.

శిల్పసౌందర్యమో, పాత్రచిత్రణ వైశిష్ట్యమో, వాస్తవ సమాజచిత్రీకరణమో, కవితాస్థాయి చేరుకొన్నభాషా సౌకుమార్యమో, విడివిడిగానో, సమష్టిగానో ప్రతికథలోనూ ప్రత్యక్షమవుతాయి. ఏ కథను దూరంగా వుంచుదామనుకొన్నా, ఏదో ఒక గుణంగానీ, గుణ సమూహాంగానీ ఆ కథను దూరం చేసుకోనీయవు.

ఏ ఒక్క లక్షణమో ఉందిలెమ్మనుకొంటే ఆ ఒక్క గుణమూ ఉన్నతస్థాయిలో ఉంటుంది. తెలుగు దేశం నోచుకొన్న పదిమంది ఉత్తమకథా రచయితలలో తిలక్‌కు సముచిత స్థానం వుంది.

వస్తుతః తిలక్ రచయితకాదు. కాని, అతని కథలు అధికంగా లేవు. గురజాడ అప్పారావూ కథా రచయితకాదు. అతని కథలూ అధికంగా లేవు. అయితే వాళ్ళిద్దరూ వ్రాసిన కథలు దాదాపు అన్నీ ఆణిముత్యాలు. మరో అడుగుముందుకు వేసిచెబితే అప్పారావు ఆధునిక కథ రచనలోనూ ఆద్యుడే అయినా, అతని కథలకంటే తిలక్ కథలే గుణాధిక్యం కలిగివున్నాయి.

'బాబు'లో బాబును చూస్తే చెప్పలేని బాధ, 'కదిలేనీడలు'లో అతని జేబులోకి పోయి, వస్తూవుండే చేయిగూర్చి మూగతనం, 'ఏమీలేదు'లో ఉన్నచాలా సంగతి. 'రాత్రి 9 గంటలకు' శృంగారంవాలకం 'సముద్రపుఅంచులు'లో మెరికపడ్డ వీరి జీవితపు అంచులు విసిరేపడ్డప్పు, పద్మరక్షసి, పద్మదేవత మధ్య 'సీతాపతి కథ' పట్లజాలి, 'దొంగ'లో నిజాయితీ, 'అతనికోరిక'లో వేశ్యసానుభూతి, 'నల్లజర్లరోడ్డు'లో సిద్ధయ్యను విధికి వదిలి వచ్చిన బుద్ధిమంతుల మౌఢ్యంపట్ల విచారం, గుండె లేని గవరయ్యలో 'దేవుణ్ణి చూసినవాడు' తలెత్తటంపట్ల ప్రేమ, బాధ, 'నవ్వు'లో పరమార్థం, 'పరివర్తన'లో మలుపు నింపుకొన్న విచారరేఖలు, పాఠకులను పిచ్చివాళ్ళను చేస్తాయి ఆనందంలో ముంచెత్తుతాయి. కరుణలో రసప్లావితం చేస్తాయి. భావ శాబల్యంలో మునకలు వేయిస్తాయి.

తిలక్‌కథల్లో గుణవిమర్శ స్థలాభావం గుర్తుకు తెస్తుంది. దోషసమీక్షకు అవకాశం లేదు. ఇంతమంచి కథలు తెలుగులో ఈమధ్య అధికంగ రాలేదు. ఏరచయితా వ్రాసినవి అన్నీ ఇంత మంచికథలు కావు

ఆంధ్రపాఠకలోకం అవశ్యం చదవవలసిన కథల సంపుటి ఇది. వర్తమాన రచయితలు ఈకథలు అనుక్షణం చదువుతూ వుండవచ్చు. తిలక్ లేని లోపం ఈ కథలుచదివింతర్వాత లేదు.

— మనోరాణి.

మెదడుకి మేత

(48 వ పేజీ తరువాయి)

ఉంటే భారతీయుడు దానికి ఐ మూలగా ఉన్న 8 వ స్థావరాన్ని చేరుకోవాలి. అప్పుడు శత్రువు ఎటు కదిలినా దొరికి పోతాడు. లేక శత్రువు 22 వ స్థావరం లోకి వెడితే భారతీయుడు దానికి ఐ మూలగా ఉన్న 19 వ స్థావరాన్ని చేరుకోవాలి. తరువాతి ఎత్తులో ఆట కట్టు. లేక శత్రువు 27 వ స్థావరంలోకి వెడితే దానికి ఐ మూలగా ఉన్న 24 వ గదిలోకి భారతీయుడు చేరుకుని తరువాతి ఎత్తులో శత్రువును చంపాలి. శత్రువును ఈ ప్రమాదకరస్థావరాలలోకి సులభంగానే తరుమవచ్చు. మొత్తంమీద చేయవలసిన దిదీ: భారతీయుడు మొదటి తొమ్మిది ఎత్తులూ పైన చెప్పిన వరుసలో వెయ్యాలి. తరువాత శత్రువు వెంటపడాలి శత్రువును 1 వ స్థావరంవైపు వెళ్ళనివ్వకుండా దూరంగా తరమాలి. ఆఖరికి శత్రువును 22, 27, 5 స్థావరాలలో ఒకదానిలోకి తరిమి జయించాలి. ఈ విధంగా చేస్తే 17 ఎత్తులకన్న అధికం అవసరం లేదు. పైన చెప్పిన 9 ఎత్తులూ సరిగ్గా వేసిన తరువాత భారతీయుడు అక్కడక్కడ తప్పటడుగులు నడిచినా ఆలస్యమవుతుందే గాని ఓడిపోడు. శత్రువును 1 వ స్థావరం చేరుకోనివ్వకుండా చూచుకుంటే చాలు.

వ్రాయడానికి ఈ ఆట కష్టమనిపిస్తోంది కాని, పెద్దబొమ్మచేసి ఆడితే భారతీయుడు సులభంగానే శత్రుసంహారం చేయగలుగుతాడు. ఉదాహరణకు ఒక పూర్తి ఆట ఇక్కడ వ్రాస్తున్నా.

భారతీయుడు	శత్రువు
24	13
20	9
19	13
15	17
11	21
7	20
3	24
1	23
2	19
6	15
10	19
14	23
18	24
19	25
20	27
24	

ఇప్పుడు శత్రువు 25, 26 స్థావరాలలో ఒకదానిలోకి రాక తప్పదు. అప్పుడు భారతీయుడు అతడిని చంపగలుగుతాడు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.